తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
హైదరాబాద్
fb.com/vaartha Digital
Published from Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
31-1-2026 శనివారం సంపుటి: 31 సంచిక: 360 పేజీలు: 10+4 వెల: 6.50

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

కొండదిగిన వెండి, బంగారాలు 3లో
శాంతి చర్చలకు జెలెన్‌స్కీని ఆహ్వానించిన రష్యా 5లో




# కెసిఆర్‌కు మళ్లీ నోటీసు



## రేపు మధ్యాహ్నం 3గం.కు విచారణ
## నందినగర్‌లోనే సిద్ధంగా ఉండాలని సిట్ ఆదేశం

మాజీ సిఎంను రెండురోజులు ప్రశ్నించే అవకాశం

కెటిఆర్, హరీష్, సంతోష్ వాంగ్మూలంపైనా ప్రశ్నలు!

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌కు సిట్ అధి కారులు శుక్రవారం సాయంత్రం మరోసారి నోటీసులు జారీ చేశారు. ఆదివారం నాడు బంజారాహిల్స్‌లోని నందీనగర్‌లో గల సొంత ఇంటిలో విచా రణ చేస్తామని, ఈ విచారణకు సిద్దంగా వుండాలని సిట్ అధికారులు జారీ చేసిన నోటీసులో వుంది. కాగా ఫోన్ ట్యాపింగ్‌లో అనేక అంశాలు వుం డడంతో కెసిఆర్‌ను ఒక రోజు కాకుండా రెండు రోజుల పాటు ప్రశ్నించాలని సిట్ అధికారులు భావిస్తున్నట్లు తెలిసింది. కెసిఆర్ విచారణలో సిట్‌కు బాస్‌గా వున్న సజ్జన్నార్ పాల్గొనే వీలుందని తెలిసింది. రాష్ట్ర రాజకీయాల్లో దుమా రం రేపి, పోలీసుశాఖలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ వివా దంపై సిట్ విచారణ చివరి దశకు చేరుకుంది, 2024 మార్చి నెల మొదటి వారంలో పంజాగుట్టలో ఎస్ఐబి అదనపు ఎస్పీ ఫిర్యాదు మేరకు నమోదైన ఈ కేసును మొదట్లో పంజాగుట్ట పోలీ సులు ఆ తరువాత ఏర్పాటైన సిట్ విచారించింది. సిట్‌కు జూబ్లీ హిల్స్ ఎసిపి వెంకటగిరి నేతృత్వం వహించారు. ఈ కేసు విచారణ దాదాపు రెండేళ్ల పాటు సా గింది. ఈ విచారణలో భాగంగా అప్పటి ఎస్ఐబి డిఎస్‌పి దుగ్యాల ప్రణీత్ రావు, సిటీ ఐఎస్‌డబ్ల్యు అదనపు ఎస్‌పి తిరుపతన్న, భూపాలపల్లి అదన నపు ఎస్‌పి భుజంగరావు, సిటీ టాస్క్‌ఫోర్స్ మాజీ డిసిపి రాధాకిషన్ రావులను అరెస్టు చేయ డం తెలిసిందే. వీరంతా ఆరు నెలలకు పైగా జైల్లో వున్న తరు వాత బెయిలుపై విడుదలయ్యారు. ఈ కేసులో మొదటి

>>2



నందినగర్ ఇంటి వద్ద గోడకు నోటీసులు అతికిస్తున్న సిట్ అధికారులు

**సిట్ నోటీసులపై హైకోర్టుకు వెళ్లే యోచనలో మాజీ సిఎం కెసిఆర్**

**నేడు లంచ్ మోషన్ పిటిషన్ వేసేందుకు యత్నాలు**

2లో



# అజెండా లేని నీటి చర్చలా?

ఎపి వైఖరిని ప్రశ్నించిన కేంద్ర జలవివాదాల కమిటీ

12 అంశాలతో అజెండా ఇచ్చిన తెలంగాణ అధికారులు

ఉభయ రాష్ట్రాల మధ్య నీటి సమస్య తేలాలి: రాహుల్ బొజ్జా

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** నదీ జలాల వివాదానికి సంబంధించి ఎటువంటి ఎజెండా లేకుండానే ఆంధ్రప్రదేశ్ కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ భేటీకి వచ్చింది. తెలంగాణ ఎజెండాతో హాజరయ్యింది. దీంతో ఎజెండా లోని అంశాలు లేకుండా సమావేశం సాధ్యం కాదని కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ స్పష్టం చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య తలెత్తిన నదీ జల వివాదాలపై ఏర్పాటైన కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ ఢిల్లీలో శుక్రవారం తొలిసారి సమావేశం నిర్వహించింది. దాదాపు రెండు గంటల పాటు కొనసాగిన ఈ సమావేశానికి తెలంగాణ తరఫున 12 అంశాలుతో కూడిన ఎజెండాను ఇరిగేషన్ అధికారులు కేంద్రం ముందుంచారు. అయితే ఆంధ్రప్రదేశ్ ఎటువంటి ఎజెండా లేకుండా ఈ భేటీకి హాజరు కావడంతో ఏ అంశాల మీద సమావేశం నిర్వహించాలని పరిష్కార కమిటీ ప్రశ్నించింది. ఎజెండా లేకుండా సమావేశం జరపడం సాధ్యం కాదని, వారం రోజుల్లోగా ఎజెండా అంశాలను ఖరారు చేసి రాత పూర్వకంగా ఇచ్చినట్లయితే తదుపరి భేటీ ఎప్పుడు జరుగుతుందనేది వెల్లడిస్తామని పరిష్కార కమిటీ ఛైర్మన్ అనుపమ్ ప్రసాద్ తెలిపారు. తదుపరి సమావేశాన్ని ముగించినట్లు ప్రకటించారు. కాగా ఈ సమావేశం అనంతరం తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జ మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణ తరఫున 12 అంశాలను చర్చకు ప్రతిపాదించినట్లు తెలిపారు. పోలవరం, నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను అజెం డాలో చేర్చవద్దని స్పష్టం చేసినట్లు వెల్లడించారు. రెండు రాష్ట్రాల మధ్య కృష్ణా, గోదావరి నదీ జలాలకు సంబంధించి అనేక సమస్యలు, వివాదాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

>>2

# వనదేవతల చెంత జనజాతర



శుక్రవారం మేడారంలో వనదేవతలకు బెల్లం సమర్పిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో మంత్రి సీతక్క

## సమ్మక్క, సారలమ్మ నామస్మరణతో మార్మోగిన గద్దెల ప్రాంగణం

## తల్లులకు నిలువెత్తు బంగారం సమర్పించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

కోటిదాటిన భక్తుల ప్రవాహం

**ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో ప్రభాత వార్త:** వన దేవత.. మన దేవత.. జన దేవత అంటూ అపార విశ్వాసంతో కోట్లాది భక్తుల హృదయాలను ఏకం చేస్తున్న మేడారం మహా జాతరకు దేశం నలుమూలల నుంచే కాకుండా పలు రాష్ట్రాల నుంచి లక్షలాది భక్తజనం మేడారానికి తరలివచ్చారు. వెదురు కర్రలే దైవాలుగా.. గద్దెలే గర్భగుడులుగా..కోట్లాది హృదయాలను ఏకం చేస్తున్న ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతర భక్తి పారవశ్యంతో అట్టహాసంగా కొనసాగుతోంది. వెదురు కర్రలే దైవాలుగా, గద్దెలే గర్భగుడులుగా, పసుపు-కుంకుమలే వజ్రాభరణాలుగా, బెల్లమే నిలువెత్తు బంగారంగా, ఒడిబియ్యమే పరమాన్నంగా, చీర ముక్క-రైక బట్టలే సారెలుగా మారి తల్లులకు సమర్పించే ఈ అపూర్వ ఆధ్యాత్మిక మహోత్సవం మేడారం జాతర ప్రత్యేకత. **భక్తులతో కిక్కిరిసిన జాతర ప్రాంగణం:** సమ్మక్క తల్లి గద్దెపై ప్రతిష్టతో మేడారం జాతర నిర్వహణలో పరిపూర్ణత చేకూరింది. అంతకుముందే సారలమ్మ, గోవిందరాజు, పగిడిద్దరాజు గద్దెలపై కొలువు దీరారు. ఈ సందర్భంగాజాతర ప్రాంగణం మొత్తం భక్తులతో కిటకిటలా డుతోంది. ఎటు చూసినా భక్తులే దర్శనమిస్తున్నారు. క్రమబద్ధంగా ఏర్పాటు చేసిన క్యూ లైన్లలో భక్తుల బారులు దర్శనానికి ఎదురుచూస్తుండగా, ప్రశాంత వాతావరణంలో తల్లుల దర్శనాలు సజావుగా కొనసాగుతు న్నాయి. జంపన్న వాగులో పుణ్యస్నానాలతో భక్తుల సందడి నెలకొనగా, గద్దెల వద్ద భక్తులు భక్తి పారవశ్యంలో మునిగిపోయారు.

**భక్తుల రద్దీని నియంత్రిస్తున్న అధికార యంత్రాంగం**

భారీ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాం గం, పోలీస్ శాఖ సమన్వయంతో ముందస్తు చర్యలు

>>2



# సిఎం రేవంత్ హార్వర్డ్ కోర్సు పూర్తి

సర్టిఫికెట్ అందించిన కెన్నెడీ స్కూలు అధ్యాపకులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి30:** రాజకీయాలు, పాలనా వ్యవహా రాలతో అనునిత్యం ఎంతో బిజీగా ఉండే తెలంగాణ ముఖ్యమంత్రి అరుదైన గౌర వాన్ని దక్కించుకున్నారు. అమెరికాలోని ప్రతి ష్ఠాత్మక హార్వర్డ్ కెన్నెడీ స్కూల్ లో లీడర్ షిప్ ఫర్ ది ట్వంటీ ఫస్ట్ సెంచరీ: కాన్‌ఫ్లిక్ట్ అండ్ కరేజ్

>>2

# దానం నాగేందర్‌పై బిఆర్ఎస్ అనర్హత పిటిషన్

విచారణ చేపట్టిన స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్

నాగేందర్ లాయర్ల క్రాస్ ఎగ్జామినేషన్

హాజరైన కౌశిక్‌రెడ్డి, వీణవంక ఘటనపై ఫిర్యాదు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** ఎమ్మెల్యేల అనర్హత పిటీషన్లపై అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అసెంబ్లీలో స్పీకర్ కోర్టులో విచారణను శుక్రవారం ప్రారంభించారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై బిఆర్ఎస్ పార్టీ నేతలు దాఖలు చేసిన అనర్హత పిటీషన్‌పై స్పీకర్ విచారణ చేపట్టారు. దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌కు సంబంధించి స్పీకర్ వద్ద జరిగిన విచారణకు బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హాజరయ్యారు. దానం తరఫున న్యాయవాదులు హాజరై కౌశిక్‌రెడ్డిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు. దానంపై పిటీషన్ ఎందుకు వేశారు? పార్టీ మారారని చెప్పేందుకు గల ఆధారాలపై పాడి కౌశిక్‌రెడ్డిని ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తన వద్ద ఉన్న ఆధారాలను స్పీకర్‌కు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అందజేశారు. బిఆర్ఎస్ నుంచి దానం పోటీ చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందడం, ఆ తర్వాత కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయడం, దానం ప్రచార ఫోటోలు, వీడియోలు, దానం కాంగ్రెస్ కండువా వేసుకున్న ఫోటోలను స్పీకర్ ముందు కౌశిక్‌రెడ్డి ఉంచారు. దీంతో స్పీకర్ ఎదుట పాడి కౌశిక్‌రెడ్డి విచారణ ముగిసింది. విచారణ అనంతరం కౌశిక్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని స్పీకర్‌ను కోరామన్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక జరగాలని విన్నవించామని పేర్కొన్నారు.. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటేనని వారి మధ్య మ్యాచ్ ఫిక్సింగ్ ఉందని అన్నారు. ప్రజాప్రతినిధినైన తనపై వీణవంకలో పోలీసులు ప్రవర్తించిన తీరుపై స్పీకర్‌కు ఫిర్యాదు చేశానని కౌశిక్ రెడ్డి తెలిపారు. ఫిర్యాదుపై స్పీకర్ సానుకూలంగా స్పందించారని పేర్కొన్నారు. ప్రజాప్రతినిధి అయిన తనను పోలీసులు అధి కారులు ఇబ్బంది పెట్టారిని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. దానం నాగేందర్ అనర్హత పిటీషన్‌పై

>>2





శుక్రవారం హైదరాబాద్‌లోని బాపూఘాట్ వద్ద పుష్పగుచ్ఛాన్ని ఉంచి నివాళులర్పిస్తున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, పిసిసి చీఫ్ మహేష్ గౌడ్, విహెచ్ తదితరులు

# మహాత్మాగాంధీకి ఘనంగా నివాళులు

**బాపూఘాట్ వద్ద పుష్పగుచ్ఛాలుంచి**

**శ్రద్ధాంజలి ఘటించిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, డిసిఎం భట్టి, మంత్రులు**

**హార్వర్డ్ నుంచి నివాళులర్పించిన సిఎం రేవంత్ రెడ్డి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** భారత జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహాత్ముని త్యాగాలను, ఆశయాలను స్మరించుకున్నారు. సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో బాపు దేశానికి చేసిన సేవల్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రస్తుతించగా, హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూ ఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అహింసనే ఆయుధంగా స్వాతంత్య్ర సంగ్రామాన్ని జయించి.. ప్రపంచానికి సరికొత్త పోరాట పంథాను పరిచయం చేసిన వ్యక్తి మహాత్ముడు.జాతిపిత గాంధీజీ వర్ధంతి సందర్భంగా.. ఆ మహనీయునికి ఘన నివాళి అర్పిస్తున్నాను,వారి జీవితం మనకు ధైర్యం, సహనం,మానవత్వం నేర్పిన అమూల్యమైన పాఠమని,గాంధీ ఆదర్శాలను మన జీవితాల్లో ఆచరించడమే వారికి నిజమైన నివాళి అని సిఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. గాంధీ వర్ధంతి సందర్భంగా నిర్వహించే అమరవీరుల సంస్మరణ దినం, సందర్భంగా దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన వీరులను స్మరించుకున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి సోషల్ మీడియా ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. హైదరాబాద్ లంగర్ హౌస్ లోని బాపూ ఘాట్ వద్ద గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు.

## కెసిఆర్‌తో కెటిఆర్, హరీశ్‌రావు సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌తో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్,పార్టీ సీనియర్ నేత హరీశ్‌రావు ఎర్రవెల్లిలో సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికలు, ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ నోటీసులు తదితర అంశాలపై వీరు చర్చించినట్లు సమాచారం. కేసీఆర్‌తో గురువారం హరీశ్ రావు, కేటీఆర్ భేటీ అయిన సంగతి తెలిసిందే. సిట్ అడిగే ప్రశ్నలు, సమాధానాలు ఇచ్చే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై వీరు చర్చించినట్లు తెలుస్తోంది. సిట్ పంపిన నోటీసులను ఎలా ఎదుర్కోవాలి, ఈ విషయాన్ని పార్టీకి నష్టం కలగకుండా ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి అనే అంశంపై గురువారం హరీశ్, తో శుక్రవారం కేటీఆర్,హరీశ్‌రావుతో చర్చించినట్లు సమాచారం. రాబోయే రోజుల్లో రాజకీయ పరంగా ఎలాంటి అడుగులు వేయాలి, ఎలాంటి ప్రజా ఉద్యమాలను నిర్మించాలి, మీడియా ముందుకు ఎలాంటి అంశాలను తీసుకెళ్లాలనే అంశాలపై చర్చ జరిగినట్లు సమాచారం. మున్సిపల్ ఎన్నికలను బీఆర్ఎస్ పార్టీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది. ఈ ఎన్నికల్లో విజయం సాధించి కాంగ్రెస్ పార్టీ దూకుడు తగ్గించాలనే పట్టుదలతో ఉంది. ఇదే సమయంలో ఫోన్ ట్యాపింగ్ కేసును ఎలా ఎదుర్కొవాలో, సిట్ విచారణపై ఎలా స్పందించాలనే విషయంపై చర్చించారని తెలుస్తోంది.

## ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు ద్రోహం: హరీశ్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** రేవంత్‌రెడ్డి ప్రభుత్వం తమ రెండు షరతులకు ఒప్పుకుంటేనే ఢిల్లీ సమావేశానికి వస్తమని గతంలో ఢిల్లీకి ఉత్తరం రాసిందని, ఇప్పుడు ఆ కండిషన్‌లకు కేంద్రంగానీ, ఏపీ సర్కారుగానీ ఎలాంటి హామీ ఇవ్వకపోయినా ఎగేసుకుని మీటింగ్‌కు ఎందుకు పోయి నట్లని మాజీ మంత్రి హరీష్‌రావు ప్రశ్నించారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్‌లో మాట్లాడిన ఆయన.. రేవంత్ సర్కారుపై విమర్శల వర్షం గుప్పించారు. రెండు కండీషన్లకు ఒప్పుకుంటేనే ఢిల్లీ మీటింగ్‌కు వస్తం అన్నరు. మొదటి కండిషన్ ఏమిటంటే.. నల్లమల సాగర్‌కు డీపీఆర్ వెంటనే ఆపాలి. కేంద్రం అనుమతుల ప్రక్రియను తక్షణం ఆపాలి. ఇక రెండో కండిషన్ ఏమిటంటే.. ప్రీ ఫీజబిలిటి రిపోర్టు ఆపినట్లు ఏపీ హామి ఇవ్వాలి. ఇక్కడ నా ప్రశ్న ఏమిటంటే.. ఈ రెండు కండీషన్లకు కేంద్రం హామీ ఇచ్చిందా..? ఏపీ ప్రభుత్వం హామీ ఇచ్చిందా..? నీ అప్రూవల్‌తోనే లెటర్ వెళ్లిందిగా అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణకు అన్యాయం జరుగుతుంటే రేవంత్ రెడ్డి పట్టించుకోడు సరే.. మీరైనా ఎందుకు పట్టించుకోరు అని ప్రశ్నించారు. ఈ మీటింగ్‌కు వెళ్లేది ఆదిత్యానాథ్. గతంలో 9వ గోదావరి రివర్ మేనేజ్మెంట్ బోర్డు మీటింగ్‌లో పాల్గొన్న ఆదిత్యనాథ్ దాస్.. కాళేశ్వరం, గోదావరి, సీతారామ లిఫ్ట్ ప్రాజెక్టు, తుపాకులగూడెం, మిషన్ భగీరథ, చనాక కొరటా, రామప్ప డైవర్షన్ అన్నీ అక్రమ ప్రాజెక్టులని, వాటిని నిలిపివేయాలని చెప్పాడు. తెలంగాణ ప్రాజెక్టులను అడుగడుగునా వ్యతిరేకించిన వ్యక్తిని మీటింగ్‌కు పంపడం అంటే తెలంగాణ ద్రోహం చేయడానికే కదా? అని హరీష్‌రావు ప్రశ్నించారు. గోదావరి నదీ జలాల అక్రమ తరలింపు విషయంలో బిఆర్ఎస్ పార్టీ మొదటి నుంచి కాంగ్రెస్ సర్కారును అప్రమత్తం చేస్తూనే వస్తుంది. గతంలో అనేకసార్లు ప్రెస్‌మీట్లు పెట్టినం. వాస్తవాలు బయట పెట్టినం. అయినా ప్రభుత్వం తరఫున నామమాత్రంగా బ్యాక్ డేట్ వేసి, లెటర్లు మీడియాకు విడుదల చేసి చేతులు దులుపుకున్నారు. ముల్లు కర్రతో పొడుస్తూ మొద్దు నిద్ర లేపుతున్నం. అది బనకచర్ల అయినా, నల్లమలసాగర్ అయినా మారింది పేరు మాత్రమే. కానీ, ఏపీ జలదోపిడి ఆగలేదు. జలద్రోహం విషయంలో కత్తి చంద్రబాబుది అయితే పొడిచేది రేవంత్ రెడ్డి' అని హరీష్‌రావు మండిపడ్డారు. సీడబ్ల్యూసీ సమావేశం తెలంగాణకు`మరణ శాసనం లాంటిదని, గోదావరి జలాలను ఆంధ్రప్రదేశ్‌కు ధారాదత్తం చేసే ప్రయత్నమని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం ఈ మీటింగ్‌ను బాయ్‌కాట్ చేయాలని డిమాండ్ చేశారు. రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు సహకరిస్తున్నారని, ప్లాన్ ప్రకారమే నల్లమల్ల సాగర్, బనకచర్లకు సహాయం చేస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీలో తెలంగాణ నీటి హక్కులను అప్పజెప్పే ప్రయత్నం జరుగుతోందని అన్నారు. ఢిల్లీ కేంద్రంగా తెలంగాణకు ద్రోహం జరగబోతోందని ఆరోపించారు. కావాలనే సుప్రీం కోర్టులో చెల్లని రిట్ పిటిషన్ వేశారని, గోదావరి జలాల అక్రమ తరలింపుపై ప్రభుత్వాన్ని అప్రమత్తం చేస్తూనే ఉన్నామని చెప్పారు. ముల్లు కర్రతో పొడిచినా కాంగ్రెస్ ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని హరీశ్ రావు విమర్శలు గుప్పించారు.

## పరిహారం ఎప్పుడు ఇస్తారు?: సిగాచి ఘటనపై హైకోర్టు సీరియస్

**కంపెనీతో పాటు ఇపిఎఫ్, ఇఎస్ఐ డైరెక్టర్లకు నోటీసులు**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** సంగారెడ్డి జిల్లా సిగాచి ఫార్మా కంపెనీ ప్రమాద బాధితులకు పరిహారం చెల్లింపు విషయంలో రాష్ట్ర ప్రభుత్వంపై తెలంగాణ హైకోర్టు మరోసారి తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. పరిహారం పంపిణీలో జాప్యం, స్పష్టత లేకపోవడంపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. గతేడాది సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచి పరిశ్రమలో జరిగిన పేలుడు ఘటనలో 56 మంది దుర్మరణం చెందగా, 8 మంది ఆచూకీ లభ్యం కాలేదు. మరో 28 మంది తీవ్రంగా గాయపడ్డారు. ఈ బాధితులకు పరిహారం అందించాలని, ఘటనపై సిట్ దర్యాప్తునకు ఆదేశించాలని కోరుతూ బాబురావు అనే వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టిన చీఫ్ జస్టిస్ అపరేశ్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం, ప్రభుత్వ తీరును తప్పుబట్టింది. పరిహారం ఎంత ఇస్తామని చెప్పారు? ఎంత ఇస్తున్నారు? అసలు ఎప్పుడు ఇస్తారు? అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. పరిహారం పంపిణీకి సంబంధించిన పూర్తి వివరాలతో నివేదిక సమర్పించాలని కంపెనీని, ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. అలాగే ఈ కేసులో ఈపీఎఫ్ హైదరాబాద్ రీజినల్ కమిషనర్, ఈఎస్ఐ డైరెక్టర్, రాష్ట్ర ఔషధ నియంత్రణ మండలిని సుమోటోగా ప్రతివాదులుగా చేర్చింది. కంపెనీ ప్రకటించిన పరిహారంతో పాటు చట్టప్రకారం అందాల్సిన ప్రయోజనాల వివరాలను సమర్పించాలని వారికి నోటీసులు జారీ చేసింది.

## అజెండా లేని నీటి చర్చలా?

>> ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ తన అజెండాను వెల్లడించలేదని తెలిపారు. తదుపరి సమావేశం నిర్వహణపై సీడబ్ల్యూసీ నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు. తెలుగు రాష్ట్రాల మధ్య నీటి పంపకాలు, వివాదాల పరిష్కారంపై అధికారుల కమిటీ తొలిసారి భేటీ కావడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సమావేశానికి సీడబ్ల్యూసీ అధికారులు, కృష్ణా నది యాజమాన్య మండలి (కెఆర్ఎంబి), గోదావరి నది యాజమాన్య మండలి (జిఆర్ఎంబి), నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఎన్‌డబ్ల్యూడిఎ) ఛైర్మన్లు, కేంద్ర జలసంఘం చీఫ్ ఇంజినీర్, తెలుగు రాష్ట్రాల ఉన్నతాధికారులు హాజరయ్యారు. అలాగే తెలంగాణ నుంచి ఆదిత్యనాథ్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, కేంద్ర రాష్ట్ర సమన్వయ అధికారి గౌరవ్ ఉప్పల్ హాజరు కాగా, ఆంధ్రప్రదేశ్ నుండి నుంచి జలవనరుల శాఖ అడ్వైజర్ వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సిట్ నోటీసులపై హైకోర్టుకు వెళ్లే యోచనలో కెసిఆర్

**న - నేడు లంచ్ మోషన్ పిటిషన్ వేసేందుకు యత్నాలు?**

**- విచారణపై స్టే లేదా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపును కోరే అవకాశం**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) మధ్య జరుగుతున్న నోటీసుల పర్వం ఇప్పుడు హైకోర్టు మెట్లెక్కే అవకాశం కనిపిస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసుల దర్యాప్తులో భాగంగా సిట్ వేగవంతమైన చర్యలు చేపట్టింది.సిట్ అధికారులు కెసిఆర్‌కు నోటీసులు ఇచ్చే క్రమంలో బంజారా హిల్స్ లోని ఆయన నందినగర్ నివాసాన్ని ఎంచుకున్నారు. కెసిఆర్ అందుబాటులో లేకపోవడంతో,సిట్ అధికారులు నిబంధనల ప్రకారం నోటీసులను నందినగర్ నివాసంలోని గోడకు అతికించారు. సాక్ష్యులను లేదా కేసుతో సంబంధ ఉన్న వ్యక్తులను విచారించేందుకు పోలీసులకు ఉండే అధికారాల (సెక్షన్ 160 సిఆర్‌పిసి) కింద ఈ నోటీసులు జారీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకుఉ సిద్ధంగా ఉండాలని సిట్ అధికారులు నోటీసులో పేర్కొన్నారు. కెసీఆర్ ప్రస్తుతం తన ఎర్రవల్లి ఫాంహౌస్‌లో ఉంటున్నప్పటికీ, సిట్ అధికారులు అక్కడికి వెళ్లి విచారణ చేసేందుకు నిరాకరించారు. ఈ కేసులో కొన్ని కీలకమైన ఎలక్ట్రానిక్, ఫిజికల్ (భౌతిక) రికార్డులను పరిశీ లించాల్సి ఉంటుంది. భారీ స్థాయిలో ఉన్న రికార్డులను ఎర్రవల్లికి తరలించడం పరిపాలనాపరంగా, భద్రతా పరంగా ఇబ్బంది అవుతుందని సిట్ అధికారులు భావిస్తున్నారు. కేసీఆర్ అధికారిక నివాసం రికార్డుల ప్రకారం నందినగర్ కావడంతో అక్కడే విచారణ నిర్వహించాలని సిట్ బృందం నిర్ణయించింది. సిట్ ఇచ్చిన ఈ నోటీసులను సవాలు చేస్తూ కేసీఆర్ శనివారం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. తన ఆరోగ్య పరిస్థితి రీత్యా లేదా భద్రతా కారణాల దృష్ట్యా ఫాంహౌస్‌లోనే విచారణ జరపాలని కేసీఆర్ కోరే ఛాన్స్ ఉంది. సిట్ జారీ చేసిన నోటీసుల్లోని సాంకేతిక అంశాలను లేదా సెక్షన్లను సవాలు చేసే అవకాశం ఉంది. విచారణపై స్టే ఇవ్వాలని లేదా వ్యక్తిగత హాజరు నుంచి మినహాయింపు ఇవ్వాలని కోర్టును కోరే అవకాశం ఉంది. మాజీ ముఖ్యమంత్రికి నోటీసులు ఇవ్వడం, అది కూడా ఇంటి గోడకు అతికించడం తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీసింది. ఇది రాజకీయ కక్ష సాధింపు చర్య అని బీఆర్ఎస్ నేతలు ఆరోపిస్తుండగా, చట్టం తన పని తాను చేసుకుపోతుందని కాంగ్రెస్ ప్రభుత్వం స్పష్టం చేస్తోంది. హైకోర్టులో శనివారం లంచ్ మోషన్ పిటిషన్ వేయనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఒకవేళ కోర్టు స్టే ఇవ్వకపోతే, ఆదివారం మధ్యాహ్నం నందినగర్ నివాసంలో సిట్ విచారణ ఎలా జరుగుతుందనేది రాజకీయ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది.

## ముగిసిన మున్సిపల్ ఎన్నికల నామినేషన్‌ల గడువు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్‌లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం టీఈ పోల్ మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది. ఈ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎస్ఈసీ తెలిపింది.

## ఘనశ్యామ్‌దాస్ జ్యూయెల్స్ మనీలాండరింగ్ కేసులో ఇడి చర్యలు

**- పంజాబ్ నేషనల్ బ్యాంకుకు రూ.16 కోట్ల ఆస్తుల అప్పగింత**

**- మోసంతో పొందిన బంగారాన్ని అమ్మి ఆస్తులు కొనుగోలు చేసిన యజమాని**

**- నకిలీ పాస్‌పోర్టుతో విదేశాల్లోనూ లావాదేవీలు జరిపిన సంజయ్ అగర్వాల్**

**- కోర్టు అనుమతితో రంగారెడ్డి,మెదక్ జిల్లాల్లోని భూములను స్వాధీనం చేసిన ఇడి**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి30:** సంచలనం సృష్టించిన ఘనశ్యామ్‌దాస్ జెమ్స్ అండ్ జ్యూవెల్స్ మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) కీలక ముందడుగు వేసింది. ఈ కేసులో అటాచ్ చేసిన ఐదు స్థిరాస్తులను పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ)కి అప్పగించింది. ప్రస్తుతం ఈ ఆస్తుల మార్కెట్ విలువ సుమారు రూ.16 కోట్లు ఉంటుందని ఈడీ హైదరాబాద్ జోనల్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ) నిబంధనల ప్రకారం ఈ ప్రక్రియను పూర్తి చేసినట్లు అధికారులు వివరించారు. ఘనశ్యామ్‌దాస్ జెమ్స్ జ్యూవెల్స్, దాని మేనేజింగ్ పార్టనర్ సంజయ్ అగర్వాల్‌పై సీబీఐ నమోదు చేసిన ఎఫ్‌ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. పంజాబ్ నేషనల్ బ్యాంక్ పేరిట నకిలీ బ్యాంక్ గ్యారెంటీలు సృష్టించి, వాటిని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ)లో సమర్పించి నిందితులు 250 కిలోల బంగారాన్ని మోసపూరితంగా పొందారని సీబీఐ ఆరోపించింది. ఈ మోసం బయటకు పొక్కగానే సంజయ్ అగర్వాల్, అతని సోదరులు అజయ్ కుమార్, వినయ్ కుమార్ అప్రమత్తమయ్యారు. పీఎన్‌బీకి తనఖా పెట్టిన హైదరాబాద్ అబిడ్స్‌లోని తమ దుకాణంలో ఉన్న బంగారం మొత్తాన్ని స్థానిక మార్కెట్లో నగదుకు విక్రయించారు. ఈడీ దర్యాప్తులో విస్తుపోయే వాస్తవాలు వెలుగులోకి వచ్చాయి. బంగారం అమ్మగా వచ్చిన సొమ్ముతో సంజయ్ అగర్వాల్ 2012 డిసెంబర్‌లో తన భార్య పేరు మీద కొత్త సంస్థను ప్రారంభించాడు. ఆ తర్వాత తన సోదరులు, ఒక ఉద్యోగి పేర్లతో మరో మూడు సంస్థలను ఏర్పాటు చేశాడు. అతని కుటుంబ సభ్యులు, నియంత్రణలో ఉన్న సంస్థల పేర్లతో తెరిచిన పలు బ్యాంకు ఖాతాలలో భారీగా లెక్కల్లో చూపని నగదు జమ అయినట్లు ఈడీ గుర్తించింది. ఇంతటితో ఆగకుండా సంజయ్ అగర్వాల్ శ్రీకాంత్ గుప్తా అనే నకిలీ పేరుతో పాస్‌పోర్ట్ సంపాదించి, పలుమార్లు విదేశాలకు ప్రయాణించాడు. అక్రమంగా సంపాదించిన డబ్బును మళ్లించడానికి అక్కడ కూడా అనేక బ్యాంకు ఖాతాలు తెరిచాడు. దర్యాప్తును మరింత లోతుగా చేయగా, తన ఉద్యోగి అవినాష్ సోనీ పేరుతో ఒక బినామీ ఆస్తిని కొనుగోలు చేసినట్లు తేలింది. ఈ ఆధారాలతో ఈడీ అధికారులు 2022 ఫిబ్రవరి 11న సంజయ్ అగర్వాల్‌ను అరెస్టు చేశారు. అతనికి, అతని కుటుంబ సభ్యులు, బినామీలకు చెందిన 9 స్థిరాస్తులను తాత్కాలికంగా అటాచ్ చేశారు. ఈ ఆస్తుల రికవరీకి సంబంధించి కోర్టును ఆశ్రయించగా, ఐదు ఆస్తులను పీఎన్‌బీకి అప్పగించేందుకు న్యాయస్థానం అనుమతించింది. వీటిలో తెలంగాణలోని రంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో ఉన్న ఒక ప్లాట్, వ్యవసాయ భూములు ఉన్నాయి. 2011లో ఎఫ్‌ఐఆర్ నమోదైనప్పుడు ఈ ఆస్తుల విలువ రూ.2.55 కోట్లు కాగా, ప్రస్తుతం వాటి మార్కెట్ విలువ రూ.16 కోట్లకు చేరడం గమనార్హం.

## దానం నాగేందర్‌పై బిఆర్ఎస్ అనర్హత పిటిషన్

>> సాక్ష్యాలను అఫిడవిట్ రూపంలో బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి దాఖలు చేశారు. కాగా, మహేశ్వర్‌రెడ్డి తరఫున న్యాయవాదులు స్పీకర్ ముందు హాజరయ్యారు. దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించేందుకు ఎవిడెన్స్ అఫిడవిట్‌ను పొందుపరిచామని మహేశ్వర్‌రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల దృష్ట్యా తాను వ్యక్తిగతంగా హాజరుకాలేనని ఆయన స్పీకర్‌కు సమాచారం ఇచ్చారు. ఫిబ్రవరి 20 తర్వాత వ్యక్తిగతంగా హాజరవుతానని అఫిడవిట్‌లో మహేశ్వర్‌రెడ్డి పేర్కొన్నారు. ఏలేటి అభ్యర్థనను పరిగణనలోకి తీసుకుని స్పీకర్ ఫిబ్రవరి 18కు సమయం ఇచ్చారు. పెండింగ్‌లో ఉన్న 3 అనర్హత పిటీషన్లకు సంబంధించి గతంలోనే సుప్రీంకోర్టు వివరణ కోరింది. వెంటనే విచారణ జరిపి రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని స్పీకర్ ప్రసాద్‌కుమార్‌ను ఆదేశించిన విషయం తెలిసిందే. కాగా, పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో స్పీకర్‌పై తెలంగాణ బిజెఎల్పీ నేత ఏలేటి మహేశ్వరరెడ్డి సుప్రీం కోర్టులో ధిక్కరణ పిటీషన్ దాఖలు చేశారు. పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో సుప్రీం తీర్పు అమలు చేయలేదని కొద్ది రోజుల క్రితం పిటిషన్ వేశారు. కాగా, సుప్రీంకోర్టు ఆదేశాల నేపథ్యంలోనే ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై స్పీకర్ విచారణ చేపట్టారు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న శాసనసభ్యుల్లో ఖైరతాబాద్ నుంచి దానం నాగేందర్, స్టేషన్ ఘన్ పూర్ నుంచి కడియం శ్రీహరి, భద్రాచలం నుంచి తెల్లం వెంకట్రావు, బాన్సువాడ నుంచి పోచారం శ్రీనివాస్ రెడ్డి, రాజేంద్రనగర్ నుంచి టి.ప్రకాష్ గౌడ్, చేవెళ్ల నుంచి కాలే యాదయ్య, జగిత్యాల నుంచి డాక్టర్ సంజయ్ కుమార్, శేరిలింగంపల్లి నుంచి ఆరెకపూడి గాంధీ, గద్వాల నుంచి బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి, పటాన్ చెరు నుంచి జి.మహిపాల్ రెడ్డి ఉన్నారు. ఈ 10 మందిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ఆ ఫిర్యాదుపై స్పీకర్ సకాలంలో స్పందించి చర్యలు తీసుకోలేదని బీఆర్ఎస్ నాయకులు హైకోర్టును ఆశ్రయించారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేలపై విచారణ చేపట్టాలని హైకోర్టు స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు సూచించింది. ఈ ఉత్తర్వులతో సంతృప్తి చెందని బీఆర్ఎస్ నాయకులు కొద్ది రోజుల క్రితం సుప్రీంకోర్టును ఆశ్రయించారు. సుప్రీంకోర్టు నుంచి వచ్చిన ఆదేశాల మేరకు పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై బిఆర్ఎస్ అనర్హత పిటీషన్లను స్పీకర్ విచారించారు. విచారణ సందర్భంగా ఇప్పటి వరకు 7 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారలేదని స్పీకర్ తీర్పు చెప్పారు. డాక్టర్ సంజయ్‌కుమార్‌పై విచారణ పూర్తయినప్పటికీ ఆయనపై స్పీకర్ తీర్పును ఇవ్వలేదు. కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లపై విచారణలు పూర్తి కావాల్సి ఉంది. విచారణ అనంతరం స్పీకర్ కార్యాలయం సుప్రీంకోర్టుకు నివేదిక సమర్పించనుంది.

## సిఎం రేవంత్ హార్వర్డ్ కోర్సు పూర్తి

>> ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేసుకున్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న రేవంత్‌కు హార్వర్డ్ అధ్యాపకులు సర్టిఫికెట్ ప్రదానం చేశారు. అధికారంలో ఉండగానే ఈ సర్టిఫికెట్ పొందిన తొలి భారతీయ ముఖ్యమంత్రిగా రేవంత్ చరిత్ర సృష్టించారు. ఈ ప్రోగ్రామ్‌లో ప్రపంచ వ్యాప్తంగా 20కి పైగా దేశాల నుంచి 62 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జనవరి 25న ఈ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ ప్రారంభమయింది. ప్రతి రోజు ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు సుదీర్ఘంగా క్లాసులు జరిగాయి. ఈ శిక్షణలో రేవంత్ సాధారణ విద్యార్థిలా గడిపారు. 21వ శతాబ్దంలో ప్రపంచానికి ఎదురయ్యే సవాళ్లు, నాయకత్వ మెళకువలు, సంక్షోభ పరిస్థితులను ధైర్యంగా ఎలా ఎదుర్కోవాలనే అంశాలపై కేస్ స్టడీలు, గ్రూప్ ప్రాజెక్టుల ద్వారా వీరికి శిక్షణ కొనసాగింది. మంచు తుపాను కారణంగా అక్కడి ఉష్ణోగ్రతలు 15 నుంచి 24 డిగ్రీలకు పడిపోయినప్పటికీ... విరామం తీసుకోకుండా రేవంత్ క్లాసులకు హాజరయ్యారు.



శుక్రవారం మేడారంలో సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద ప్రణమిల్లుతున్న గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

# కెసిఆర్‌కు మళ్లీ నోటీసు

>> ముద్దాయిగా వున్న నాటి ఎస్ఐబి ఐజి ప్రభాకర్ రావు మొదట అమెరికాకు వెళ్లిపో యి అక్కడి నుంచే ముందస్తు బెయిల్ పొందడం విదితమే. ఆయనతో పాటు మీడియా అధినేత శ్రవణ్ రావు కూడా అమెరికాకు వెళ్లిపోయారు. ఇం దులో ప్రభాకర్ రావు కోసం ఇంటర్‌పోల్ సహాయంతో రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశాక ఆయన హైదరాబాద్‌కు వచ్చి పోలీసు విచారణకు హాజర య్యారు. దీని తరువాత మీడియా అధినేత శ్రవణ్ రావు కూడా విచారణకు హాజరయ్యారు. కాగా ఈ కేసుపై ఇటీవల సిటీ పోలీసు కమిషనర్ సజ్జ న్నార్ నేతృత్వంలో మరో సిట్ ఏర్పాటయ్యింది. రెండవ సిట్ ఏర్పాటయ్యాక ఫోన్ ట్యాపింగ్ కేసు విచారణ వేగం పుంజుకుంది. ఈ క్రమంలోనే మొదట బిఆర్ఎస్ ఎంఎల్‌సి నవీన్ రావు, ఆ తరువాత హరీష్ రావు, అనంతరం కెటిఆర్, బిఆర్ఎస్ మాజీ ఎంపి సంతోష్ రావులను పది రోజుల వ్యవధిలో సిట్ విచారించింది. వీరి విచారణ తరువాత కెసిఆర్‌ను విచారించే వీలుందని వార్తలు రాగా దీనిని నిజం చేస్తూ గురువారం నాడు సిట్ అధికారులు కెసిఆర్‌కు నోటీసులు జారీ చేసి శుక్రవారం నాడు విచారణకు రావాలని కోరారు. ఈ నోటీసులను బంజారాహిల్స్‌లోని నందీనగర్‌లో గల కెసిఆర్ ఇంట్లో వున్న ఆయన పిఎకు అందజేశారు. ఈ నోటీసులకు కెసిఆర్ కూడా వెంటనే సమాధానం ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం నాడు విచారణకు రాలేనని, మరో తేదీని వెల్లడించాలని ఆయన సిట్‌కు ఒక లేఖను పంపారు. అవసరం అయితే తనను విచారించేందుకు ఎరవల్లి ఫాం హౌస్‌కు రావాలని కెసిఆర్ కోరారు. పోలీసుల విచారణకు తాను పూర్తిగా సహకరిస్తానని ఆయన తన లేఖలో తెలిపారు. కెసిఆర్ పం పిన లేఖను మన్నించిన సిట్ అధికారులు దీనిపై శుక్రవారం నాడు సమాలోచనలు జరిపారు. సిట్ బాస్‌గా వున్న కొత్వాల్ సజ్జన్నార్‌తో పాటు ఇతర అధికారులు రెండు గంటల పాటు కెసిఆర్ పంపిన లేఖపై చర్చించారు, కెసిఆర్ కోరినట్లుగా ఎరవల్లి ఫాం హౌస్‌కు వెళ్లి విచారించడం చట్టపరంగా సరైంది కాదని సిట్ అధికారుల సమావేశంలో అభిప్రాయపడ్డారు. చట్ట ప్రకారం కెసిఆర్‌ను హైదరాబాద్‌లోనే విచారించాల్సి వుందని న్యాయ నిపుణు లు కూడా తెలిపారు. కెసిఆర్ జూబ్లీహిల్స్ ఎసిపి కార్యాలయానికి రాలేని పక్షంలో నందీనగర్‌లో గల ఆయన ఇంట్లో విచారించడం మంచిదని సిట్ అధికారులతో పాటు న్యాయ నిపుణులు అభిప్రాయపడ్డారు. ఈ నేపథ్యంలో శుక్రవారం రాత్రి ఏడు గంటల సమయంలో ఫోన్ ట్యాపింగ్‌కు సంబం ధించి కెసిఆర్‌కు సిట్ అధికారులు రెండవసారి నోటీసులు జారీ చేశారు. ఆదివారం మధ్యాహ్నం మూడు గంటలకు నందీనగర్‌లో గల ఇంట్లో విచా రణకు సిద్దంగా వుండాలని నోటీసులో సిట్ అధికారులు పేర్కొన్నారు. ఎరవల్లి ఫాం హౌస్‌లో విచారించడం చట్టపరంగా సాధ్యం కాదని అందుకే హై దరాబాద్‌లో విచారణకు రావాలని పోలీసు అధికారులు కోరారు. ప్రభాకర్ రావుతో పాటు అరెస్టయిన నలుగురు పోలీసు అధికారుల వాంగ్మూలం ఆధారంగా కెసిఆర్‌ను ప్రశ్నించే అవకాశం ఇదిలావుండగా ఫోన్ ట్యాపింగ్‌లో నాటి సిఎం కెసిఆర్‌ను విచారించాలని సిట్ నిర్ణయించడంతో ఆయనను ఏఏ అంశాలపై ప్రశ్నలు అడగాలనే దా నిపై సిట్ అధికారులు ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ కేసులో నాటి ఎస్ఐబి బాస్ ప్రభాకర్ రావుతో పాటు అరెస్టయిన నలుగు రు పోలీసు అధికారుల వాంగ్మూలం ఆధారంగా కెసిఆర్‌ను సిట్ అధికారులు ప్రశ్నించే వీలుందని తెలిసింది. ఈ కేసులో మొదటగా ఎస్ఐబి బాస్‌గా ప్రభాకర్ రావును పదవీ విరమణ తరువాత ఎలా సర్వీసును పొడిగించారనే దానిపై కెసిఆర్‌ను ప్రశ్నించే వీలుంది. నిబంధనలకు విరుద్ధంగా పదవీ విరమణ చేసిన ఐజిని నిఘా విభాగం అధిపతిగా ఎలా నియమించారు...? దీనివల్ల మీరు ఏమి ఆశించారు...? ఎలాంటి ప్రతిఫలం పొందారు..? అనే అంశంపైనా కెసిఆర్‌ను విచారించాలని సిట్ నిర్ణయించినట్లు తెలిసింది.

దీని తరువాత ఈ కేసులో అరెస్టయిన నలుగురు పోలీసు అధికారుల వాంగ్మూలం ఆధారంగా కెసిఆర్‌ను మరిన్ని వివరాలు అడిగే వీలుంది. నలుగురు అధికారుల వాంగ్మూలంలో తాము కెసిఆర్ ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు చెప్పడంతో దీనిపై కెసిఆర్ ఏం చెప్పదున్నారనేది చర్చనీయాంశంగా వుంది. దీని తరువా ఇదే కేసులో ఇటీవల నవీన్‌రావు, హరీ ష్ రావు. కెటిఆర్, సంతోష్ రావులు ఇచ్చిన వాంగ్మూలంపైనా కెసిఆర్‌ను విచారించే వీలుంది. విశ్వసనీయ సమాచారం మేరకు కెసిఆర్‌ను ఒక రోజు కాకుండా రెండు రోజుల పాటు విచారించే వీలుంది. కెసిఆర్ విచారణలో సిట్‌కు బాస్‌గా వున్న సజ్జన్నార్ పాల్గొనే వీలుందని తెలిసింది.

## వనదేవతల చెంత జనజాతర

>> చేపట్టాయి. ట్రాఫిక్ నియంత్రణ, క్యూ లైన్ నిర్వహణ, భక్తుల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించారు.ఎక్కడా అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయడంతో భక్తులు ప్రశాంతంగా తల్లుల దర్శనం చేసుకుంటున్నారు.వైద్య బృందాలు, వాలంటీర్లు అప్రమత్తంగా జాతర ప్రాంగణం అంతటా వైద్య బృందాలు అప్రమత్తంగా సేవలందిస్తున్నాయి. క్యూ లైన్ల వద్ద వాలంటీర్లు నిరంతరం భక్తులకు సహకారం అందిస్తూ జాతర నిర్వహణలో కీలక పాత్ర పోషిస్తున్నారు. భక్తుల రద్దీని తట్టుకునేలా అవసరమైన అన్ని ఏర్పాట్లు సమర్థంగా కొనసాగుతున్నాయి.

**వన దేవతల సేవలో ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు**

మేడారం మహా జాతరకు వరంగల్ కాకతీయ విశ్వవిద్యాలయం నుంచి సుమారు 500 మంది ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు సేవలందిస్తున్నారు.సమ్మక్క-సారలమ్మ గద్దెల వద్ద, క్యూ లైన్లలో భక్తులకు సహాయం చేయడం, జంపన్న వాగు వద్ద సూచనలు ఇవ్వడం, తప్పిపోయిన భక్తులను శిబిరాలకు చేర్చడం వంటి సేవలతో వాలంటీర్లు జాతరలో కీలకంగా నిలుస్తున్నారు.

**ప్రముఖుల దర్శనాలతో సామాన్యులకు ఇక్కట్లు**

శుక్రవారం పలువురు ప్రముఖులు శ్రీ సమ్మక్క-సారలమ్మ తల్లులను దర్శించుకుని, నిలువెత్తు బంగారం మొక్కులు సమర్పించారు.తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ నిలువెత్తు బంగారం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి,మాజీ గవర్నర బండారు దత్తాత్రేయ, టీపీసీసీ అధ్యక్షులు మీనా క్షి నటరాజన్, హైడ్రా కమిషనర్ రంగ నాథ్ అమ్మవార్లను దర్శించుకున్నారు. మంత్రి శ్రీమతి సీతక్క, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి శ్రీమతి కొండా సురేఖ, మహబూబాబాద్ ఎంపి పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, పాయం వెంకటేశ్వర్లు, గండ్ర సత్యనారాయణ,వ ల్లారెడ్డి అమ్మవార్లను దర్శించి మొక్కులు తీర్చుకున్నారు.అలాగే బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ ప్రతినిధి గ్యారత్ వెన్ ఓవెన్, ట్రైన్ డి.ఎస్.పి అగర్వాల్, రాష్ట్ర విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దేవసేన,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేటర్ గుండు సుధారాణి, సమ్మక్క- సార లమ్మలకు తులాభారం సమర్పించారు.

## వారం - వర్జ్యం

31-01-2026, శనివారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మాఘమాసం, ఉత్తరాయణం
శిశిర ఋతువు, శుక్లపక్షం, శ్రావణ కార్తె
త్రయోదశి ఉ.8.26, చతుర్దశి తె.5.41
పునర్వసు రా.1.35
వర్జ్యం : ఉ.9.03-10.33
దు.ఉ.6.39-8.13
శుభసమయం : ఉ.8.30-9.00
రాహుకాలం - ఉ.9.00-10.30

## వార్తాఫలం

**మేషం:** విలువైన వస్తు భద్రతపట్ల తగు జాగ్రత్తలు అవసరం. నిర్మోహమాటంగా త్రోసిపుచ్చండి. శ్రమ అధికం.

**వృషభం:** ఇబ్బందికరంగా పరిణమిస్తాయని మీరు భావించిన అంశాలను ఎంత మాత్రంగా పరిగణనలోనికి తీసుకోకండి.

**మిథునం:** దూరప్రాంతంలో వున్న మిత్రుల నుండి శుభవార్తలు అందుకుంటారు. ఋణాలు తీరి ఊరట చెందుతారు.

**కర్కాటకం:** సహోద్యోగులతో ఏర్పడిన అభిప్రాయ భేదాలు తొలుగుతాయి. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు.

**సింహం:** భాగస్వామ్య వ్యాపారాలలో భాగస్వాముల పాత్ర నామమాత్ర మవుతుంది. వ్యాపారాలు లాభిస్తాయి.

**కన్య :** కర్త, కర్మ, క్రియ అన్నీ మీరే అయి నడిపిస్తారు. రాజకీయ పరమైన అంశాలు అమితంగా ఆకర్షిస్తాయి.

**తుల :** మీలోని మంచితనాన్ని పదిమంది గుర్తించాలని ఆరాట పడతారు. అందుకు తగిన ప్రయత్నాలు చేస్తారు.

**వృశ్చికం:** శత్రువులు సైతం మిత్రులుగా మారతారు. భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు.

**ధనుస్సు:** గృహాలంకరణకు, ఆరోగ్యానికి ఎక్కువ ప్రాముఖ్యతనిస్తారు. చేపట్టిన పనులు సకాలంలో పూర్తిచేస్తారు.

**మకరం :** సోదరుల నుండి వచ్చిన సమాచారం ఆనందం కలిగిస్తుంది. ఉద్యోగులకు పదోన్నతులు, స్థానమార్పులు.

**కుంభం:** కీలక నిర్ణయాలలో జీవిత భాగస్వామి సలహాలు తీసుకుంటారు. కొత్త విద్యలపై ఆసక్తి చూపుతారు.

**మీనం:** అనుకోని అవకాశాలు లభిస్తాయి. వీసా, పాస్‌పోర్ట్స్ వంటి అంశాలు సానుకూల పడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## రాష్ట్రానికి 40 వేల ఉచిత సోలార్ యూనిట్లు మంజూరు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** తెలంగాణకు ఉచిత సోలార్ రూఫ్ టాప్ యూనిట్లు రానున్నాయి. ఈ మేరకు దీనికి సంబంధించి రాష్ట్రానికి 40 వేల ఉచిత సోలార్ యూనిట్లను మంజూరు చేస్తూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. ఒక్కొక్కటి 2 కిలోవాట్ల సామర్థ్యం ఉన్న ఈ రూఫ్ టాప్ యూనిట్ల ద్వారా రాష్ట్రంలో 80వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అవుతుంది. రాష్ట్రంలో సోలార్ రూఫ్ టాప్ లను తెలంగాణ స్టేట్ పునరుత్పాదక ఇంధన అభివృద్ధి సంస్థ (టీజీరెడ్కో) అమలు చేసే ఏజెన్సీగా వ్యవహరిస్తోంది. పీఎం సూర్యఘర్ ముఫ్తీ బిజిలీ యోజన పథకం కింద రాష్ట్రానికి ఈ ఉచిత సోలార్ రూఫ్ టాప్ లను మంజూరు చేస్తున్నట్లు కేంద్ర సంప్రదాయేతర ఇంధన వనరుల శాఖ వెల్లడించింది. తెలంగాణకు మొదటి దశలో 20 వేల యూనిట్లను ప్రస్తుతం అందచేయనున్నట్లు పేర్కొంది. మిగిలిన 20 వేల యూనిట్లను రెండో దశలో కేటాయించనున్నట్లు కేంద్ర సీనియర్ కార్యదర్శి తెలిపారు. ఈ పథకం కింద వినియోగదారులు ఎటువంటి పెట్టుబడి పెట్టాల్సిన అవసరం లేదు. సామూహికంగా సోలార్ వ్యవస్థలను ఏర్పాటు చేసే విధానం (యుటిలిటీ లెడ్ అగ్రిగేషన్)లో భాగంగా కేంద్రం ఈ యూనిట్లను అందిస్తోంది.



పట్టుకున్న నగదుతో పోలీసులు

## చెక్‌పోస్ట్‌లో వాహనాల తనిఖీలు..

### 20 లక్షల నగదు పట్టుకున్న పోలీసులు

**సిరిసిల్ల బ్యూరో, జనవరి 30, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలో పెద్దమొత్తంలో నగదు పట్టుబడింది. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని రగుడు జంక్షన్ వద్ద ఏర్పాటు చేసిన ఎస్ఎస్‌టి చెక్‌పోస్ట్ వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా రూ. 20 లక్షల నగదు పట్టుకున్నట్లు పట్టణ సిఐ కృష్ణ తెలిపారు. టిజి 23ఎ 1524 అనే కారును పోలీసులు తనిఖీ చేయగా వేములవాడకు చెందిన గణాచారి సంబాషిన్ అనే వ్యక్తి వద్ద అనుమానాస్పదంగా కనిపిస్తున్న రూ. 20 లక్షల నగదు తీసుకెళ్లడం గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఎన్నికల నిబంధలన ప్రకారం ఆ నగదును ఎస్ఎస్‌టి బృంద ఇన్‌చార్జి జి.ఆనంద్, ఎపిఓ సమక్షంలో, మధ్యవర్తుల సమక్షంలో ఆ నగదును స్వాధీనం చేసుకున్నారన్నారు. ఈ నగదును ఎక్కడకు తీసుకెళుతున్నారనే విషయాన్ని విచారణ జరుపుతున్నట్లు తెలిపారు. ఎన్నికల నామినేషన్ల స్వీకరణ జరుగుతున్న తరుణంలో లక్షలాది రూపాయలు పట్టుకోవడం కలకలం రేపింది. ఎవరైనా రూ. 50 వేలకు మించి డబ్బును తీసుకెళితే ఆధారాలు చూపించాలని లేనిపక్షంలో ఆ డబ్బును స్వాధీనం చేసుకుంటారని పోలీసులు తెలిపారు.


దక్షిణ మధ్య రైల్వే
Follow us on @SCRailwayIndia
మా వెబ్‌సైట్ www.scr.indianrailways.gov.in
పై ద.మ. రైల్వే యొక్క టెండరు ప్రకటనల వివరాలను చూడవచ్చును.

నెం. NW/148/WIII/టెండరు ప్రకటన/2025-26 తేది : 27.01.2026

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు సీనియర్ డివిజనల్ ఇంజనీర్, కోఆర్డినేషన్, నాందేడ్, దక్షిణ మధ్య రైల్వే వారిచే దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

క్ర.సం.01, టెండరు నెం.: T-202526-2-106 అథారిటీ: కో-ఆర్డ్ పని వివరణ: నాందేడ్ డివిజన్ SW-I SSE/Pway/WHM అధికార పరిధి: వివిధ యార్డులు (BSQ,LHD,AMW, JUK,KXX, WHM,KKG & KNRG యార్డులు) వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డు ఇంప్రూవ్‌మెంట్ మరియు అప్‌గ్రేడేషన్ పనులు. (IRPSM ప్రాజెక్ట్ ID: 11.04.31.25.3.53.003). SW-II SSE/Pway/AKOT అధికార పరిధి: వివిధ యార్డులు (SVW & AK యార్డులు) వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డు ఇంప్రూవ్‌మెంట్ & అప్‌గ్రేడేషన్ పనులు. (IRPSM ప్రాజెక్ట్ ID: 11.04.31.25.3.53. 007). టెండరు విలువ (రూ)లలో: 36350433.55. బయానా (రూ)లలో: 331800.00. టెండరు ఫారం ధర (రూ)లలో: 0. పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు.

క్ర.సం.02, టెండరు నెం.: T-202526-2-0107 అథారిటీ: కో-ఆర్డ్ పని వివరణ: ఆదిలాబాద్ స్టేషన్ వద్ద సత్వర వాటరింగ్ సిస్టం ఏర్పాటు చేయుట. టెండరు విలువ (రూ)లలో: 62872752.77. బయానా (రూ)లలో: 464400.00. టెండరు ఫారం ధర (రూ)లలో: 0. పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు.

క్ర.సం.03, టెండరు నెం.: T-202526-2-0108 అథారిటీ: కో-ఆర్డ్ పని వివరణ: ఆదిలాబాద్ స్టేషన్ వద్ద బల్లాస్ట్ లెస్ ట్రాక్ ఏర్పాటు చేయుట. (50kmph Rd-3 840 మీ వరకు స్పీడ్ కొరకు). టెండరు విలువ (రూ)లలో: 76221329.73. బయానా (రూ)లలో: 531100.00. టెండరు ఫారం ధర (రూ)లలో: 0. పూర్తి చేయు కాలం: పద్దెనిమిది నెలలు.

క్ర.సం.04, టెండరు నెం.: T-202526-3-0109 అథారిటీ: కో-ఆర్డ్ పని వివరణ: SW-I-: SSE/Pway/PAU అధికార పరిధి: వివిధ యార్డుల వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డు ఇంప్రూవ్‌మెంట్ మరియు అప్‌గ్రేడేషన్ పనులు (IRPSM 11.04.31.25.3.53.004) & SW-II-: నాందేడ్ డివిజన్-SSE/Pway/HNL అధికార పరిధి: వివిధ యార్డుల వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డు ఇంప్రూవ్‌మెంట్ & అప్‌గ్రేడేషన్ పనులు. (IRPSM ప్రాజెక్ట్ ID: 11.04.31.25.3.53.008). టెండరు విలువ (రూ)లలో: 72916642.47. బయానా (రూ)లలో: 514600.00. టెండరు ఫారం ధర (రూ)లలో: 0. పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు.

క్ర.సం.05, టెండరు నెం.: T-202526-3-0110 అథారిటీ: కో-ఆర్డ్ పని వివరణ: SW-I-: నాందేడ్ డివిజన్- SSE/Pway/J అధికార పరిధి: వివిధ యార్డుల వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డు ఇంప్రూవ్‌మెంట్ & అప్‌గ్రేడేషన్ పనులు. (IRPSM ప్రాజెక్ట్ ID: 11.04.31.25.3.53.011) & SW-II-: నాందేడ్ డివిజన్- SSE/Pway/ సేలు అధికార పరిధి: వివిధ యార్డుల వద్ద ప్రతిపాదిత భద్రతా సంబంధిత యార్డు ఇంప్రూవ్‌మెంట్ మరియు అప్‌గ్రేడేషన్ పనులు. (IRPSM ప్రాజెక్ట్ ID: 11.04.31.25.3.53.002). టెండరు విలువ (రూ)లలో: 72962011.26. బయానా (రూ)లలో: 514800.00. టెండరు ఫారం ధర (రూ)లలో: 0. పూర్తి చేయు కాలం: పన్నెండు నెలలు.

క్ర.సం.01. టెండరు నెం.: T-202526-2-106 ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు) ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్‌పనులు/జోనల్ పనులు మినహా).

క్ర.సం.02. టెండరు నెం.: T-202526-2-107 ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు) ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్‌పనులు/జోనల్ పనులు మినహా).

క్ర.సం.03. టెండరు నెం.: T-202526-2-108 ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు) "పిట్ లైన్ కలిగిన ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పని లేదా RCC/PSC బ్రిడ్జి లేదా RCC కవర్ ఓవర్ ప్లాట్ ఫారం లేదా RCC వాషబుల్ ఆప్రాన్ లేదా బల్లాస్ట్ లెస్ ట్రాక్ లేదా RCC క్యాట్ వాక్".

క్ర.సం.04. టెండరు నెం.: T-202526-3-109 ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు) ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్‌పనులు/జోనల్ పనులు మినహా).

క్ర.సం.05. టెండరు నెం.: T-202526-3-110 ఇదే తరహా పని (50 లక్షలకు పైన వ్యయం కొరకు) ఏదేని సివిల్ ఇంజనీరింగ్ పనులు (ట్రాక్‌పనులు/జోనల్ పనులు మినహా).

పై అన్ని టెండర్లు 25.02.2026న 15:00 గం.లకు ముగుస్తాయి.

బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు దయచేసి వెబ్‌సైట్ www.ireps.gov.in నకు లాగిన్ అవ్వండి.

సీనియర్ DEN/కో-ఆర్డ్/నాందేడ్.

ఇ-టెండరు ఆహ్వానిస్తూ ప్రకటన (https://ireps.gov.in ద్వారా)

భారత రాష్ట్రపతి తరపున వరుసగా CE/C-V/SC, CE/C-II/SC నిర్మాణ సంస్థ, దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండర్లు ఆహ్వానిస్తున్నారు:

క్ర.సం.01. నిట్ నెం.: 02-CAO-C-SC-2026 తేది: 19.01.2026. పనిపేరు: SCR నిర్మాణ సంస్థ: నాందేడ్ డివిజన్: అకోలా-ఖాండ్వా సెక్షన్-ఆకోలా-అకోట్ స్టేషన్ల మధ్య MG నుండి BG నకు ట్రాక్ యొక్క గేజ్ మార్పిడి - దక్షిణ మధ్య రైల్వే యొక్క నాందేడ్ డివిజన్‌లో అకోలా జంక్షన్ వద్ద BG ట్రాక్ యొక్క వేయుట మరియు లింకింగ్, పి-వే మెటీరియల్స్ యొక్క లీడింగ్, బల్లాస్ట్ లీడింగ్ మరియు డంపింగ్ మొదలగు వాటి కొరకు మిగిలిన పనులు చేపట్టుట మరియు యార్డు రీమోడలింగ్ కొరకు సంబంధిత పనులు. అంచనా వ్యయము (రూ): 2.82,39,599.80. బయానా (రూ): 2,91,200.00. పూర్తి చేయు కాలం : 04 (నాలుగు) నెలలు. తెరచు తేది: 12.02.2026న 15:00గం.లు.

క్ర.సం.02. నిట్ నెం.: 03-CAO-C-SC-2026 తేది: 23.01.2026. పనిపేరు: SCR నిర్మాణ సంస్థ: సికింద్రాబాద్ డివిజన్: మోటుమర్రి - విష్ణుపురం సెక్షన్ -మోటుమర్రి - విష్ణుపురం డబ్లింగ్ ప్రాజెక్టుకు సంబంధించి జగ్గయ్యపేట టౌన్ మరియు రేపూరు రామాపురం స్టేషన్ల మధ్య (కొత్త ROB యొక్క కమిషనింగ్ తరువాత) ఛైనేజ్: 30760.839.00మీ వద్ద ప్రస్తుత ROB కూలగొడుతూ రోడ్డు అప్రోచ్‌ల నిర్మాణం సహా, స్టాండర్డ్ RDSO స్పాన్స్‌తో రైల్వే ఛైనేజ్: 30720.839మీ వద్ద రోడ్డు ఓవర్ బ్రిడ్జి (ROB) నెం.141 యొక్క ప్రతిపాదిత పునర్ నిర్మాణం. అంచనా వ్యయము (రూ): 41,40,11,882.75. బయానా (రూ): 22,20,100.00. పూర్తి చేయు కాలం : 15 (పదిహేను) నెలలు. తెరచు తేది: 17.02.2026న 15:00గం.లు.

1) బిడ్ డాక్యుమెంట్ మరియు ఇతర వివరాల కొరకు వెబ్‌సైట్ https://ireps.gov.in నకు లాగిన్ అవ్వండి.

2. టెండరుదారులు టెండరు ముగింపునకు 15 రోజుల కాలవ్యవధి అయిన టెండరు సర్పించు కాలంలో వారి ఆఫరును ఆన్‌లైన్‌లో సమర్పించాలి.

3. టెండరుదారులు టెండరు సమర్పించు కాల వ్యవధి యొక్క ప్రారంభ తేది వరకు ఏదేని సవరణ (ఆన్‌లైన్‌లో మాత్రమే జారీ చేయబడును) దయచేసి గమనించగలరు.

చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్/నిర్మాణం/సికింద్రాబాద్.

టెండరు నెం. GTL-EM-74-2025-26 తేది : 29.01.2026

భారత రాష్ట్రపతి తరపున మరియు కొరకు వ్యవహరిస్తున్న సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్/నిర్వహణ/గుంతకల్ వారు దిగువ పనుల కొరకు ఇ-టెండరు ఆహ్వానిస్తున్నారు.

టెండరు నెం.: GTL-EM-74-2025-26 పనిపేరు: గుంతకల్ డివిజన్- SSE & JE/PWay/NDL మరియు ఐవోడబ్ల్యు సిబ్బంది కొరకు సిబ్బంది క్వార్టర్ టైప్-IV-1 యూనిట్ (నిర్మిత ఏరియా 103చమీ) మరియు టైప్-III 10 యూనిట్లు (1 యూనిట్ నిర్మిత ఏరియా 63చమీ) యొక్క ప్రతిపాదిత నిర్మాణం కొరకు ఎలక్ట్రికల్ ఏరేంజ్‌మెంట్లు. సుమారు విలువ (రూ): 24,56,017.39/-.

ముగింపు తేది మరియు సమయం : 19.02.2026న 15:00గం.లు.

టెండరు బిడ్డింగ్ మరియు ఇతర వివరాల కొరకు http://www.ireps.gov.in కు లాగిన్ అవ్వండి. టెండరుకు ఏదేని సవరణ ఉంటే ఆన్‌లైన్ మాత్రమే జారీ చేయబడును. టెండరు డాక్యుమెంట్లను టెండరుదారులు ఉచితంగా http://www.ireps.gov.in నుండి డౌన్‌లోడ్ చేసుకొనవచ్చును.

గమనిక: ఐఆర్ఈపిఎస్ ఇ-టెండరులో పాల్గొనుటకు/బిడ్ వేయుటకు టెండరుదారులు చెల్లుబాటయ్యే డిఎస్‌సి (డిజిటల్ సిగ్నేచర్ సర్టిఫికేట్) కలిగి ఉండవలెను.

సీనియర్ డివిజనల్ ఎలక్ట్రికల్ ఇంజనీర్,
A2323 నిర్వహణ, గుంతకల్.

తదుపరి టెండరు నిబంధనలు /వివరములు మరియు టెండరు డాక్యుమెంట్లు డౌన్‌లోడింగ్‌కు, దయచేసి వెబ్‌సైట్లు https://www.ireps.gov.in లేదా www.scr.indianrailways.gov.in చూడవచ్చును.


### ధరలు అనూహ్యంగా పతనం

### ఒక్క రోజులో రూ. 68 వేలు తగ్గిన వెండి

## కొండ దిగిన వెండి, బంగారాలు



**ముంబయి, జనవరి 30:** అంతర్జాతీయ పరిణామాల కారణంగా గత కొన్నిరోజులుగా రాకెట్ వేగంతో దూసుకెళ్లిన బంగారం, వెండి ధరలు రికార్డు స్థాయిల నుంచి ధరలు అనూహ్యంగా దిగివచ్చాయి. ముఖ్యంగా వెండి ధరలు పతనమయ్యాయి. ఒక్కరోజే కిలో వెండి ధర ఏకంగా రూ.68 వేల మేర పడిపోవడం గమనార్హం. తులం బంగారం ధర కూడా రూ.15 వేల వరకు తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్‌లో నెలకొన్న అనిశ్చితి, అమెరికా స్టాక్ మార్కెట్లలో టెక్ షేర్ల పతనం, ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు ఎగబడటమే ఈ ఆకస్మిక పతనానికి ప్రధాన కారణాలని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఫ్యూచర్ మార్కెట్‌లో వెండి కిలో ఒక్కింటికి సుమారు 67 వేలు పతనం అయితే బంగారం కూడా రూ.15 వేలవరకూ తగ్గిందని సమాచారం. ఎంసిఎక్స్‌లో వెండి ఫ్యూచర్స్ మార్చి డెలివరీకి నిర్దేశించినవి కిలో వెండి 16.97శాతం క్షీణించి రూ.67,891 రూపాయలమేర తగ్గి రూ.3,32,002కి చేరింది. గురువారం రూ..4,20,048వద్ద వెండి ఆల్‌టైమ్ రితకార్డుస్థాయికి చేరిన సంగతి తెలియందికాదు. దీనితోపోలిస్తే వెండి ధర సుమారు రూ.90వేలవరకూ పతనం అయింది. అలాగే పసిడిధరల్లో ఫ్యూచర్స్ కూడా ఫిబ్రవరి కాంట్రాక్టులు పదిగ్రాములు 9శాతం క్షీణించి రూ.15,246తగ్గి రూ.1,54,157కి చేరింది. గురువారం రూ.1,80,779వద్ద కొనసాగిన సంగతి తెలిసిందే. అంతర్జాతీయ మార్కెట్‌లో ఔన్స్ బంగారం ధర 500 డాలర్ల వరకు పడిపోయి, ప్రస్తుతం అది 5,189 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. వెండి ధర కూడా 12 శాతం మేర తగ్గి, 121 డాలర్ల గరిష్ఠ స్థాయి నుంచి 110 డాలర్లకు పడిపోయింది.

ఈ ఆకస్మిక మార్పునకు అమెరికాలోని టెక్నాలజీ రంగం కూడా కారణమైంది. కృత్రిమ మేధస్సు (ఏఐ)పై భారీగా ఖర్చు చేస్తున్న మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ కంపెనీల షేర్లు కుప్పకూలాయి. క్లౌడ్ వృద్ధి మందగించడం, ఏఐ ఖర్చులు పెరగడంతో ఇన్వెస్టర్లలో ఆందోళన మొదలైంది. ఈ ప్రభావం కమోడిటీ మార్కెట్లపై పడింది. ఇన్వెస్టర్లు తమ నష్టాలను పూడ్చుకోవడానికి బంగారం, వెండిలోని పెట్టుబడులను వెనక్కి తీసుకుంటున్నారు. వెండి ధరల్లోని ఈ హెచ్చుతగ్గులపై ఆల్ ఇండియా జ్యువెల్లర్స్ అండ్ గోల్డ్‌స్మిత్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షుడు పంకజ్ అరోరామాట్లాడుతూ గత 15 రోజుల్లోనే వెండి ధర రూ.25 వేల నుంచి రూ.40 వేల వరకు పెరిగింది. వేగంగా పెరగడం ఎప్పుడూ నిలకడగా ఉండదు. అందుకే ఇప్పుడు క్రాష్ అయ్యింది. అమెరికా వెండిని క్రిటికల్ మినరల్‌గా గుర్తించడం, చైనా ఎగుమతులను నియంత్రించడంతో డిమాండ్ పెరిగింది. అయితే ఎక్స్ఛేంజీలలో జరిగే పేపర్ ట్రేడ్ వల్ల ధరల్లో ఇంత అస్థిరత వస్తోంది. ఒక్కోసారి ధరలు రోజుకు రూ.1.85 లక్షల నుంచి రూ.1.65 లక్షల వరకు మారుతున్నాయని ఆయన వివరించారు. రానున్న కొన్నేళ్లలో వెండి ధర కిలోకు రూ.7 లక్షల వరకు వెళ్లే అవకాశం ఉంది. అయితే ఈలోగా మార్కెట్ అనిశ్చితి వల్ల అది రూ.2.5 లక్షలకు పడిపోయినా ఆశ్చర్యం లేదు.

అయితే జ్యూయెలరీ ఫెడరేషన్ మాత్రం బంగారందరలు రూ.1,75,340వద్ద శుక్రవారం ఉదయం ట్రేడింగ్ జరిగిందని వెల్లడించింది. నగరాల వారీగా వెండి,పసిడిధరల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. దీనికితోడు ఫెడ్ రిజర్వు తదుపరి ఛైర్మన్‌గా ఆవిభాగం మాజీ అధికారి అయిన కెవిన్‌వార్ష్‌ను నిమిస్తున్నట్లు అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ప్రకటించడం బులియన్ రంగంలో ధరల దిద్దుబాటుకు మరోకారణంగా నిపుణులు చెపుతున్నారు. ప్రస్తుత ఛైర్మన్ జెరోమ్‌పావెల్‌తోపోలిస్తే కెవిన్ కఠిన పాలసీ విదానాలు అమలుచేస్తారని డాలర్ విలువ బలపడుతుందన్న అంచనాలున్నాయి. ఈ కారణంగానే వెండి,బంగారం ధరలపై ఒత్తిడిపెరిగింది.

## పోలీసులకు ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి క్షమాపణలు

### ఉద్దేశపూర్వకంగా అనలేదని వివరణ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** మేడారం జాతరలో భాగంగా వీణవంక గ్రామంలో గురువారం నాడు పోలీసులతో జరిగిన గొడవ వివాదం కావడంతో ఎంఎల్ఎ కౌశిక్‌రెడ్డి పోలీసులకు క్షమాపణలు చెప్పారు. శుక్రవారం సాయంత్రం హైదరాబాద్‌లో ఆయన ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు పెట్టడంతో పాటు వీడియో విడుదల చేశారు. తాను ఎవరి మనోభావాలను కించరచిచే ఉద్దేశంతో వ్యాఖ్యలు చేయలేదని ఆయన తెలిపారు. దళిత మహిళ సర్పంచును కొబ్బరికాయ కొట్టేందుకు అనుమతించలేదని, దీనిని తాను తప్పుపట్టానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా తనకు పోలీసులకు మధ్య గొడవ జరిగిందని, ఈ సమయంలో తాను పొరపాటున నోరు జారానని, ఉద్దేశపూర్వకంగా చేసిన వ్యాఖ్యలు కావని ఆయన తెలిపారు. తన వ్యాఖ్యలు పోలీసుల మనోభావాలను దెబ్బ తీసివుంటే క్షమించాలని ఆయన కోరారు. పోలీసు అధికారులంటే తనకు గౌరవం వుందని ఆయన తెలిపారు. సిఎం ఆదేశాల మేరకు తన కుటుంబంపై కక్ష సాధిస్తున్నారని ఆయన తెలిపారు. మేడారం జాతరలో గురువారం నాడు వీణవంక వద్ద పోలీసులతో అనుచితంగా ప్రవర్తించిన హుజూరాబాద్ ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి వ్యవహారంపై రాష్ట్ర ఐపిఎస్ అధికారుల సంఘం తీవ్రంగా ఖండించింది. కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌస్ ఆలంతో పాటు మరికొందరు అధికారులు మేడారం జాతరలో మతమార్పిడికి పాల్పడుతున్నట్లు, మతపరంగా వ్యవహరిస్తున్నట్లు కౌశిక్ రెడ్డి వ్యాఖ్యానించడాన్ని సంఘం కార్యదర్శి విక్రంసింగ్ మాన్ తప్పుపట్టారు. ఈ మేరకు శుక్రవారం నాడు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. మేడారం జాతరలో బందో బస్తులో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులతో ఎంఎల్ఎగా వున్న కౌశిక్ రెడ్డి అనుచితంగా వ్యవహరించడంతో పాటు మతపరమైన వ్యాఖ్యలను వారికి ఆపాదించడం క్షమార్హం కాదని ఆయన తెలిపారు. మహిళా పోలీసులతోనూ ఆయన అనుచితంగా ప్రవర్తించారని విక్రం సింగ్ మాన్ తెలిపారు. ఇందుకుగానూ కౌశిక్ రెడ్డి వెంటనే పోలీసులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కౌశిక్ రెడ్డి అనుచిత ప్రవర్తన, అడ్డ గోలు వ్యవహారశైలిపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

**పోలీసు అధికారుల సంఘం ఖండన**

కాగా,పోలీసులతో మేడారం జాతరలో ఎంఎల్ఎ కౌశిక్ రెడ్డి అనుచితంగా, అమర్యాదగా ప్రవర్తించడంపై రాష్ట్ర పోలీసు అధికారుల సంఘం అధ్యక్షుడు గోపిరెడ్డి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ పోలీసులకు మతాన్ని ఆపాదించడం సరైంది కాదని తెలిపారు. పోలీసుల విధి నిర్వహణ చట్టానికి లోబడి వుంటుందని, మతం ఆధారంగా వుండదని ఆయన తెలిపారు. మేడారం జాతరలో ఒక చోట కరీంనగర్ కమిషనర్ గౌస్ ఆలం లేకున్నా ఆయనపై కౌశిక్ రెడ్డి అమర్యాదకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని గోపిరెడ్డి ఖండించారు. ఈ విషయంలో కౌశిక్ రెడ్డి వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

**వీణవంకలో ఏం జరిగిందంటే..?**

కరీంనగర్ జిల్లా వీణవంకలో సమ్మక్క సారాలమ్మ జాతరలో దళిత సర్పంచును కొబ్బరికాయ కొట్టనివ్వ లేదని కౌశిక్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి గురువారం రాత్రి నిరసన తెలిపారు. ఆ సమయంలో పెద్ద సంఖ్యలో ప్రజలు వుండడంతో నిరసనకు పోలీసులు అనుమతి ఇవ్వలేదు. అయినా కూడా కౌశిక్ రెడ్డి పోలీసులను దిక్కరించి నిరసన చేయడంతో వివాదం రాజుకుంది. దీంతో పోలీసులు బలవంతంగా కౌశిక్ రెడ్డితో పాటు ఆయన భార్య, కూతురును పోలీసు స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా తోపులాట జరిగింది. ఈ సందర్భంగా పోలీసులతో కౌశిక్ రెడ్డి అనుచితంగా వ్యవహరించడంతో పాటు తీవ్ర పదాజాలంతో వ్యాఖ్యలు చేసినందుకు వీణవంక పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు సిఐ కరుణాకర్ తెలిపారు.

## రాష్ట్రవ్యాప్తంగా బార్ కౌన్సిల్ ఎన్నికల సందడి

### 85 శాతం పోలింగ్, 10న కౌంటింగ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** రాష్ట్ర బార్ కౌన్సిల్ ఎన్నికలు శుక్రవారం జరిగాయి. రాష్ట్ర హైకోర్టు,నాంపల్లి క్రిమినల్ కోర్టు, సిటీసివిల్ కోర్టులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా వివిధ కోర్టులలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు బార్ కౌన్సిల్ ఎన్నికల పోలింగ్ జరిగింది. దాదాపు 36వేల మందది అడ్వకేట్లు ఓటర్లుగా జాబితాలో ఉన్నారు. కాగా. సాయంత్రం 5 గంటల సమయానికి లైన్‌లో ఉన్న ఓటర్లు పోలింగ్ పాల్గొనేందుకు అనుమతించడంతో పోలింగ్ రాత్రి పొద్దుపోయే వరకు సాగింది. దాదాపు 85శాతం వరకు పోలింగ్ జరిగినట్లు సమాచారం. 23 మంది బార్ కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. కౌన్సిల్ సభ్యత్వ పదవి కోసం 203 మంది అడ్వకేట్లు పోటీ పడ్డారు.

203 మంది అభ్యర్థులు బరిలో ఉండటంతో బ్యాలెట్ పేపర్ అతి పెద్దగా ప్రింట్ చేసి ఓటర్లకు అందుబాటులో ఉంచారు. కౌన్సిల్ సభ్యులను ప్రాధాన్యతా క్రమం ఓటింగ్ విధానం ద్వారా ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో ఇంగ్లీష్ అక్షరాలలో అభ్యర్థుల పేర్లకు ఎదురుగా బాక్స్‌లో వన్,టూ,త్రి,ఫోర్,ఫైవ్ (కనీసం ఐదు) అని క్యాపిటల్ లెటర్స్ రూపంలో రాయడం ద్వారా ప్రాధాన్యత ఓటు వేసి సభ్యులను ఎన్నుకోవాల్సి ఉంటుంది. ఈ క్రమంలో రాష్ట్రంలోని అన్ని ప్రధాన కోర్టులలో బార్ కౌన్సిల్ ఎన్నికల సందడి నెలకొంది. పోలింగ్ ముగిసిన తర్వాత పోలింగ్ డబ్బాలన్నీ అన్ని జిల్లాల కోర్టుల నుంచి హైకోర్టులోని బార్ కౌన్సిల్ కార్యాలయానికి తరలిస్తారు. అక్కడ కౌంటింగ్‌కు పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేస్తారు. ఫిబ్రవరి 10 నుంచి బార్ కౌన్సిల్ ఎన్నికల కౌంటింగ్ ఉంటుంది. అతి తక్కువ ఓట్లు వచ్చిన అభ్యర్థిని ఎలిమినేట్ చేయడం ద్వారా ఫలితాలపై స్పష్టత వస్తుంది. కౌంటింగ్ క్రమంలో అత్యధిక ఓట్లు సాధించిన సభ్యుల పేర్లను వరుసగా ప్రకటిస్తారు. బార్ కౌన్సిల్ సభ్యులుగా ఎన్నికైనట్లుగా వారికి సర్టిఫికెట్లు అందజేస్తారు. తర్వాత 23 మంది సభ్యులకు మద్దతుగా ఉండేందుకు మరో ఇద్దరు మహిళా అడ్వకేట్లను కోఆప్షన్ సభ్యులుగా నియామకం చేస్తారు. ఈ 25 మంది కలిసి బార్ కౌన్సిల్ ఛైర్మన్‌ను ఎంచుకోవాల్సి ఉంటుంది. తర్వాత వివిధ అంశాలపై బార్ కౌన్సిల్‌లో పలు సబ్ కమిటీలను కూడా నియామకం చేస్తారు.

## 19 నుంచి ఎప్‌సెట్-2026 దరఖాస్తుల స్వీకరణ

### 14న నోటిఫికేషన్ జారీ.. మే 4, 5 తేదీల్లో అగ్రికల్చర్, 9 నుంచి 11 వరకు ఇంజినీరింగ్ పరీక్షలు

### ఎప్‌సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఇఎపి(ఎ) సెట్-2026కి సంబంధించిన దరఖాస్తు లను ఫిబ్రవరి 19 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు.

ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 14న జారీ చేయనున్నట్టు ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ్‌కుమార్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎప్ సెట్-2026 కమిటీ మొదటి సమావేశం శుక్రరం కూకట్‌పల్లిలోని జేఎన్ టియు క్యాంపస్‌లోని వీసీ కార్యాలయంలో జరిగింది. మొదటి కమిటీ సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, జేఎన్ టియు వీసీ ప్రొఫెసర్ టి కిషన్ కుమార్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తోపాటు కన్వీనర్ ప్రొఫెసర్ కె విజయ్‌కుమార్ రెడ్డి, కో కన్వీనర్ ప్రొఫెసర్ బాలు నాయక్ పాల్గొన్నారు.

ఎప్ సెట్-2026 పరీక్షను జేఎన్‌టియు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. మొదటి కమిటీ సమావేశం అనంతరం ఎప్ సెట్-2026 షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 14న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. ఫిబ్రవరి 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదీల్లో నిర్వహించ నుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజనీరింగ్ పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్మీడియట్ పూర్తి సిలబస్ నుంచి ఎప్ సెట్‌లో ప్రశ్నలు వస్తాయని స్పష్టం చేశారు.



గుండెపోటుతో మృతి చెందిన ఇంటిలిజెన్స్ హెడ్ కానిస్టేబుల్ నారాయణ కుమారుడిని ఓదారుస్తున్న ఎస్పీ కరుణాకర్

## గుండెపోటులో ఇంటెలిజెన్స్ హెడ్‌కానిస్టేబుల్ మృతి

**జహీరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** జహీరాబాద్ డివిజన్ ఇంటెలిజెన్స్ విభాగంలో హెడ్‌కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిసున్న నారాయణ న్యాల్‌కల్ మండలంలోని చీకూర్తి గ్రామానికి చెందినవారు. కాగా పట్టణంలోని చిన్నారెడ్డినగరర్‌లో నివాసం ఉంటున్నారు. హెడ్ కానిస్టేబుల్ నారాయణ గురు వారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. గురువారం మున్సిపల్ ఎన్ని కల విధుల్లో పాల్గొని ఇంటికి తిరిగివస్తూ మార్గ మధ్యంలో గుండెపోటు రావడంతో బైక్‌పై నుంచి కిందపడిపోయాడు. బైక్‌పై నుంచి వ్యక్తి కింద పడినట్లు గమనించిన ప్రజలు.. ఆ వ్యక్తి హెడ్‌కానిస్టేబుల్ నారాయణగా గుర్తించి చికిత్స నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా అక్కడ ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన చికిత్స కొరకు బాలాజీ ఆస్పత్రికి తరలించగా అక్కడ వైద్యులు పరిశీలించి అప్పటికే నారాయణ మరణించినట్లు ధ్రువీకరించారు. ఆ విషయం తెలుసుకున్న ఇంటెలిజెన్స్ ఎస్‌పి కరుణాకర్, ఆర్ఐఓ తిరుపతి, జహీరాబాద్ డిఎస్‌పి సైదానాయక్, సిఐ శివలింగం.. మృతుడు నారాయణ నివాసానికి చేరుకుని మృతదేహానికి నివాళులర్పించి కుటుంబసభ్యులను పరామర్శించారు. నారాయణ కుటుంబానికి పోలీసు శాఖ తరఫున అన్ని విధాలా ఆదుకుంటామని ఎస్‌పి హామీ చేశారు.

## మార్చి 2 నుంచి పిఇసెట్-2026 దరఖాస్తుల స్వీకరణ

### ఫిబ్రవరి 25న నోటిఫికేషన్ జారీ.. మే 31 నుంచి జూన్ 3 వరకు .. ఫిజికల్ ఎఫిషియన్సీ పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాత వార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి బిపిఈడీ, ఎంపి ఈడీ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఫిజికల్ ఎడ్యుకేషన (పిఈ) సెట్-2026కి సంబంధించిన దరఖాస్తులను మార్చి 2 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఫిబ్రవరి 25న జారీ చేయనున్నట్టు పిఈ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిఈ సెట్-2026 కమిటీ మొదటి సమావేశం మాసబ్‌ట్యాంక్‌లోని ఉన్నత విద్యా మండలి కార్యాలయంలో జరిగింది. కమిటీ సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, శాతవాహన యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ యు ఉమేష్ కుమార్, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తో పాటు కన్వీనర్ ప్రొఫెసర్ రాజేష్ కుమార్ పాల్గొన్నారు. పిఈ సెట్-2026 పరీక్షను శాతవాహన యూని వర్సిటీ నిర్వహించనుంది. మొదటి కమిటీ సమావేశం అనంతరం పిఈ సెట్-2026 షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 25న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. మార్చి 2 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. మే 5 వరకు అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుంతో మే 20 వరకు స్వీకరించనున్నట్టు కన్వీనర్ తెలిపారు. మే 31 నుంచి జూన్ 3 వరకు అభ్యర్థులకు ఫిజికల్ ఎఫిషియన్సీ అండ్ స్కిల్ టెస్ట్‌లను నిర్వహించనున్నారు.


BEFORE THE DEBTS RECOVERY TRIBUNAL-II, 1st FLOOR, TRIVENI COMPLEX, ABIDS, AT: HYDERABAD

O. A. No. 954 OF 2025

SUMMONS UNDER SUB-SECTION (4) OF SECTION 19 OF THE ACT, READ WITH SUB-RULE (2A) OF RULE 5 OF THE DEBTS RECOVERY TRIBUNAL (PROCEDURE) RULES, 1993.

Between:
Central Bank of India Uppal Branch ....APPLICANT
V/S
M/s. Smart Medias & another ....DEFENDANTS
To,
1. M/s Smart Medias
Prop. concern of Mrs. Pranitha Dodla
Office Address: H. No 3-18-237/238, 2nd Floor, Above Central bank of India, Ramanthapur, Hyderabad-500013
9966464748, 8712345699
And also, at
# Plot No.H8, Opposite Gubba, cold storage, Uppal IDA, Hyderabad-500039
And also, at
Residence Address:
Flat No. 408, H. No 11-25-27, Pochamma Maidan, Bes. Jakotia Mall, Warangal, Telangana 506002
2. Mrs. Pranitha Dodla,
Proprietor of M/s Smart Medias,
Office Address: H. No 3-18-237/238, 2nd Floor, Above Central bank of India, Ramanthapur, Hyderabad- 500013
9966464748, 8712345699
And also, at
# Plot No.H8, Opposite Gubba, cold storage, Uppal IDA, Hyderabad-500039
And also, at
Residence Address:
Flat No. 408, H. No 11-25-27, Pochamma Maidan, Bes. Jakotia Mall, Warangal, Telangana 506002

SUMMONS BY PAPER PUBLICATION FOR SHOWING CAUSE ASTO WHY THE RELIEF PRAYED SHOULD NOT BE GRANTED

Whereas, OA No.954 of 2025 was listed before Hon'ble, Debts Recovery Tribunal-II.

Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.60,24,075.1/- (Rupees Sixty Lakhs Twenty-Four Thousand Seventy-Five and One paisa only).

In accordance with sub section (4) of section 19 the Act, you, the Defendants are directed as under:-

1. To show cause within 30 days of the service of summons as to why relief prayed for should not be granted.
2. To disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application.
3. You are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application pending hearing and disposal of the original application for attachment of properties.
4. You shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and/or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without prior approval of the tribunal.
5. You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.

You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Hon'ble Debts Recovery Tribunal-II on 12-03-2026 at 10.30 AM failing which the application shall be heard and decided in your absence.

Given under my hand and seal of this tribunal on this the 29th day of January, 2026.

BY ORDER OF THE TRIBUNAL
REGISTRAR
DEBTS RECOVERY TRIBUNAL-II, HYDERABAD.

BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-II,
At: Triveni Complex, Firstfloor, Abids, Hyderabad

O.A.NO. 973 OF 2025

BETWEEN:
PEGASUS ASSETS RECONSTRUCTION PRIVATE LIMITED, Acting in its Capacity of Trustee of Pegasus Group 39 Trust 1, Having its Corporate Office at 55-56, 5th Floor, Free Press House, Nariman Point, Mumbai-400021.
And one of its Representative Office at: Regus Business Centre at 1-10-39 to 44, Level -4, Gumidelli Towers, Begumpet, Hyderabad-500016. Represented by its Authorized Signatory, MAHESH KUMAR, S/o Jayanna, Aged 44 years, Occ: Senior Manager of Applicant. ... APPLICANT
AND
1. VRC SHORELINE ENTERPRISES PVT LTD, Having its Office at H.No.8-2-268/1/A/8, Aurora Colony, Venture-2, Road No.3, Banjara Hills, Hyderabad-500034. Represented by its Directors K CHARAN TEJ, K VIMALA DEVI, N MERU DEVI
2. KANNEGANTI CHARAN TEJ, S/o K Rama Krishna, Aged about 37 Years, Occ: Business, R/o. Flat No.306, 3rd Floor, Mount Meru Apartments, H.No.8-2-393/B/306, Road No.5, Banjara Hills, Hyderabad-500034.
3. VIMALA DEVI KANNEGANTI, W/o K Rama Krishna, Aged about 59 Years, Occ: Business, R/o. Flat No.306, 3rd Floor, Mount Meru Apartments, H.No.8-2-393/B/306, Road No.5, Banjara Hills, Hyderabad-500034.
4. MERU DEVI NUTHALAPATI, W/o N Veera Prakasa Rao, Aged about 68 Years, Occ: Business, D.No.3-14-11, B-1, Sri Mansions, Pattabhipuram, Guntur- 522006.
... DEFENDANTS
To,
1. VRC SHORELINE ENTERPRISES PVT LTD, Having its Office at H.No.8-2-268/1/A/8, Aurora Colony, Venture-2, Road No.3, Banjara Hills, Hyderabad-500034. Represented by its Directors K CHARAN TEJ, K VIMALA DEVI, N MERU DEVI
2. KANNEGANTI CHARAN TEJ, S/o K Rama Krishna, Aged about 37 Years, Occ: Business, R/o. Flat No.306, 3rd Floor, Mount Meru Apartments, H.No.8-2-393/B/306, Road No.5, Banjara Hills, Hyderabad-500034.
3. VIMALA DEVI KANNEGANTI, W/o K Rama Krishna, Aged about 59 Years, Occ: Business, R/o. Flat No.306, 3rd Floor, Mount Meru Apartments, H.No.8-2-393/B/306, Road No.5, Banjara Hills, Hyderabad-500034.
4. MERU DEVI NUTHALAPATI, W/o N Veera Prakasa Rao, Aged about 68 Years, Occ: Business, D.No.3-14-11, B-1, Sri Mansions, Pattabhipuram, Guntur- 522006.

NOTICE

Please take notice that the Applicant had filed the above O.A seeking to direct the Defendants jointly and severally liableto pay an amount of Rs.6,37,36,750.54/- towards Loan Account Nos.809000752272& 809000752591and others reliefs sought therein. The Hon'ble Debt Recovery Tribunal-II posted the above O.A on 04.03.2026 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Debt Recovery Tribunal-II on 04.03.2026 at 10:30 a.m. either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
Hence, this NOTICE.

[BY ORDER OF THE HON'BLE DEBT RECOVERY TRIBUNAL-II]
VEERA SHIVA KUMAR
ADVOCATE
Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013. Mob No: 9154450333

> అపకారం ఆత్మను పతనం చేయడమే కాక అనామకునిగా చేయడానికి ముఖ్య కారణమౌతుంది.
>
> -సిసిరో

# 'సమ భావన' సామరస్యమేనా?

విశ్వవిద్యాలయాల్లో సమానత్వాన్ని ప్రోత్సహించడానికి అన్ని విద్యాసంస్థలు 'ఈక్విటీ' కమిటీలను ఏర్పాటు చేయడం తప్పనిసరి చేస్తూ యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సరికొత్త నిబంధన ఇప్పుడు అత్యున్నత న్యాయస్థానం జోక్యం కోరుతోంది. ఈ నిబంధనలకు లోబడి కమిటీలు ఏర్పడతే కుల వివక్ష రూపు మాపడం తేలిక అని యుజిసి భావించింది. ఆ నేపథ్యంలోనే సర్వసమ్మతంగా ఉంటుందని ఎలాంటి విద్యార్థి భాగస్వామ్య సమావేశాలు లేకుండా ప్రకటించేశారు. కానీ విద్యార్థి సంఘాలు సుప్రీంకోర్టు కెక్కాయి. ఈ నిబంధనలను సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌పై తాత్కాలిక స్టే మంజూరైంది. ఈ సందర్భంగా న్యాయస్థానం చేసిన వ్యాఖ్యలు ఆలోచించదగినవే. వ్యాఖ్యలు తీర్పులుగా రాకపోయిన ఈఅంశంలో ఉన్న లోతుపాతుల్ని చర్చించేందుకు మార్గదర్శకాలు అవుతాయి. యుజిసి మార్గదర్శకాలు అస్పష్టంగా ఉన్నందున వీటిని దుర్వినియోగం చేసేందుకే ఎక్కువ అవకాశం ఉందన్న ధోరణిలో ఉందనే న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. విద్యాసంస్థల్లో స్వేచ్ఛాయుత సమానత్వం, సమ్మిళిత వాతావరణాన్ని ప్రతిబింబించే పరిస్థితులు ఉండాలని ధర్మాసనం భావిస్తోంది. రోహిత్ వేముల కేసులో సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఇన్నాళ్లకు యుజిసి నిబంధనలు 2012 స్థానంలో కొత్త నిబంధనలు అమల్లోకి తెచ్చింది. కొత్త నిబంధనలలో కులవివక్ష నిర్వచనాన్ని సరైన విధానంలో భాష్యం చెప్పలేదని కొన్ని వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఈ అంశంలో ఒబిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులు, అధ్యాపక సిబ్బందికే పరిమితం చేయడంలో అభ్యంతరాలు వెల్లువెత్తాయి. కొన్ని వర్గాలను యుజిసి మినహాయించడం సరైన విధానం కాదని కోర్టులో పిటిషనర్ వాదిస్తున్నారు. 'ఉన్నత విద్యాసంస్థల్లో సమభావన' అన్న నినాదం బాగానే ఉంది. కానీ ఎక్కడో ఏదో తేడా ఉందని పలు వర్గాలు అభ్యంతరాలు నడమ ఇప్పుడు ఏదో ఓ రూపంలో సుప్రీంకోర్టుకు చేరతాయి. అప్పుడే ఆ నిర్ణయంలోని లోపాలు తేటతెల్లమవుతాయి. దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల సాధారణ ప్రవర్తనను కూడా స్థానిక సంప్రదాయాలను సాటి విద్యార్థులకు అవగాహనలేక 'టీజింగ్'కు గురవుతున్నారన్న వార్తలు వింటూనే ఉన్నాం. యుజిసి కొత్త నిబంధనలో ర్యాగింగ్ అంశాన్ని చేర్చకపోవడమూ విమర్శకు గురైంది. ఈ కారణాల చేతనే సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయమాల్యా బాగ్చీ ధర్మాసనం 'ఉన్నత విద్యాసంస్థల్లో సమానత్వ ప్రోత్సాహక కమిటీ ఏర్పాటు నిబంధనలు 2026'ను నిలిపివేసింది. అంతవరకు పాత నిబంధనలే అమల్లో ఉంటాయి. జనరల్ కేటగిరీ విద్యార్థులకు ఫిర్యాదు చేసే హక్కులేకపోవడం వల్లనే అత్యధిక విద్యార్థులు తమకు కష్టం కలిగితే దిక్కెవరు? అన్న చందాన ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రాంతీయతత్వంతో ర్యాగింగ్ సమస్యలు తలెత్తుతున్న అంశాలు బయటికి వస్తున్నా వాటిని పరిష్కరించే యోచన యుజిసి నిబంధనల్లో కనబడటం లేదని జస్టిస్ జోయ్ మాల్యా బాగ్చి అభిప్రాయపడ్డారు. 2019లో రోహిత్ వేముల, పాయల్ తడ్వి మాతృమూర్తులు దాఖలు చేసిన 'పిల్'సందర్భంగా ఎన్నో అంశాలకు మార్గదర్శకాలను రూపొందించారు. వాటిని మార్చడంలో కుల వివక్షను పూర్తిగా నిర్మూలించాలన్న రాజ్యాంగ లక్ష్యంతోనే కొత్తనిబంధన రూపుదిద్దుకొంది. ఈ విషయంలో సుప్రీం ధర్మాసనం జోక్యం చేసుకోవడంపై భారతీయ జనతా పార్టీ, బిఎస్‌పి, టిఎంసి, ఎస్పీ పార్టీ నేతలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి అంశాలపై విస్తృత చర్చలు జరగాల్సి ఉంది. కుల వివక్షలేని, కుల రహిత సమాజ సాధన కోసం స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్లయినా సరైన దిశగా ఆలోచించలేకపోతున్నారు అనే భావన కలుగుతోందన్న ధర్మాసనం అభిప్రాయం కరెక్టే. కులాంతర వివాహాలు, సర్వమత ప్రార్థనలు, పరమత సహనం వెల్లివిరుస్తున్న సందర్భాలు రానురాను గోచరిస్తూనేఉన్నాయి. అయినా 'సమ భావన' నిబంధనలో సమాజాన్ని చీల్చే ఆలోచనలెందుకు వస్తున్నాయో అర్థంకాదు. సమాజం మారుతున్నప్పుడు నిర్ణయాలు కూడా ఆ దిశగానేఉండాలి. ప్రఖ్యాత న్యాయ కోవిదులు, సామాజిక స్థితిగతులపై సమగ్ర అవగాహన ఉన్న నిపుణులు, ఇలా ఇద్దరు, ముగ్గురుతో కమిటీ ఏర్పాటు అత్యంత అవశ్యకం. సమాజం ఎలా ప్రగతి సాధించాలి? దాని కోసం విద్యాసంస్థల్లో నిబంధనలు తమ భవిష్యత్ జీవితంలో ఎలా ఉపయోగపడతాయి. వాటి పర్యవసానాలు ఎలా ఉంటాయి అనే అన్ని అంశాలను వారు లోతుగా అధ్యయనం చేయాల్సి ఉంటుందని ప్రధాన న్యాయమూర్తి సూచించారు. యూనివర్సిటీల్లో 'వివక్ష' అనగానే కులానికి అంటగట్టే ఏ విధమైన భాష్యాన్నైనా సరిచేయాలని ఆ విధమైన ప్రస్తావన తప్పనిసరిగా ఉండాలని విద్యార్థిలోకంకోరుతోంది. యుజిసి నిబంధనతో విద్యార్థిలోకంలో అలజడి మొదలైంది. కొన్ని సందర్భాల్లో అలజడి, మరికొన్ని అంశాల్లో ఆవేదన, ఇంకొన్ని ఉదంతాల్లో క్రమశిక్షణ వంటిఅన్ని అంశాలూ విద్యార్థుల్లో ఉండేవే. కానీ ఒక్కసారిగా యుజిసి ఆలోచనలు నిరసనలకు దారితీయకుండా ముందే జాగ్రత్తలు తీసుకోవాల్సిన బాధ్యత వర్సిటీల్లో ఉంది. విద్యార్థులకు కులాల వారీ హాస్టళ్ల ఏర్పాటును సుప్రీంకోర్టు వ్యతిరేకిస్తోంది. ఇన్నాళ్లూ ఒకే హాస్టల్‌లో కలిసి మెలిసి ఉండే వారిలో కులవైషమ్యాలు తలెత్తుతాయని ధర్మాసనం కూడాఆవేదన వ్యక్తం చేయడం విశేషం. 'ఐక్యభారత్' భావనను విద్యాయాల్లో తీసుకొచ్చే దిశగా నిపుణుల నివేదిక ఉండాలని ప్రజలు కోరుతున్నారు. 'సమభావన'కు అసలు సిసలైన నిర్వచనాన్నివ్వగల పరిస్థితి ఇప్పుడు ధర్మాసనం దృష్టిలోపడడం మంచిదే అయింది.

> అధికారం నిలుపుకోలేనివారు వేరొకరిపై అధికారం చూపడం భావ్యం కాదు.



ఆస్కార్‌వైల్డ్

> విజయం మేధావిని వినయవంతుణ్ని చేస్తుంది. సామాన్యుడిని ఆశ్చర్య పరుస్తుంది. అవివేకిని అహంభావిగా మారుస్తుంది.



స్వామి వివేకానంద

## ప్రజావాక్కు



### మానవత్వాన్ని చూపుదాం

గూడు లేని అభాగ్యులు ఫుట్‌పాత్‌లపై ఆకలి, చలి, నిరాశలతో ప్రతిరోజూ పోరాడుతూ జీవితాన్ని గడుపుతున్నారు. వారికి అన్నం పెట్టేందుకు కొందరు దాతలు ముందుకు వచ్చిమానవత్వాన్ని చాటుతున్నా, అది సరిపోవడంలేదు. సమాజంలోనిప్రతిఒక్కరం మనవంతుబాధ్యతను గుర్తించి చిన్న సహాయమైనా చేయూతనివ్వాలి. ఒక్కపూట అన్నం, ఒక మాట ధైర్యం, కొంచెం సానుభూతి కూడా వారి జీవితాల్లో ఆశనునింపగలదు. మనకు మిగిలిపోయే ఆహారాన్ని వృథా చేయకుండా అవసరమైన వారికి పంచితే, వారి కళ్లలో చిరునవ్వు వెలుగుతుంది. మనందరం కలిసిముందుకు వస్తే, గూడు లేని వారి బాధను కొంతైనా తగ్గించి, మానవత్వంతో నిండిన సమాజాన్ని నిర్మించగలుగుతాం.

- నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### రోడ్డు ప్రమాదాలను అరికట్టాలి

తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు ప్రయాణికుల రక్షణకై చొరవ తీసుకుని ప్రభుత్వ, ప్రైవేటు వాహనాలను నిరంతరము పర్యవేక్షిస్తూ నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న వాహనాలపై చర్యలుతీసుకుని ఫిట్నెస్ లేనివాహనాలు రోడ్లపైకి రాకుండా చూడాలి. ఈమధ్యరోడ్డుప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. ప్రభుత్వాలు రోడ్డుప్రమాదాలు పునరావృతం కాకుండా అధికారులు అప్రమత్తమైఎప్పటికప్పుడు తనిఖీలు చేపటాలి. ట్రాఫిక్ నియమ నిబంధనలను అతిక్రమిస్తున్న ప్రైవేటు ట్రావెల్స్ యాజమాన్యలను కఠినంగా శిక్షించాలి. ప్రభుత్వాలు సురక్షిత రవాణాకై రోడ్ల మరమ్మత్తులు చేపడుతూ రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి.

- కె.నాగరాజు, నల్గొండజిల్లా

### టీచింగ్ సిబ్బంది అవసరం

తెలంగాణ రాష్ట్రంలోఉన్న కరీంనగర్‌జిల్లాలో ఉన్న ఎస్సీ సైనిక్‌స్కూల్, వరంగల్ జిల్లాలోఉన్న ఎస్టిసైనిక్ స్కూల్‌లో విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఎక్కువ సిబ్బంది ఉండాలి. అన్ని టీచింగ్ సబ్జెక్టులతోపాటుగా జనరల్ నాలెడ్జి, కరెంట్‌అఫైర్స్, పోటీ పరీక్షలుఆర్థిక సామాజిక విషయాలపై అవగాహనకల్పించడానికి మిగులుటీచింగ్ సిబ్బందిని ఉపయోగించాలి. క్రీడలకు ఫిజికల్ డైరెక్టర్, టీచింగ్ కోసం తప్పనిసరిగా టీచింగ్ సిబ్బంది ఉండే విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

-రాపాక రవీందర్, జనగాం

### స్టార్టప్ వ్యవస్థకు కొత్త దిశ

ప్రభుత్వ ప్రధాన పారిశ్రామికోత్పత్తి ప్రోత్సాహక కార్యక్రమం పదేళ్ల మైలురాయిని చేరుకున్న ఈసమయంలో, భారతదేశంలోని నూతన వ్యాపార వ్యవస్థను తిరిగి పరిశీలించాల్సిన అవసరం స్పష్టంగా కనిపిస్తోంది. 2016లో కొన్ని వందల నూతన సంస్థలతో మొదలైన ఈ ప్రయాణం, నేడు లక్షల సంఖ్యలో నూతన వ్యాపార యత్నాలకు విస్తరించింది. ఈవ్యవస్థ కోట్లాది ఉపాధి అవకాశాలను సృష్టించి, ప్రపంచంలో అగ్రగణ్య స్థానాన్ని సంపాదించింది. ఇది గర్వకారణమే అయినా, ఈ విజయంతోనే తృప్తిపడి నిలిచిపోవడం భవిష్యత్తుకు హానికరమవుతుంది. ఇప్పటివరకుభారత నూతనవ్యాపారాలఎదుగుదలప్రధానంగా ప్రజల దైనందినఅవసరాలకు సంబంధించినసేవలపైనే ఆధారపడింది.

-సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

### ఉపాధి హామీ స్ఫూర్తి పోకూడదు

సామ్రాజ్యవాద విధానం అవలంబించే నేటి ప్రపంచంలో చుక్కానిలా తీసుకొచ్చిన ఉపాధి హామీ స్ఫూర్తి పోకూడదు అంటే తెలంగాణ లాంటి రాష్ట్రాలు డ్యూరబుల్ అస్సెట్స్ మీద దృష్టి పెట్టాలి. పండ్ల తోటలు మీద దృష్టిపెట్టాలి. తెలంగాణలో పండ్ల తోటల వృద్ధి, కురగాయాల తోటలు అభివృద్ధి చేయాలి. అప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యంఅవుతుంది. ఏలక్ష్యం తొని అయితే ఉపాధిహామీ ప్రవేశ పెట్టబడిందో ఆ లక్ష్యంచేరాలి. ఇప్పుడు రాష్ట్రాలు చేయాల్సింది ఏమిటి సంక్షేమం పేరుతో అప్పు లు తెచ్చి పప్పు బెల్లంలాగా పంచకుండా 40 శాతం నిధులు కేటాయించి పలవంతం అయినఉపాధి హామీ తెలంగాణలో సాధ్యం అని చూపాలి. ఇలా చేయడం వల్ల రైతులు లేదా కూలీల జీవన ప్రమాణ స్థాయిలు పెంచవచ్చు.

-భారత అవినాష్, జనగామ

### పెరుగుతున్న వాయు కాలుష్యం

దేశంలో మహా నగరాలు వాయు కాలుష్య కోరల్లో చిక్కుకుని ఉన్నాయి. దేశరాజధాని అందులో ప్రధానంగా ఉంది. పౌరులు తమ సొంత జీవన ప్రదేశాలను విడిచి వెళ్లలేరు. నివారణ చర్యలు కాగితాలమీదే ఉన్నంత కాలం వ్యక్తుల బాధ్యత ,ఇంగితం ఉండదు. ప్రకృతి రక్షణ, అవసరాల నియంత్రణ మరచిపోతే తెలియకుండానే హానికర వాయువులు ప్రవేశించి వింత వ్యాధులు ప్రబలి, వైద్యానికి నోచుకొని దుస్తితి వస్తుంది. ఇది ఏ రీతిలో మనిషికి గొప్పతనం. అభివృద్ధి చేసే దిశలో ఏ రంగమైన దాని ప్రతికూలతలు సమాంతరంగా చూడాల్సిందే.

-బి. మేఘనాదం, విశాఖపట్నం

మన వి | ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

# గాంధీయిజమా! బ్రాందీయిజమా?

**దశలవారీగా తగ్గిస్తామని వేదికలెక్కి ఎన్నో ఉపన్యాసాలు ఇచ్చిన కొందరు నేతలు దశల వారీగా విస్తరింప చేస్తున్నారు. తెలుగు రాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి కానీ మద్యం దొరకని గ్రామాలు లేవనే చెప్పొచ్చు. ఇప్పటికైనా గాంధీ వారసులమని చెప్పుకొనే నేతలు ఆలోచించాలి. అవినీతిలో కూరుకు పోయి నిస్తేజంగా ఉన్న ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేయాలి. సంకుత ప్రయోజనాలు విడనాడి విశాల ధృకథ్పంతో ప్రధానంగా జాతి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అడుగులు వేయాలి. అప్పుడే మహాత్ముడ్ని మరిచిపోలేదంటూ యేటా తామెంతో ఘనంగా నిర్వహిస్తున్న గాంధీ జయంతి, వర్ధంతులకు ఒక అర్థం ఉంటుంది**

దామెర్ల సాయిబాబ

జనవరి ముప్పై సోదరా జాతికి ముప్పైనాదిరా, కరంచంద్ నేడుండినా ఈ నిషా బంద్ కాకుండేనా అంటూ ఎంతో ఆవేదనతో అన్నాడో కవి. వాస్తవానికి మద్యపాన నిషేధం అన్నది మహాత్ముడు భారత ప్రజలకు అందించిన అమృత సందేశం. ఆనాడు కాంగ్రెస్ పార్టీయేకాదు స్వాతంత్రోద్యమంలో పాల్గొన్న ప్రజాస్వామ్యవాదులెందరో మద్యపానాన్ని ఈ దేశం నుంచి పారద్రోలాలని నినదించారు. రాజకీయాలకు అతీతంగా మహాత్ముడ్ని అందరూ గౌరవించేవారే, ఆదరించేవారే, ఆరాధించేవారే. ఆయన జయంతులు, వర్ధంతులు క్రమం తప్పకుండా చేసుకుంటూనే ఉన్నాం. ఆయన ఇచ్చిన సందేశాలను పదేపదే వల్లిస్తూనే ఉంటాం. నిన్న శుక్రవారం గాంధీ వర్ధంతి దేశవ్యాప్తంగా ఎంతో ఘనంగా నిర్వహించుకున్నాం. ఆయనకు ప్రధానమంత్రి నరేంద్రమోడీతోసహా పలు రాష్ట్రాల ముఖ్య మంత్రులు, మంత్రులు, నాయకులు పార్టీలకు అతీతంగా అందరూ శ్రద్ధాభక్తులతో నివాళులు అర్పించారు. ఆయన సిద్ధాంతాలను, ఆయన చేసిన ప్రసంగాలను జాతికి ఇచ్చిన సందేశాలను మరీ మరీ గుర్తు చేసుకుంటూనే ఉన్నాం. కానీ ఆయన నినదించిన మద్యపాన నిషేధాన్ని మాత్రం పట్టించుకోకపోగా కేవలం ఆదాయం కోసం మద్యం సేవించండి అంటూ పాలకులే ప్రోత్సహించ డం అత్యంత దురదృష్టకరం. మద్యనిషేధంపై ప్రజలను కూడబెట్టి ఉద్యమం చేసినవారే అధికారంలోకి రాగానే ఏరు దాటాకా తెప్పతగలేసినట్లు వ్యవహరిస్తున్నా రు. మద్యం అనేది ప్రభుత్వాలకు ప్రధానఆదాయాల్లో ఒకటిగా మారింది. ఈ పరిస్థితుల్లో మద్యనిషేధం విధించడం అన్నది సాధ్యం కాదని కొందరి ఆర్థిక నిపుణుల వాదన నిజమే కావచ్చు. ఆదాయం కోసం ప్రజలఆరోగ్యాన్ని పణంగా పెట్టడం ఎంత వరకు సమంజసమో ఆలోచించాలి. మద్యం వల్ల జరుగుతున్న కష్టనష్టాలను పరిశీలిస్తే ముఖ్యంగా క్షేత్రస్థాయిలో జరుగు తున్న విషయాలను మనసుపెట్టి చూస్తే ఎంతటి హృదయ విదారక పరిస్థితుల్లో కొట్టుమిట్టాడుతున్నారో తెలుస్తుంది. అధికశాతం నేరాలు మద్యం మత్తులోనే జరుగుతున్నాయి. మానవ సంబంధాలు, మమతానురాగాలను కూడా మద్యం తుంచివేస్తున్నది. మొన్న ఆ మధ్య ఆంధ్రప్రదేశ్‌లో ఓ కన్న తండ్రి ఇద్దరు కుమారులనుఅత్యంత పాశవికంగా గొంతుకోసి చంపాడు. మద్యంమత్తులో భర్త పెట్టే బాధలు భరించ లేక ఇల్లాలు పుట్టింటికి వెళ్లిపోతే మైకంలో భార్యపై కసితీర్చుకునేందుకు సొంత కొడుకులనే గొంతుకోసి మట్టుపెట్టాడు. మద్యం తాగేందుకు డబ్బులు అడిగితే ఇవ్వని తల్లినే ఏకంగా కొట్టి చంపిన కొడుకులున్నారు. ఇలాంటి సంఘట నలు ఇటీవల కాలంలో తరచుగా జరుగుతున్నాయి. మరొక కిరాతకుడు మద్యం అలవాటు విడిచిపెట్టమని కాళ్లావేళ్లా పడిన భార్యను చంపి మూటకట్టి పడేశాడు. వారి ఏకైక కుమార్తె అనాధగా మారిపోయింది. మద్యం మత్తులో కూతురుపై అఘాయిత్యాలకు పాల్పడిన తండ్రులు జైళ్లలో మగ్గుతున్నారు. మద్యం రక్కసికి వేలాది కుటుంబాలు చిధ్రమైపోతున్నాయి. ఇక నేరాల సంఖ్య విపరీతంగా పెరిగిపోతున్నది. మహిళలపై అత్యాచారాలకు, హత్యలకు అంతేలేకుండా పోతున్నది. అధికశాతం నేరాల్లో నిందితులు మద్యంమత్తులో ఉన్నవారే. అంతెందుకుప్రపంచ వ్యాప్తంగా సంచలనం సృష్టించిన దేశరాజధాని ఢిల్లీలో జరిగిన నిర్భయ కేసులో దోషులందరూ పూర్తిమత్తులో ఉన్న వారే. చాలా ప్రమాదాలకు మూలకారణం ఈ మద్యంమత్తే అని చెప్పొచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కొంతకాలం పూర్తి నిషేధం అమలు చేసిన సమయంలో నేరాలతోపాటు ప్రమాదాలు కూడా తగ్గినట్లు అధికారిక రికార్డులే వెల్లడిస్తున్నాయి. యేటాదాదాపుపదిహేడు, పద్దెనిమిది వేల మందికిపైగా ఈ

## ఒక్క మాట

ప్రమాదాల్లో మరణిస్తున్నారు. మరో యాభై, అరవైవేలమంది క్షతగాత్రులవుతున్నారు. ఇలా క్షతగాత్రులైనవారిలో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారమై, మంచానికే పరిమితమై జీవచ్ఛ వంలా జీవనం సాగిస్తున్నారు. ఆ విషయం అలాఉంచితే. మద్యంవల్ల మామూలువ్యాధులేకాదు ఊపిరితిత్తులు, కేన్సర్‌లాంటి ప్రాణాంతక వ్యాధులతో కోట్లాది మంది అల్లాడిపోతున్నారు. మద్యం అనేది ఇప్పటికిప్పుడు వచ్చింది కాదు. దీనికి సుదీర్ఘ చరిత్రఉంది. మద్యానికి బానిసలై అనారోగ్యంపాలై కుటుంబాలకు కుటుంబాలే రోడ్డున పడు తుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు స్వతంత్ర భారతావని నుంచిమద్యాన్ని తరమికొట్టాలని పిలుపునిచ్చారు. మహాత్ముడు కలలకు అనుగుణంగాస్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి అప్పటి మద్రాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఆనాడే దీనిని విజయవంతంగా అమలుచేశారు. మద్యపానం వల్ల కలిగే కష్టనష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ, మరొకపక్క అక్రమంగా మద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటి ప్రభుత్వం ఎంతోసమర్థవంతంగా వ్యవహరించింది. ఎక్కడో రహస్యంగా మద్యం సేవించాలనుకున్నా, తాగి పదిమందిలోకి రావాలనుకున్నా భయపడేవారు. తాగుబోతులంటే ప్రజల్లోఒకరకమైన హేయభావం ఉండేది. వారిని సామాజికంగా బహిష్కరించే స్థాయికి ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆనాటి పాలకులుకొంత వరకు విజయం సాధించారు. తాగుబోతు యువకుల పెళ్లిళ్లు కావడంకూడా కష్టతరమయ్యే పరిస్థితులు ఏర్పడ్డాయి. మద్యం రక్కసి రాష్ట్రాన్ని వదలిపెట్టక తప్పదనే పరిస్థితులు నెలకొన్నాయి. 1960ప్రాంతంలో రాజకీయ జోక్యంపెరగడంతో నిషేధాన్ని అమలుచేయడం కష్టతరంగా పరిణమించింది. సారాతయారీ దారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవడం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆదాయంకోల్పోతుందని దానిని ఎత్తివేయాలనే వాదనను లేవనెత్తారు. అప్పటికే తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం, అక్కడఆదాయం ఆనాటికి దాదాపు రూ.యాభైకోట్లు ఉండడంతో ఒకే రాష్ట్రంలో ఒక దగ్గర నిషేధం, మరొకదగ్గర నిషేధం లేకపోవడం వంటి కారణాలు తర్జనభర్జనల అనంతరం 1969 ప్రాంతంలో నిషేధానికి స్వస్తి పలికారు. దీంతో ఆదాయం ఆనాడే వంద కోట్లపైకి చేరుకున్నది. అదిఇప్పుడు రెండు తెలుగురాష్ట్రాలలో అరవై, డెబ్బైవేల కోట్లకుపెరిగింది. ప్రభుత్వాలకు ప్రధాన ఆదాయంగా మారిపోయింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైపోయింది. నియోజక వర్గంలోఎన్ని మంచి పనులు చేసినా, ఎంతడబ్బు వెదజల్లినా మద్యం పంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రాజకీయాన్ని శాసించేస్థాయికి మద్యం ఎదిగిపోయింది. 1990ప్రాంతంలో ప్రధానంగా మహిళలు, మరికొందరు ప్రజాస్వామ్యవాదులు మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఉద్యమ తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి కీ.శే. విజయభాస్కర్ రెడ్డి 1994 ఏప్రిల్ ఒకటిన సారాను నిషేధించి పాక్షికంగా మద్యనిషేధా న్ని విధించారు. కానీ అప్పటికే ఆరువందల కోట్ల రూపాయల వరకు రాష్ట్ర ఆదాయం కోల్పోతుందని కొందరు అధికారులు గగ్గోలు పెట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ అధికార పీఠాన్ని అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగు దేశం నేత ఎన్టీరామారావు పాక్షిక నిషేధంతో ఆశించినఫలితాలు రావని, సంపూర్ణ మద్యనిషేధమే సరైన మార్గమని పిలుపునిచ్చారు. అప్పటికే ఉద్యమిస్తున్న స్వచ్ఛసంస్థలు కొన్ని ఆయనతో గొంతుకలిపాయి. ఆఎన్నికల్లో ఈ నినాదం తెలుగుదేశం పార్టీకి ఎంతో ఉపయోగపడింది. ముఖ్యంగా మహిళలు నమ్మి తెలుగుదేశాన్ని అఖండ మెజారిటీతో గెలిపించారు. వేలాది మంది ప్రజలు పార్టీ కార్యకర్తలు, అధికారులు, అభిమానుల సమక్షంలో హైదరాబాద్ లాల్‌బహుదూర్ స్టేడియంలో ఎన్టీ రామారావు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం సంపూర్ణ మద్యనిషేధం ప్రకటిస్తూ ఫైలుపై తొలిసంతకం చేశారు. ఆతర్వాత కొద్దికాలానికి అదే ప్రభుత్వంమద్యం అమ్మకాలకు తెరలేపింది. దశలవారీగా తగ్గిస్తామని వేదికలెక్కి ఎన్నో ఉప న్యాసాలు ఇచ్చిన కొందరు నేతలు దశలవారీగా విస్తరింప చేస్తున్నారు. తెలుగురాష్ట్రాల్లో మంచినీరు దొరకని గ్రామాలు ఎన్నో ఉన్నాయి కానీ మద్యం దొరకని గ్రామాలు లేవనే చెప్పొచ్చు. ఇప్పటికైనా గాంధీ వారసులమని చెప్పుకొనే నేతలు ఆలోచించాలి. అవినీతిలో కూరుకుపోయి నిస్తేజంగా ఉన్న ఎక్సైజ్ శాఖను ప్రక్షాళన చేయాలి. సంకుత ప్రయోజ నాలు విడనాడి విశాలధృకథ్పంతో ప్రధానంగా జాతి భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకొని అడుగులు వేయాలి. అప్పుడే మహాత్ముడ్ని మరిచిపోలేదంటూ యేటా తామెంతో ఘనంగా నిర్వహిస్తున్న గాంధీ జయంతి, వర్ధంతులకు ఒక అర్థం ఉంటుంది. ●

# భద్రత ముసుగులో నిఘా సామ్రాజ్యం

తిప్పర్తి శ్రీనివాస్

సాంకేతిక పరిజ్ఞానం విస్తరిస్తున్న కొద్దీ మన జీవితం మరింత సౌకర్యవంతమవుతోంది. ఒక క్లిక్‌తో సమాచారం, ఒక యాప్‌తో సేవలు, ఒక కెమెరాతో భద్రత ఇవి ఆధునిక సమాజానికి గుర్తులు. కానీ ఈ సౌకర్యాల వెనుక దాగి ఉన్న మరో వాస్తవం ఏమిటంటే, వ్యక్తిగత గోప్యత క్రమంగా కనుమరుగవుతూ ఉండటం. 'భద్రత' అనే పదాన్ని ముందు పెట్టి, నిఘా వ్యవస్థలను విస్తరించడం నిజంగా ప్రజల రక్షణ కోసమా? లేక పౌరుల వ్యక్తిగత స్వేచ్ఛపై దాడేనా? అనే ప్రశ్న నేడు ప్రతి ఆలోచన గల పౌరుడిని కలవరపెడుతోంది. ఒకప్పుడు నిఘా అనేది నేరస్తులపై మాత్రమే ఉండేది. నేడు పరిస్థితి మారిపోయింది. సీసీటీవీ కెమెరాలు, మొబైల్ ఫోన్ ట్రాకింగ్, బయోమెట్రిక్ డేటా, సోషల్ మీడియా పర్యవేక్షణ ఇవన్నీ సామాన్య ప్రజల జీవితాల్లో భాగమయ్యాయి. మనం రోడ్డుపై నడిచినా, బస్సులో ప్రయాణించినా, కార్యాలయంలో పని చేసినా, చివరకు మన ఇంట్లో ఉన్నా కూడా ఎవరో ఒకరు గమనిస్తున్నారనే భావన కలుగుతోంది. ఇది భద్రతకు సంకేతమా, లేక స్వేచ్ఛకు సంకెళ్లో? ప్రభుత్వాలు నిఘా వ్యవస్థలను సమర్థించడానికి ప్రధానంగా చూపే కారణం 'జాతీయ భద్రత'. ఉగ్రవాదం, నేరాలు, సామాజిక అశాంతిని నివారించడానికి నిఘా అవసరమని వాదిస్తాయి. నిజమే, కొన్ని సందర్భాల్లో నిఘా వల్ల నేరాలు వెలుగులోకి వచ్చాయి, దోషులు పట్టుబడ్డారు. కానీ ఈ నిఘా పరిమితులు ఎక్కడ ముగుస్తాయి? ఎవరి అనుమతితో, ఎవరి పర్యవేక్షణలో ఈ డేటా సేకరణ జరుగుతోంది? అన్న ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు చాలాసార్లు కనిపించవు. వ్యక్తిగత గోప్యత అనేది మానవ హక్కులలో ఒక ముఖ్యమైన హక్కు. ఒక వ్యక్తి ఏమి మాట్లాడాలి, ఎవరితో మాట్లాడాలి, ఎక్కడికి



వెళ్లాలి, ఏ ఆలోచనలను వ్యక్తపరచాలి ఇవి అతని స్వేచ్ఛకు సంబంధించిన అంశాలు. కానీ నిఘా విస్తరించిన కొద్దీ, ప్రజలు తమ మాటలు, చర్యలపై స్వయంగా నియంత్రణ విధించుకుంటున్నారు. ఎవరైనా వింటున్నారేమో, ఎక్కడైనా రికార్డ్ అవుతుందేమో అనే భయం సమాజంలో నెమ్మదిగా చొచ్చుకుపోతోంది. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకర సంకేతం. డిజిటల్ యుగంలో డేటా అనేది కొత్త సంపదగా మారింది. మన వేలిముద్రలు, కంటి రెటీనా వివరాలు, ఫోన్‌కాల్ రికార్డులు, లొకేషన్ డేటా ఇవన్నీ ఎవరి చేతుల్లో ఉంటున్నాయి? ఈ సమాచారాన్ని భద్రంగా ఉంచుతున్నారా? లేక వాణిజ్య ప్రయోజనాల కోసం లేదా రాజకీయ అవసరాలకోసం దుర్వినియోగం చేస్తున్నారా? అనే అనుమానాలు సహజంగా తలెత్తుతున్నాయి. ఒకసారి డేటా లీక్ అయితే, దాని ప్రభావం వ్యక్తి జీవితాన్ని పూర్తిగా అస్తవ్యస్తం చేయగలదు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాల్లో నిఘాగోప్యతమధ్య సమతుల్యతపై చర్చ జరుగుతోంది. కొన్నిదేశాలు కఠినమైన డేటా రక్షణ చట్టాలను తీసుకొచ్చాయి. పౌరుల అనుమతి లేకుండా వారి వ్యక్తిగత సమాచారాన్ని సేకరించడాన్ని నిషేధించాయి. కానీ ఇంకా చాలా దేశాల్లో స్పష్టమైన చట్టాలు లేకపోవడం వల్ల, అధికారాల దుర్వినియోగానికి అవకాశం ఏర్పడుతోంది. భద్రత అవసరమే. కానీ ఆ భద్రత ప్రజల హక్కులను హరించేస్థాయికిచేరితే, అది రక్షణకాదుఅణచివేత. నిజమైన భద్రతఅంటే ప్రజలు భయపడకుండా జీవించగలగడం, తమ అభిప్రాయాలను స్వేచ్ఛగా వ్యక్తపరచగలగడం. నిఘా వ్యవస్థలు పారదర్శకంగా ఉండాలి, చట్టపరమైన నియంత్రణలో ఉండాలి. ఎవరు, ఎందుకు, ఎంతవరకు నిఘా చేయవచ్చో స్పష్టమైన మార్గదర్శకాలు అవసరం. చివరగా చెప్పాలంటే, భద్రత పేరుతో గోప్యతను త్యాగం చేయడం సులభమే. కానీ ఒకసారి కోల్పోయిన స్వేచ్ఛను తిరిగి పొందడం చాలా కష్టం. కాబట్టి సమాజం మొత్తం ఈ అంశంపై ఆలోచించాల్సిన అవసరం ఉంది. భద్రత గోప్యత ఈ రెండింటి మధ్య సమతుల్యత సాధించినప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం నిలబడగలదు. లేకపోతే, నిఘా కళ్లనీడలో మన స్వేచ్ఛ నెమ్మదిగా మాయమైపోయే ప్రమాదం ఉంది. ●

# ఒక్క క్షణం తప్పిదం.. జీవితాంతం విషాదం


ఎస్. కిష్టయ్య

రోడ్డు ప్రమాదాలు నేటి భారత సమాజంలో అత్యంత తీవ్రమైన ప్రజా సమస్యగా మారాయి. ఇవి కేవలం ఒక్క వ్యక్తి లేదా ఒక కుటుంబానికి మాత్రమే సంబంధించిన విషాదాలు కావు. సమాజం మొత్తాన్ని ఆర్థికంగా, మానసికంగా, సామాజికంగా దెబ్బతీసే విపత్తులు, అభివృద్ధి, సాంకేతిక పురోగతి, వాహనాల సంఖ్య పెరుగుదల ఒకవైపు జరుగుతుండగా, భద్రతా సంస్కృతి మాత్రం అదేస్థాయిలో పెరగకపోవడమే రోడ్డు ప్రమాదాల తీవ్రతకు మూల కారణంగా మారింది. ప్రతి రోజు జరిగే ప్రమాదాలు మనకు అలవాటుగా మారిపోవడం ఈ సమస్య ఎంత లోతుగా వేళ్లూనుకుపోయిందో సూచిస్తోంది. గణాంకాల ప్రకారం దేశవ్యాప్తంగా ప్రతి ఏడాది సుమారు ఐదు లక్షలకు పైగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నట్లు అధికారిక నివేదికలు చెబుతున్నాయి. వీటిలో దాదాపు ఒకటిన్నర లక్షల మంది ప్రాణాలు కోల్పోతుండగా, లక్షల మందికి పైగా గాయాలపాలవుతున్నారు. అంటే సగటున ప్రతి గంటకు దాదాపు 17 మంది రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారన్న మాట. ప్రపంచంలో రోడ్డు ప్రమాద మరణాల్లో భారత్ ముందున్న దేశాల్లో ఒకటిగా ఉండటం అత్యంత ఆందోళనకరం. మరణించిన వారిలో సుమారు 60 శాతం మంది 18 నుంచి 45 ఏళ్ల మధ్య వయస్సు గలవారే కావడం వల్ల, కుటుంబాలకు ఆధారమైన యువతే ఎక్కువగా బలవుతుండటం దేశానికి తీరని నష్టంగా మారుతోంది. ఈ ప్రమాదాలకు ప్రధాన కారణంగా మానవ తప్పిదమే అత్యధిక శాతంలో ఉంది. గణాంకాల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో దాదాపు 75 నుంచి 80 శాతం వరకు మానవ నిర్లక్ష్యం, నియమాల ఉల్లంఘనే కారణం. అతివేగం ఒక్కటే సుమారు 40శాతం ప్రమాదాలకు కారణమవుతోంది. మద్యం సేవించి వాహనం నడపడం వల్ల జరిగే ప్రమాదాలు సుమారు 8నుంచి 10శాతం వరకు ఉంటున్నాయి. మొబైల్ ఫోన్ మాట్లాడుతూ లేదా మెసేజ్‌లు చూస్తూ డ్రైవింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాలు ప్రతి ఏడాది పెరుగుతున్నాయి. ముఖ్యంగా పట్టణ ప్రాంతాల్లో ఈ ధోరణి ఎక్కువగా కనిపిస్తోంది. హెల్మెట్, సీట్ బెల్ట్ వాడకం విషయంలో కూడా నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోంది. ద్విచక్ర వాహన ప్రమాదాల్లో మరణించిన వారిలో సగానికి పైగా హెల్మెట్ ధరించకపోవడం వల్ల తల గాయాలతోనే ప్రాణాలు కోల్పోతున్నారు. నాలుగు చక్రాల వాహనాల్లో సీట్ బెల్ట్ ధరించకపోవడం వల్ల తీవ్ర గాయాలపాలయ్యే వారి సంఖ్య



కూడా అధికంగానే ఉంది. చిన్నపిల్లలను సురక్షితంగా కూర్చోబెట్టే చైల్డ్ సేఫ్టీ సీట్లు వినియోగించకపోవడం వల్ల పిల్లల మరణాలు, గాయాలు పెరుగుతున్నాయి. మానవ తప్పిదంతో పాటు రోడ్డు మౌలికసదుపాయాల లోపాలు కూడా ప్రమాదాలకు దోహదపడుతున్నాయి. దేశవ్యాప్తంగా జరిగే ప్రమాదాల్లో సుమారు 25శాతం వరకు రోడ్డు డిజైన్ లోపాలు, గోతులు, తగిన సంకేతాల లేమి, సరైన లైటింగ్ లేకపోవడం వంటి అంశాలు కారణమవుతున్నాయి. హైవేలు, జాతీయ రహదారులపై గుర్తించిన 'బ్లాక్ స్పాట్లు' వేలసంఖ్యలో ఉన్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి. ఈ బ్లాక్‌స్పాట్ల వద్దే ప్రతి ఏడాది వేలాది ప్రమాదాలు, వందలాది మరణాలుజరుగుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో సరైన రోడ్డు భద్రతా చర్యలు లేకపోవడం వల్ల అక్కడ ప్రమాదాల తీవ్రత మరింత ఎక్కువగా ఉంటుంది. వాహనాల సాంకేతిక స్థితి కూడా ఒక ప్రధాన అంశం. సరైన నిర్వహణలేకపోవడం వల్ల బ్రేక్ ఫెయిల్యూర్, టైరు పేలడం, లైట్లు పనిచేయక పోవడం వంటి కారణాలతో జరిగే ప్రమాదాలు గణనీయంగా ఉన్నాయి. వాణిజ్య వాహనాల్లో ఓవర్ లోడింగ్ వల్ల జరిగే ప్రమాదాలు సుమారు 10శాతం వరకు ఉంటున్నట్లు అంచనాలు చెబుతున్నాయి. డ్రైవర్లకు సరైన విశ్రాంతి లేకపోవడం వల్ల నిద్రలేమి, అలసట కారణంగా జరిగే ప్రమాదాలు ముఖ్యంగా రాత్రి వేళల్లో ఎక్కువగా నమోదవుతున్నాయి. ఈ అసమతుల్యతే ప్రమాదాల పెరుగుదలకు దారితీస్తోంది. ప్రమాదాల తర్వాత పరిస్థితులు మరింత బాధాకరంగా ఉంటాయి. గణాంకాల ప్రకారం రోడ్డు ప్రమాదాల్లో మరణించే వారిలో సుమారు 30శాతం మంది సరైన సమయంలో వైద్యం అందకపోవడం వల్లే ప్రాణాలు కోల్పోతున్నారు. 'గోల్డెన్ అవర్'లో చికిత్స అందితే ప్రాణాలు దక్కే అవకాశమున్న అనేక కేసులు ఆలస్యాల వల్ల మృత్యువాత పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ట్రామా కేర్ కేంద్రాల కొరత, అంబులెన్స్ సేవల ఆలస్యం ఈ పరిస్థితిని మరింత తీవ్రం చేస్తున్నాయి. రోడ్డు ప్రమాదాలవల్ల దేశానికి జరిగే ఆర్థికనష్టం కూడా అపారమే. నిపుణుల అంచనాల ప్రకారం రోడ్డు ప్రమాదాల వల్ల దేశ జిడిపిలో సుమారు 3నుంచి 4శాతం వరకు నష్టం జరుగుతోంది. ఇది లక్షలకోట్ల రూపాయల విలువైన నష్టం. వైద్య ఖర్చులు, పనిదినాల నష్టం, కుటుంబాలపై పడే ఆర్థికభారం, సామాజిక భద్రతా వ్యవస్థలపై ఒత్తిడి కలిపి దేశ అభివృద్ధిని వెనక్కి లాగుతున్నాయి. ఈపరిస్థితిని మార్చాలంటేప్రభుత్వ, సామాజిక, వ్యక్తిగత స్థాయిల్లో సమగ్ర చర్యలు అవసరం. రహదారుల నిర్మాణంలో భద్రతకు ప్రాధాన్యం ఇవ్వడం, బ్లాక్ స్పాట్లను శాస్త్రీయంగా సరిచేయడం, ట్రాఫిక్‌నియమాల అమలును కఠినంగా చేయడం అత్యవసరం. డ్రైవింగ్ లైసెన్సుల జారీప్రక్రియను కఠినతరంచేసి నిజమైన శిక్షణ పొందిన వారికే అనుమతులు ఇవ్వాలి. సమాజ స్థాయిలో రోడ్డు భద్రత ఒక ఉద్యమంలా మారాలి. పాఠశాల స్థాయి నుంచే ట్రాఫిక్ అవగాహనను పాఠ్యాంశంగా చేర్చాలి. ప్రమాదాల సమయంలో సహాయం చేసే వారికి చట్టపరమైన రక్షణ కల్పించాలన్న అవగాహనను విస్తరించాలి. ●

# 'శాంతి'పై చర్చిద్దాం.. రండి!



## మాస్కోకు రావలసిందిగా జెలెన్స్కీకి రష్యా ఆహ్వానం
## మీరే కీవ్‌కు రావాలని పుతిన్‌ను కోరిన ఉక్రెయిన్ అధ్యక్షుడు
## రెండు రోజులు కాల్పుల విరమణ

**కీవ్/ మాస్కో, జనవరి 30:** రష్యా- ఉక్రెయిన్ శాంతి చర్చల్లో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరు దేశాల మధ్య దాదాపు నాలుగు సంవత్సరాల నుంచి కొనసాగుతున్న యుద్ధాన్ని ముగించడానికి అమెరికా ప్రయత్నాలు ముమ్మరం కావడంతో శాంతి చర్చల కోసం మాస్కోకు రావాలని ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెల్‌న్స్కీను రష్యా ఆహ్వానించింది. జెలెన్స్కీకు తగిన భద్రత కల్పిస్తామని, అందుకు తాము పూర్తి బాధ్యత తీసుకుంటామని మాస్కో స్పష్టం చేసింది. ఈ విషయాన్ని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ వెల్లడించారు. ఇటీవల అమెరికా, రష్యా, ఉక్రెయిన్ దేశాల మధ్య తొలి త్రైపాక్షి క సమావేశం జరిగిన నేపథ్యంలో ఉక్రెయిన్ అధ్యక్షుడ్ని రష్యా ఆహ్వానించడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఇక జెలెన్ స్కీ భద్రతపై తాము హామీ ఇస్తున్నట్లు రష్యా స్పష్టం చేసింది. ఉక్రెయిన్‌తో శాంతి చర్చలు జరిపేందుకు రష్యా ఆసక్తిగా ఉన్నట్లు స్పష్టం చేసింది. ఇదే విషయంపై పుతిన్ సన్నిహితుడు యూరీ ఉషాకోవ్ మాట్లాడుతూ జెలెన్ స్కీను రష్యా ఆహ్వానించిందని.. ఒకవేళ అతడు సమావేశానికి సిద్ధమైతేనే అని స్పష్టం చేశారు. ఇంధన, మౌలిక సదుపాయాలపై ఒకరిపై ఒకరు దాడులు చేయడం తక్షణమే ఆపేయాలని ఇరు దేశాలు అంగీకరించాయనే వదంతులపై వ్యాఖ్యానిం చడానికి నిరాకరించిన కొన్ని గంటల తర్వాత క్రెమ్లిన్, జెలెన్స్కీని ఆహ్వానిస్తూ ప్రకటన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. దీనిపై ఉక్రెయిన్ అధ్యక్షుడు వ్లాదిమిర్ జెలెన్స్కీ స్పందిస్తూ, శాంతి చర్చల కోసం కీవ్‌కు రావా లంటూ రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ను ఆహ్వానించారు. మాస్కో దాడులు ఆపితే, ఉక్రెయిన్ తన దాడులను ఆపుతుందని జెలెన్స్కీ పునరుద్ఘాటించారు. ఇదిలా ఉండగా, అమెరికా మధ్యవర్తిత్వంతో ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌లు సమావేశానికి సిద్ధంగా ఉన్నారని పేరు వెల్లడించడానికి నిరాకరించిన ఓ అమెరికా అధికారి తెలిపారు. రష్యా, ఉక్రెయిన్ శాంతి ప్రతినిధుల మధ్య అబుదాబిలో ఆదివారం మరోసారి దఫా చర్చలు జరగనున్నాయి. ఈ పరిణామాలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తం చేశారు. శీతాకాలం నేపథ్యంలో దాడులు ఆపాలని రష్యా అధ్యక్షుడు పుతిన్‌ను ట్రంప్ కోరగా.

సానుకూలంగా స్పందించినట్లు అమెరికా అధ్యక్ష కార్యాలయం పేర్కొంది. అటు జెలెన్స్కీ దీనిపై స్పందిస్తూ, ట్రంప్ విజ్ఞప్తి మేరకు ఫిబ్రవరి 1వరకు రష్యాపై తామెలాంటి దాడులు చేయమని స్పష్టం చేశారు.



## అతడి భార్య అందంగా ఉందని పదవి!

### యుఎస్ అధ్యక్షుడు ట్రంప్ విచిత్ర వ్యాఖ్యలు

**వాషింగ్టన్, జనవరి 30:** అమెరికా ఇంటీరియర్ సెక్రటరీగా డగ్ బర్గమ్‌ను అగ్రరాజ్య అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియమించారు. ఈ నియామకంపై ట్రంప్ స్పందిస్తూ విచిత్ర వ్యాఖ్యలు చేశారు. బర్గమ్ భార్య చాలా అందంగా ఉందని, అందుకే ఆయనకు పదవి ఇచ్చినట్లు వెల్లడించారు. ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేస్తున్న సమయంలో బర్గమ్, ఆయన సతీమణి అక్కడే ఉండటం గమనార్హం. మాదకద్రవ్యాల కట్టడి లక్ష్యంగా ఓ ఎగ్జిక్యూటివ్ ఉత్తర్వులపై ట్రంప్ గురువారం సంతకం చేశారు. అనంతరం ఓవల్ ఆఫీసులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అధ్యక్షుడు మాట్లాడుతూ.. 'బర్గమ్, అతని భార్య క్యాథరిన్ గుర్రపు స్వారీ చేస్తున్న విడియో చూశా. అందులో ఆమె చాలా ఆకర్షణీయంగా కనిపించారు. ఆమె ఎవరని నా సిబ్బందిని అడిగా. ఈ జంట గురించి వారు వివరించగానే నాకో అభిప్రాయం ఏర్పడింది. ప్రధానంగా ఆ కారణంగానే డగ్‌కు పదవి ఇచ్చా. డగ్ బర్గమ్ విజయవంతమైన బిజినెస్ మ్యాన్. నార్త్ డకోటాకు రెండుసార్లు గవర్నర్‌గా పనిచేశారు. అయితే, బర్గమ్ విజయం వెనక ఆయన భార్య పాత్ర కీలకంగానే ఉండి ఉంటుంది. అద్భుతమైన జంట' అని ట్రంప్ వ్యాఖ్యానించారు. అయితే, ఈ వ్యాఖ్యలు వైరల్ కావడంతో ట్రంప్‌పై విమర్శలు వెల్లువెత్తాయి. మహిళలను కించపరిచేలా ఆయన మాటలు ఉన్నాయంటూ పలువురు విమర్శించారు.

## ఐఓఏ అధ్యక్షురాలు పిటి ఉష భర్త హఠాన్మరణం



**కోజికోడ్, జనవరి 30:** భారత క్రీడా దిగ్గజం, ఇండియన్ ఒలింపిక్ అసోసియేషన్ అధ్యక్షురాలు, రాజ్యసభ సభ్యురాలు పి.టి. ఉష కుటుంబంలో తీవ్ర విషాదం నెలకొంది. ఆమె భర్త 64 ఏళ్ల వెంగలిల్ శ్రీనివాసన్ శుక్రవారం తెల్లవారుజామున కేరళలోని కోజికోడ్‌లో కన్నుమూశారు. ఈ ఘటన జరిగిన సమయంలో ఉష ఇంట్లో లేరు. పార్లమెంట్ సమావేశాల్లో పాల్గొనడం కోసం ఆమె ఇంటికి దూరంగా ఉన్నారు. పి.టి. ఉష సాధించిన ప్రతి విజయం వెనుక ఉండి ఆమెను ముందుకు నడిపించిన ఆయన ఇక లేరన్న వార్త క్రీడాలోకాన్ని దిగ్భ్రాంతికి గురిచేసింది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం ముందురోజు అర్ధరాత్రి దాటిన తర్వాత శ్రీనివాసన్ కోజికోడ్ జిల్లాలోని థిక్కోడి పెరుమాళ్‌పురంలో ఉన్న తన నివాసంలో ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. వెంటనే అప్రమత్తమైన కుటుంబ సభ్యులు ఆయన్ను పెరుమాళ్‌పురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది. అప్పటికే ఆయన మరణించినట్లు వైద్యులు ధృవీకరించారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగి అయిన శ్రీనివాసన్ పదవీ విరమణ చేసిన తర్వాత పూర్తిగా ఉష క్రీడా అకాడమీ, ఆమె బాధ్యతల నిర్వహణలో తోడుగా ఉంటూ వచ్చారు. ఎప్పుడూ ఆమె వెన్నంటే ఉంటూ భార్యకు అన్ని విధాలుగా అండగా నిలిచారు. కేరళలోని పెన్నని సమీపంలో కుట్టిక్కడ్‌కు చెందిన నారాయణన్, సరోజినీ దంపతులు శ్రీనివాసన్ తల్లిదండ్రులు. సెంట్రల్ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ ఫోర్స్‌లో డిప్యూటీ ఎస్పీ హోదాలో ఆయన రిటైర్ అయ్యారు. తన దూరపు బంధువైన పీటీ ఉషను1991లో శ్రీనివాసన్ వివాహం చేసుకున్నారు. వారికి డాక్టర్ ఉజ్వల్ విగ్నేష్ అనే కుమారుడు ఉన్నారు. ఉష అంతర్జాతీయ స్థాయిలో పయ్యోలి ఎక్స్‌ప్రెస్ గా గుర్తింపు పొందడంలో శ్రీనివాసన్ పాత్ర వెలకట్టలేనిది. వారు వివాహం చేసుకున్న నాటి నుంచి ఆమె క్రీడా జీవితంలోనే కాకుండా తదనంతరం ఆమె రాజకీయ ప్రస్థానంలోనూ శ్రీనివాసన్ వెన్నంటే నిలిచారు. ఉష సాధించిన ప్రతీ మైలురాయి వెనుక ఆయన ప్రోత్సాహం ఉండేదని సన్నిహితులు చెబుతుంటారు. ప్రధాని నరేంద్ర మోడీ సైతం పిటి ఉషతో మాట్లాడారు. శ్రీనివాసన్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటున్నట్లు మోడీ తెలిపారు.


## అజిత్‌పవార్ మరణంపై సిఐడి దర్యాప్తు షురూ



**ముంబయి,జనవరి 30:** మహారాష్ట్ర ఉప ముఖ్యమంత్రి అజిత్ పవార్ దుర్మరణానికి కారణమైన బారామతి విమాన ప్రమాదంపై రాష్ట్ర నేర దర్యాప్తు విభాగం (సీఐడీ) విచారణను ప్రారంభించింది. ఈ ఘోర ప్రమాదం ఎలా జరిగింది అనే విషయాన్ని నిగ్గు తేల్చనుంది. పుణె రూరల్ పోలీసుల పరిధిలో నమోదైన ఈ కేసును తక్షణమే సీఐడీకి బదిలీ చేశారు. ఈ కేసులో సీఐడీ ఎంట్రీ ఇవ్వడం ప్రాధాన్యం సంతరించుకుంది. సీఐడీ ప్రధానంగా విద్రోహచర్యలున్నాయా అన్న కోణంలో దర్యాప్తు చేయనుంది. అంటే విమానం ముంబయి నుంచి బయలుదేరడానికి ముందే, ఎవరైనా ఉద్దేశపూర్వకంగా విమానంలో సాంకేతిక లోపాలు సృష్టించారా అనే కోణంలో లోతైన విచారణ జరుపుతున్నారు. బారామతిలో జరిగిన ఈ ఘటనపై తొలుత పుణె రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు. భారతీయ నాగరిక్ సురక్షా సంహిత సెక్షన్ 194 కింద దీనిని ప్రమాదవశాత్తు జరిగిన మరణంగా నమోదు చేశారు. ఇప్పుడు ఆ ఎఫ్ఐఆర్ సంబంధిత పత్రాలన్నింటినీ సీఐడీకి అప్పగిస్తున్నారు. సీఐడీ బృందం పుణె రూరల్ పోలీసుల నుంచి డాక్యుమెంట్లను సేకరిస్తోంది. విచారణలో భాగంగా సీఐడీ అధికారులు బారామతిలోని ప్రమాద స్థలాన్ని సందర్శించనున్నారు. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ పరిధిలోని ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో కూడా తన విచారణను ప్రారంభించింది. కాగా అజిత్ పవార్ మరణించిన వెంటనే ఎన్సీపీ పగ్గాలు ఎవరికి ఇవ్వాలనే చర్చ జరగడం బాధాకరమని శివసేన ఎంపీ సంజయ్ రౌత్ అన్నారు. ఇది అమానవీయ చర్య అని ఆయన మండిపడ్డారు. పుణె జిల్లా బారామతిలో బుధవారం జరిగిన విమాన ప్రమాదంలో అజిత్ పవార్ కన్నుమూసిన విషయం తెలిసిందే. ఆయన మరణించిన మరుసటి రోజే పార్టీలో వారసత్వ చర్చలు మొదలయ్యాయని వార్తలు వచ్చాయి. అజిత్ భార్య సునేత్ర పవార్‌కు రాష్ట్ర మంత్రివర్గంలో స్థానం కల్పించాలని కొందరు డిమాండ్ చేస్తున్నారని, ఆమెకే పార్టీ బాధ్యతలు అప్పగించాలని మరికొందరు నాయకులు చెప్పినట్లు ప్రచారం జరిగింది. దీనిపై సంజయ్ రౌత్ శుక్రవారం స్పందిస్తూ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలాంటి సమయంలో రాజకీయ పదవుల గురించి మాట్లాడే వారికి మానవత్వం లేదు. సునేత్ర పవార్ తన భర్తను కోల్పోయి తీవ్ర దుఃఖంలో ఉన్నారు. ఆమె కన్నీరు ఇంకా ఆరలేదు. మంత్రులైనా, ఎమ్మెల్యేలైనా ఈ సమయంలో సంయమనం పాటించాలని రౌత్ హితవు పలికారు. సునేత్ర పవార్ ప్రస్తుతం రాజ్యసభ సభ్యురాలిగా ఉన్నారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆమె బారామతి నుంచి పోటీ చేసి ఓడిపోయారు.

## ఆర్బీఐ లాకర్లలో భద్రంగా నిజాం నగలు!

### పార్లమెంటులో స్పష్టంచేసిన మంత్రి గజేంద్రసింగ్ షెకావత్



**న్యూఢిల్లీ,జనవరి 30:** నిజాం నవాబులకు చెందిన అపురూప ఆభరణాలపై కేంద్ర ప్రభుత్వం విధాన ప్రకటన చేసింది. ఈ నగలన్నీ కూడా ప్రస్తుతం భారత రిజర్వుబ్యాంకు ఆధీనంలో అత్యంత భద్రంగా ఉన్నాయని, అయితే వాటిని శాశ్వత ప్రదర్శన కోసం హైదరాబాద్‌కు తరలించే విషయంపై ప్రస్తుతానికి ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని స్పష్టం చేసింది. రాజ్యసభలో ఓ సభ్యుడు అడిగిన ప్రశ్నకు కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ నిన్న రాతపూర్వకంగా సమాధానం ఇచ్చారు. 1995 నుంచి 173 అపురూపమైన నిజాం ఆభరణాలు ఆర్‌బీఐ లాకర్లలో ఉన్నాయన్న విషయం ప్రభుత్వానికి తెలుసా అని అడగగా, మంత్రి అవును అని బదులిచ్చారు. ఈ నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యాన్ని ప్రభుత్వం గుర్తిస్తుందా అని, వాటిని సొంత గడ్డ అయిన హైదరాబాద్‌లో ప్రదర్శించాలన్న ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకుంటుందా అని కూడా ప్రశ్నించారు. దీనికి మంత్రి బదులిస్తూ, నిజాం నగల చారిత్రక, సాంస్కృతిక ప్రాధాన్యతను, వాటితో ముడిపడి ఉన్న ప్రజా ప్రయోజనాలను తమ మంత్రిత్వ శాఖ గుర్తిస్తుందని తెలిపారు. అయితే, ఆర్‌బీఐతో ఉన్న ఒప్పందం ప్రకారం వివరించారు.



## రాహుల్‌గాంధీపై శశిథరూర్ పొగడ్తల వర్షం
## పార్టీ మారుతున్నట్లు వచ్చిందంతా ఊహాగానాలే..

**న్యూఢిల్లీ,జనవరి 30:** తాను పార్టీ మారుతున్నానని వస్తున్న ఊహాగానాలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశి థరూర్ చెక్ పెట్టారు. తాను కాంగ్రెస్‌లోనే ఉన్నానని, ఎక్కడికీ వెళ్లబోనని స్పష్టం చేశారు. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలను కలిసిన మరుసటి రోజే థరూర్ చేసిన ప్రకటన రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. శశిథరూర్ కొన్ని నెలలుగా ఆర్ఎస్ఎస్, బీజేపీ, ప్రధాని మోడీపై సానుకూలంగా మాట్లాడుతూ వస్తున్నారు. సడెన్‌గా ఆయన ప్రవర్తన మారడంతో కాంగ్రెస్ పార్టీని వీడతారనే ఊహాగానాలు వచ్చాయి. ఎన్నో నెలలుగా ఈ ఊహాగానాలు వ్యక్తమవుతున్నప్పటికీ వీటిపై స్పందించలేదు. తాజాగా ఖర్గే, రాహుల్ గాంధీతో భేటీ అనంతరం స్పందించారు. ఈ భేటీ అనంతరం మీడియాతో మాట్లాడిన థరూర్ రాబోయే కేరళ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ గెలుపుకోసం తాను ముందుండి పనిచేస్తానని చెప్పారు. కేరళ ప్రచారంలో చురుకుగా పాల్గొంటానని, కాంగ్రెస్‌కు బలంగా నిలుస్తానని తెలిపారు. తనపై వస్తున్న పార్టీ మార్పు వార్తలకు ఎలాంటి ఆధారం లేదని తేల్చిచెప్పారు.

## చనిపో.. వెళ్లిపో.. వంటి పదాలు ఆత్మహత్యకు పురిగొల్పడం కిందకు రావు..

### కేరళ హైకోర్టు సంచలన తీర్పు

**తిరువనంతపురం, జనవరి 30:** భార్యాభర్తల వివాదాల్లో కోపంతో వెళ్లిపో, పోతేపో, చనిపో వంటి పదాలు వాడితే ఆత్మహత్యకు ప్రేరేపించినవిగా పరిగణించలేమని కేరళ హైకోర్టు ఒక కుటుంబ వివాదంలో తీర్పు వెలువరించింది. భార్యాభర్తలు కోపంగా వెళ్లిపో, చనిపోవంటి పదాలను ఉపయోగించడం ఆత్మహత్యకు ప్రేరేపించబడదని పేర్కొంది. భారత శిక్షాస్మృతి ఐపిసి సెక్షన్ 306 ప్రకారం నేరాన్ని నిర్ధారించాలంటే, నిందితుడు ఆత్మహత్యకు ప్రేరేపించాలనే ఉద్దేశ్యాన్ని కలిగి ఉన్నాడని నిరూపించాల్సిన అవసరం ఉందని కోర్టు స్పష్టం చేసింది. ఈ కేసు ఒక మహిళ, ఆమె చిన్న కుమార్తెకు సంబంధించినది. భర్త తిట్టడంతో ఆమె ఆత్మహత్య చేసుకుందని ఆరోపణలు వెల్లువెత్తాయి. ప్రాసిక్యూషన్ ప్రకారం, ఆ మహిళ భర్త మరో వివాహిత మహిళతో అక్రమ సంబంధం కలిగి ఉన్నాడు. ఈ విషయం మృతురాలు తెలుసుకున్నప్పుడు, ఆమె అతన్ని ప్రశ్నించింది, దీంతో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. అక్రమ సంబంధంపై దంపతుల మధ్య గొడవ జరిగిన తరువాత, భర్త ఆ మహిళతో నువ్వు వెళ్ళి చావుపో అని చెప్పాడని, ఆ తర్వాత ఆ మహిళ తన ఐదున్నర ఏళ్ల కుమార్తెతో కలిసి సెప్టెంబర్ 15, 2023న బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. దీని తరువాత, కాసర్గోడ్‌లోని మెల్పరంబా పోలీస్ స్టేషన్ ఆ మహిళ భర్తపై కేసు నమోదు చేసింది. కాసర్గోడ్ అదనపు జిల్లా, సెషన్స్ కోర్టు అధుర్ నిర్దోషి అభ్యర్థనను తిరస్కరించి, అతనిపై అభియోగాలు మోపాలని నిర్ణయించింది. ఆ తర్వాత ఆ మహిళ భర్త హైకోర్టును ఆశ్రయించి, ఆ మాటలు కోపంతో పలికానని, తన భార్యను ఆత్మహత్యకు రెచ్చగొట్టడానికి ఉద్దేశించినవి కాదని కోర్టుకు తెలిపాడు. దీనిపై తీర్పు ఇస్తూ, హైకోర్టు సుప్రీం కోర్టు నిర్ణయాన్ని ఉదహరించింది, దీనిలో గొడవ సమయంలో కోపంతో మాట్లాడే సాధారణ లేదా అజాగ్రత్త పదాలు ఆత్మహత్యను ప్రేరేపించే ఉద్దేశ్యంగా పరిగణించబడవని పేర్కొంది. ఈ కేసులో,వెళ్లిపోయి చని పో అనే పదాలు వాగ్వాదం జరుగుతున్న సమ యంలో తీవ్రమైన సమయంలో పలికారని, మృతురాలి ఆత్మహత్యకు ప్రేరేపించే ఉద్దేశ్యం లేకుండానే ఈ వ్యాఖ్యలు చేశారని హైకోర్టు పేర్కొంది.



## అజిత్ శాఖలు ఎన్సీపీ వర్గానికే కేటాయించాలి

### సీఎం ఫడ్నవిస్‌ను కలిసిన అజిత్ వర్గం నేతలు

**ముంబయి,జనవరి 30:** దివంగత నేత అజిత్‌పవార్‌నిర్వహించిన ప్రభుత్వశాఖలన్నీ ఎన్సీపీ పరిధిలోనే ఉండాలని మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌ను నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ (ఎన్సీపీ) నాయకులు కలిసి విజ్ఞప్తిచేసారు. విమాన ప్రమాదంలో మరణించిన డిప్యూటీ సీఎం అజిత్ పవార్ పోర్ట్‌ఫోలియోలపై చర్చించారు. ఆయన నిర్వహించిన మంత్రి పదవులపై తమ పార్టీకే హక్కు ఉన్నదని తెలిపారు. ఎన్సీపీ సీనియర్ నేతలు ప్రఫుల్ పటేల్, సునీల్ తట్కరే, ఛగన్ భుజ్‌బల్ కలిసి సీఎం ఫడ్నవీస్ అధికార నివాసానికి వెళ్లారు. అజిత్ పవార్ నిర్వహించిన కీలకమైన ఆర్థిక, రాష్ట్ర ఎక్సైజ్, క్రీడా శాఖలతో సహా అన్ని మంత్రిత్వ శాఖలు ఎన్సీపీ కోటాలోనే కొనసాగాలని కోరారు. ఈ మేరకు ఒక లేఖను సమర్పించారు. సీఎం దేవేంద్ర ఫడ్నవీస్‌తో సమావేశం తర్వాత ఎన్సీపీ కీలక నేత ప్రఫుల్ పటేల్ మీడియాతో మాట్లాడారు. మహాయుతి కూటమి ప్రభుత్వంలో తాము భాగస్వాములని తెలిపారు. అజిత్ పవార్ నిర్వహించిన పదవులను వీలైనంత త్వరగా భర్తీ చేయడానికి సరైన నిర్ణయం తీసుకోవాలని ఫడ్నవీస్‌ను కోరినట్లు చెప్పారు. మరోవైపు ఏదైనా నిర్ణయం తీసుకునే ముందు పార్టీతోపాటు ప్రజల మనోభావాలను పరిగణనలోకి తీసుకోవాల్సి ఉన్నదని ప్రఫుల్ పటేల్ తెలిపారు. దుఃఖం నుంచి కోలుకోవడానికి అజిత్ పవార్ కుటుంబానికి కొంత సమయం ఇవ్వాలి. మేం త్వరలోనే సునేత్ర పవార్, ఇతర కుటుంబ సభ్యులతో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తామని అన్నారు.

## విలీనం దిశగా మహారాష్ట్ర ఎన్సీపీ

### నేడు ఎన్సీపీ శాసనసభా పక్ష సమావేశం



**ముంబయి, జనవరి 30:** మహారాష్ట్ర రాజకీయాల్లో ఎన్సీపీ చీలికవర్గంనేత అజిత్‌పవార్ మరణంతో ఆపార్టీలో నెలకొన్న శూన్యతను భర్తీచేసేందుకు పార్టీ కసరత్తుల ప్రారంభించింది. ఈ నేపథ్యంలో శనివారం ఎన్సీపీ శాసనసభా పక్ష సమావేశం జరుపుతోంది. అక్కడే శాసనసభ పక్ష నేతను ఎన్నుకోనున్నారు. అజిత్ పవార్ కుమారులు అంత ఆసక్తిగా లేకపోవడంతో ఆయన భార్య సునేత్రా పవార్‌నే నాయకురాలిగా ఎంచుకోవచ్చని వార్తలు వినిపిస్తున్నాయి. అజిత్ పవార్ నిర్వహించిన పోస్టులన్నీ ఎన్సీపీ తన ఖాతాలో వేసుకోవాలని భావిస్తోంది. ఇప్పటికే ఆ పార్టీ సీనియర్లు ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్‌తో చర్చలు జరిపారు. అజిత్ పవార్ డిప్యూటీ సీఎంతో పాటు ఆర్థిక శాఖ, మరిన్ని శాఖలు నిర్వహించారు. ఆ శాఖలన్నీ ఎన్సీపీ నిలబెట్టుకోవాలని భావిస్తోంది. ఇదిలా ఉంటే ఎన్సీపీ తిరిగి విలీనం అయి ఒకే పార్టీకావాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఫిబ్రవరి సెకండ్ వీక్‌లో ఒక ప్రకటన వచ్చే అవకాశం ఉన్నట్లు వర్గాలు చెబుతున్నాయి. ఇక ఎన్సీపీ ఒక్కటి చేసేందుకు రెండు వర్గాల నాయకులు వచ్చే వారం సమావేశం కానున్నట్లు వర్గాలు తెలిపాయి. నాయకత్వం వహించేందుకు ముగ్గురు రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. అజిత్ పవార్ భార్య సునేత్ర, సుప్రియ సూలే, ప్రఫుల్ పటేల్‌లో ఎవరొకరు నాయకత్వం వహించే అవకాశం ఉందని సమాచారం. 1999లో కాంగ్రెస్ నుంచి విడిపోయిన తర్వాత శరద్ పవార్ ఎన్సీపీని స్థాపించారు. అనంతరం అజిత్ పవార్ జూలై 2023లో పార్టీకి వ్యతిరేకంగా తిరుగుబాటు చేశారు. ఆయన వర్గం అధికార మహాయుతిలో చేరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. ప్రఫుల్ పటేల్, ఛగన్ భుజ్‌బాల్, దిలీప్ వాల్సే పాటిల్ వంటి శరద్ పవార్ సన్నిహితులు కూడా అజిత్ పవార్ శిబిరంలో చేరారు.

## సంక్షిప్తంగా..

### సైబర్ నేరాల నిరోధంలో 'సంచార్ సాథీ' కి విశేష ఆదరణ



**న్యూఢిల్లీ, జనవరి 30:** సైబర్ నేరాలు, చోరీలను అరికట్టడానికి తీసుకొచ్చిన 'సంచార్ సాథీ' యాప్‌కు వినియోగదారుల నుంచి విశేష ఆదరణ లభిస్తోందని కేంద్రం వెల్లడించింది. ఇప్పటివరకు 2 కోట్లకు పైగా మంది సంచార్ సాథీని డౌన్‌లోడ్ చేసుకున్నట్లు కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా తెలిపారు. ఈ యాప్‌సాయంతో చట్టవ్యతిరేక, అనుమానాస్పద కార్యకలాపాలతో సంబంధం ఉన్న 1.52 కోట్ల మొబైల్ నంబర్లను బ్లాక్ చేశామన్నారు. మోసపూరిత సిమ్‌లతో ముడిపడి ఉన్న 27 లక్షల వాట్సప్ ఖాతాలతో పాటు ఇతర డిజిటల్ కమ్యూనికేషన్ ప్లాట్‌ఫామ్‌లను కూడా బ్లాక్ చేసినట్లు పేర్కొన్నారు. సైబర్ మోసాలను ఎదుర్కొనే బలమైన ఆయుధంగా సంచార్ సాథీ పనిచేస్తోందన్నారు.

### శబరిమల కేసు: నటుడు జయరామ్ విచారణ



**తిరువనంతపురం, జనవరి 30:** శబరిమల ఆలయంలో బంగారం తాపడాల అదృశ్యం కేసులో ఓ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కుంభకోణానికి సంబంధించి ప్రముఖ నటుడు జయరామ్‌ను సిట్ విచారించినట్లు తెలుస్తోంది. చెన్నైలోని ఆయన నివాసంలో ఈ విచారణ జరిగినట్లు అధికారిక వర్గాలు తెలిపాయి. ఈ కేసులో ఉన్నికృష్ణన్ పొట్టి ప్రధాన నిందితుడిగా ఉన్న సంగతి తెలిసిందే. బంగారం పూత కోసం ఆలయం నుంచి తీసుకొచ్చిన తాపడాలతో 2019లో చెన్నైలో ఉన్నికృష్ణన్ నిర్వహించిన పూజల్లో జయరామ్ పాల్గొన్న వీడియోలు ఇటీవలే బయటికి వచ్చాయి. ఇందుకు సంబంధించి సిట్ ఆరా తీసినట్లు సమాచారం. ఉన్నికృష్ణన్‌తో కలిసి ఎన్నిసార్లు పూజల్లో పాల్గొన్నారని సిట్ బృందం నటుడిని ప్రశ్నించిందని అధికారిక వర్గాలు పేర్కొన్నాయి.

### 'నిఫా'తో ప్రమాదం లేదు: ప్రపంచ ఆరోగ్య సంస్థ




**జెనివా, జనవరి 30:** భారత్‌లోని పశ్చిమబెంగాల్‌లో ఇటీవల ఇద్దరికి నిఫా వైరస్ సోకరడంతో అప్రమత్తమైన కేంద్ర ప్రభుత్వం వైరస్ వ్యాప్తి కట్టడికి చర్యలు తీసుకుంటోంది. అయితే ఈ వైరస్ వ్యాప్తిపై భయంతో చైనా, థాయ్‌లాండ్, నేపాల్, మలేసియా, తైవాన్ వంటి దేశాలు తమ దేశంలోకి వచ్చే భారతీయులకు 'నిఫా' స్క్రీనింగ్ టెస్టులు ప్రారంభించాయి. దీనిపై ప్రపంచ ఆరోగ్య సంస్థ స్పందిస్తూ.. భారత్‌లో నిఫా ప్రభావం తక్కువగానే ఉందని.. దానితో ప్రమాదమేమీ లేదని ప్రపంచ దేశాలకు తెలిపింది. వైరస్ వ్యాప్తిని అరికట్టడానికి భారత్ వేగవంతమైన చర్యలు తీసుకుంటుందని పేర్కొంది. ఈ వైరస్ వల్ల భారత్‌పై ప్రయాణ, వాణిజ్య పరిమితులు విధించాల్సిన అవసరం లేదని డబ్ల్యుహెచ్ఓ ప్రపంచ దేశాలకు సూచించింది. ఈ నిఫా వైరస్ ఒకరి నుంచి ఒకరికి వేగంగా వ్యాపిస్తున్నట్లు ఆధారాలు ఏమీ లేవని.. దీని వల్ల ప్రపంచ దేశాలకు ప్రమాదం తక్కువేనని తెలిపింది.

### ఇండిగో విమానానికి బాంబు బెదరింపు




**అహ్మదాబాద్,జనవరి 30:** కువైట్ నుంచి ఢిల్లీ కి బయలుదేరిన ఇండిగో విమానానికి బాంబు బెదిరింఛ సందేశం రావడం కలకలం సృష్టించింది. దాంతో విమానాన్ని అహ్మదాబాద్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. కువైట్ నుంచి ఢిల్లీకి బయలుదేరిన ఇండిగో విమానం గాల్లో ఉండగానే టాయిలెట్‌లోని ఓ టిష్యూ పేపర్‌పై బాంబు బెదిరింపు సందేశం కనిపించింది. విమానంలో బాంబు పెట్టినట్లుగా ఆ టిష్యూ పేపర్‌లో రాసి ఉన్న బెదిరింపు సందేశాన్ని ఓ ప్రయాణికుడు గుర్తించి, సిబ్బందిని అప్రమత్తం చేశాడు. వెంటనే స్పందించిన పైలట్లు అహ్మదాబాద్ ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్‌కి సమాచారం అందించి అత్యవసర ల్యాండింగ్ కోసం అభ్యర్థించారు. దాంతో విమానాశ్రయ అధికారులు ఫైర్ టెండర్లు, అంబులెన్స్‌లను సిద్ధంగా ఉంచారు. అహ్మదాబాద్‌లోని సర్దార్ వల్లభాయ్ పటేల్ అంతర్జాతీయ విమానాశ్రయంలో విమానాన్ని సురక్షితంగా దించారు.



## అసెంబ్లీ ఆవరణలో మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నివాళులు

### పూలమాలలు వేసిన మండలి చైర్మన్ సుఖేందర్‌రెడ్డి, స్పీకర్ ప్రసాద్‌కుమార్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, జనవరి 30:** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా అసెంబ్లీ ఆవరణలోని విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ ముదిరాజ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, శాసనమండలి కార్యదర్శి డా.వి. నరసింహాచార్యులు, అసెంబ్లీ కార్యదర్శి రేండ్ల తిరుపతి అధికారులు పాల్గొన్నారు.

### మహాత్ముడి బోధనలు నేటి తరానికి ఎంతో అవసరం

### రాష్ట్ర బిసి కమిషన్ చైర్మన్ నిరంజన్

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** జాతిపిత మహాత్మాగాంధీ బోధనలు ప్రస్తుత తరానికి ఎంతో అవసరమని తెలంగాణ బీసీ కమిషన్ ఛైర్మన్ జి నిరం జన్ అన్నారు. శుక్రవారం ఖైరతాబాద్‌లోని తెలంగాణ బీసీ కమిషన్ కార్యా లయంలో మహాత్మాగాంధీ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి, మౌనం పాటించారు. గాంధీ వర్ధంతి సందర్భంగా బిసి కమిషన్ చైర్మన్ జి. నిరంజన్ మాట్లాడుతూ .. మహాత్మాగాంధీ బోధనలు నేటి తరానికి ఎంతో అవసర మన్నారు. ప్రపంచమంతా నేడు ఉద్రిక్తత వాతావరణం చూస్తున్నా మనము దేశాల మధ్య సుద్భావన, సోదర భావం నెలకొనేలా గాంధీ శాంతి మార్గమే ఏకైక మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో కమిషన్ సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్, అసిస్టెంట్ సెక్రటరీ మనోహర్, డెప్యూటీ డైరెక్టర్ శ్రీనివాస్, స్పెషల్ ఆఫీసర్ సునీత, సతీష్ కుమార్‌తోపాటు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఏప్రిల్ 19న మోడల్ స్కూల్ ఎంట్రన్స్ టెస్ట్

### ఉదయం 6వ తరగతిలో ప్రవేశాలకు పరీక్ష

### పాఠశాల విద్య డైరెక్టర్ నవీన్ నికోలస్

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కొనసాగుతున్న మోడల్ స్కూల్స్‌లో 2026-27 విద్యా సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే అడ్మిషన్ టెస్ట్‌ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిఫికేషన్‌ను ఈ నెల 17న జారీ చేయగా.. ఈ నెల 28 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. దరఖాస్తులను ఫిబ్రవరి 28 వరకు స్వీకరించనున్నట్టు పాఠశాల విద్య డైరెక్టర్ డాక్టర్ ఈ నవీన్ నికోలస్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మోడల్ స్కూల్స్‌లో 6వ తరగతిలో ప్రవేశాలతోపాటు, 7 నుంచి 10వ తరగతి వరకు ఉన్న ఖాళీల్లో సీట్లను భర్తీ చేయడం కోసం నిర్వహించే అడ్మిషన్ టెస్ట్‌ను ఏప్రిల్ 19న నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 28 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ హాల్ టికెట్లను ఏప్రిల్ 9 నుంచి డౌన్‌లోడ్ చేసుకోవడానికి అవకాశం కల్పించారు. 6వ తరగతిలో ప్రవేశాల కోసం ఏప్రిల్ 19న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్షను నిర్వహిస్తారు. 7వ తరగతి నుంచి 10వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయడానికి ఏప్రిల్ 19న మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు అడ్మిషన్ టెస్ట్‌ను నిర్వహిస్తారు. అన్ని మోడల్ స్కూల్స్‌లో ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నారు. జనరల్ విద్యార్థులకు పరీక్ష ఫీజు రుసుం రూ. 200 కాగా, బిసి, ఎస్‌సి, ఎస్‌టి, దివ్యాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు రూ. 125గా నిర్ణయించారు.

## 27 నుంచి పిజి ఇసెట్-2026 దరఖాస్తుల స్వీకరణ

### 23న నోటిఫికేషన్ జారీ

### మే 28 నుంచి 31 వరకు పరీక్షలు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి పిజి కోర్సుల్లో చేరేం దుకు నిర్వహించే పిజి ఈ సెట్-2026కి సంబంధించిన దరఖాస్తులను ఫిబ్రవరి 27 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించనున్నారు. ఇందుకు సంబంధించిన నోటిషికేషన్‌ను ఫిబ్రవరి 23నన జారీ చేయనున్నట్టు పిజి ఈ సెట్-2026 కన్వీనర్ డాక్టర్ కె వెంకటేశ్వర రావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. పిజి ఈ సెట్-2026 కమిటీ మొదటి సమావేశం శుక్రవారం కూకట్‌పల్లిలోని జేఎన్‌టియు క్యాంపస్‌లోని వీసీ కార్యాలయంలో జరిగింది. కమిటీ సమావేశంలో ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ ప్రొఫెసర్ వి బాలకిష్టారెడ్డి, జేఎన్‌టియు వీసీ ప్రొఫెసర్ టి కిషన్ కుమార్ రెడ్డి, ఉన్నత విద్యా మండలి వైస్ ఛైర్మన్లు ప్రొఫెసర్ పురుషోత్తం, ప్రొఫెసర్ ఎస్‌కె మహమూద్, కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేష్‌తోపాటు కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ కె వెంకటేశ్వరరావు, కో కన్వీనర్ ప్రొఫెసర్ టి సీకాంత్ పాల్గొన్నారు. పిజి ఈ సెట్-2026 పరీక్షలను జేఎన్‌టియు నిర్వహించ నుంది. మొదటి కమిటీ సమావేశం అనంతరం పిజి ఈ సెట్-2026 షెడ్యూల్‌ను విడుదల చేశారు. ఫిబ్రవరి 23న నోటిఫికేషన్‌ను జారీ చేయనున్నారు. ఫిబ్రవరి 27 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించను న్నారు. మే 5 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. పరీక్షలను మే 28 నుంచి 31 వరకు నిర్వహించనున్నారు.

## దివ్యాంగుల సమస్యలపై గ్రీవెన్స్ సెల్

### సహకార సంస్థ ఛైర్మన్ వీరయ్య

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త** :రాష్ట్రంలో దివ్యాంగులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా దివ్యాంగులు కార్పొరేషన్ గ్రీవెన్స్ (వినతుల స్వీకరణ) కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రతి నెల మొదటి, నాలుగవ బుధవారాల్లో హైదరాబాద్‌లోని దివ్యాంగులు సహకార సంస్థ కార్యాలయంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు ఆ సంస్థ చైర్మెన్ ఎం వీరయ్య తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ చరిత్రలో తొలిసారిగా దివ్యాంగులు కోసం ప్రత్యేకంగా వినతులను స్వీకరించే కార్యక్రమాన్ని అమలు చేస్తున్నట్లు వివరించారు. ఇందులో భాగంగా హైదరాబాద్‌లోని కార్పొరేషన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో దివ్యాంగులు నుంచి 103 వినతులను స్వీకరించడం జరిగిందన్నారు. దివ్యాంగులు నుంచి ప్రధానంగా ఇందిరమ్మ ఇళ్లు, దివ్యాంగులు ఉపకరణాలు, సదరం సర్టిఫికెట్లు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు, బ్యాక్ లాగ్ పోస్టులు, పోలీస్, జీహెచ్ఎంసీ, ఎండోమెంట్, ఆర్టీసీ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాల్లో నాలుగు శాతం రిజర్వేషన్లు అమలు తదితర అంశాల కోసం విజ్ఞప్తులు వచ్చినట్టు వెల్లడించారు.

# త్వరలో ప్రభుత్వ పాఠశాలల్లో ఉచిత అల్పాహారం

### ఏకీకృత పాఠశాలలతో కులమత భేదాలు దూరం..

### దేశంలో భూసంస్కరణలు తెచ్చిన నేత బూర్గుల రామకృష్ణారావు

### మొగిలిగిద్ద పాఠశాల 150 యేళ్ల వార్షికోత్సవంలో

### ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



విద్యార్థులతో కలిసి భోజనం చేస్తున్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**షాద్‌నగర్, జనవరి 30, ప్రభాతవార్త :** అక్షరంతోనే అభ్యుదయం వస్తుంది.. అక్షరమే మనిషి జీవితాన్ని మారుస్తుంది.. జ్ఞానం ముందు ఏ ఆస్తి పనికిరాదు.. అందుకే విద్యాభివృద్ధికే ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుంది. అని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ఫరూక్ నగర్ మండలం మొగిలిగిద్ద జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 150వ వార్షికోత్సవ వేడుకలలో రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్థిక పరిస్థితి అనుకూలిస్తే ప్రభుత్వ పాఠశాలల్లో ఉచితంగా అల్పాహారం ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ ఆలోచన చేస్తుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజక వర్గంలో అల్పాహార పథకం పైలెట్ ప్రాజెక్టు కింద ఇప్పటికే ప్రారంభించామని వివరించారు. మా సంకల్పం గొప్పది ఆర్థిక పరిస్థితులు అనుకూలిస్తే, అన్ని వనరులు సమకూరితే తప్పకుండా ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం పథకం ప్రవేశపెడతామని తెలిపారు. ఎదిగే వయసులో పిల్లలకు సరైన ఆహారం లేక పరిపూర్ణంగా ఎదగలేక పోతున్నారనే ఆలోచనతో ప్రభుత్వం ఈ దిశగా ఆలోచన చేస్తుందని తెలిపారు. కామన్ స్కూల్ విధానం ఉంటేనే సమాజం ఉమ్మడి కుటుంబం గా ఎదుగుతుంది చిన్ననాటి నుంచే అందరం కలిసిపోయాం అనే భావన కులం, మతం, ధనిక , పేద తేడా లేదన్న నిర్మాణాత్మక ఆలోచన సమాజంలో పెరుగుతుందనే ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తుందని తెలిపారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా మొట్ట మొదటిసారి ఒక్కో పాఠశాలను 25 ఎకరాలు విస్తీర్ణంలో 200 కోట్ల బడ్జెట్ తో రాష్ట్రవ్యాప్తంగా 100 నియోజకవర్గాల్లో 20వేల కోట్లు వెచ్చిస్తూ ఒకేసారి నిర్మాణాలు ప్రారంభించామని వివరించారు.

**సంక్షేమాల్లో ముందడుగు..**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక సంక్షేమ కార్యక్రమాలలో ముందడుగు వేసిందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే 15 రోజుల వ్యవధిలోనే అధికారులతో నివేదిక తెప్పించుకొని డైట్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచామని తెలిపారు. హైదరాబాద్ చుట్టూ ఆధునిక ఆసుపత్రుల నిర్మాణం జరుగుతుంది, జిల్లా కేంద్రాల్లోని ప్రభుత్వ ఆసుపత్రులను ఆధునికరించామని వివరించారు. రాష్ట్రంలోని మహిళలందరికీ నాణ్యమైన చీరలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి పంపిణీ చేస్తున్నాం వారిని మహాలక్ష్ములుగా గౌరవిస్తున్నామని తెలిపారు. మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నాం మొదటి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందిస్తున్నామంటే అంతా నవ్వారు కానీ మేం పట్టుదలతో మొదటి ఏడాది 26 వేల కోట్ల వడ్డీలేని రుణాలకు సంబంధించిన చెక్కులను మహిళా సంఘాలకు పంపిణీ చేసి ఇది సాధ్యమని నిరూపించినట్లు వివరించారు. హైదరాబాద్ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి బూర్గుల రామకృష్ణారావు తీసుకున్న విప్లవాత్మక నిర్ణయాలు ఈ తరానికి తెలిసి ఉండకపోవచ్చు ఈ దేశంలో భూ సంస్కరణలకు ఆద్యుడు బూర్గుల రామకృష్ణారావు అని వివరించారు. దివంగత ముఖ్యమంత్రులు బూర్గుల రామకృష్ణారావు, మర్రి చెన్నారెడ్డితో పాటు ఉత్తరప్రదేశ్ మాజీ గవర్నర్ సత్యనారాయణ రెడ్డి, ప్రముఖ ప్రొఫెసర్ హ రగోపాల్ వంటి అనేకమంది ప్రముఖులను మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాల దేశానికి సమాజానికి అందించిందని తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ షాద్ నగర్ శాసనసభ్యులు వీర్లపల్లి శంకర్ ప్రొఫెసర్ హరగోపాల్ విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ సోమిరెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి, గ్రామ సర్పంచ్ కృష్ణయ్య అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్పర్సన్ బండారి సంతోష తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కేంద్రం తక్షణమే 'విబి జీరామ్‌జీ'ని రద్దు చేయాలి

### ఉపాధి హామీ చట్టం రక్షణకు 15 వరకు నిరసనలు

### సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన విబిజి రామ్‌జీ చట్టాన్ని రద్దు చేయాలని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. ఇప్పటి వరకు కొనసాగిన ఉపాధి హామీ పథకం చట్టం నిర్వీర్యానికి వ్యతిరేకంగా ఫిబ్రవరి 15 వరకు నిరసన కార్యక్రమాలను చేపట్టనున్నట్టు రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ తెలిపారు. సీపీఐ(ఎం)తోపాటు వామపక్ష పార్టీల సుదీర్ఘ పోరాటాల ఫలితంగా వచ్చిన మహాత్మా గాంధీ పేరుమీద ఉన్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని (ఎంజీఎన్‌ఆర్‌జీఏ) కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిందని.. దాని స్థానంలో విబిజి రామ్ జి పేరుతో కొత్త చట్టాన్ని తెస్తూ నిధుల కోత, పనిదినాల కోతకు కుట్ర చేసిందని మండిపడానడరు. కూలీల పొట్టగొట్టే కేంద్ర ప్రభుత్వ చర్యలను సీపీఐ(ఎం) తెలంగాణ రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని, పార్టీ కేంద్ర కమిటీ పిలుపులో భాగంగా ఎంజీఎన్‌ఆర్‌జీఏ చట్టాన్ని కాపాడుకోవడానికి శుక్రవారం(జనవరి30) నుండి ఫిబ్రవరి 15 వరకు రాష్ట్రవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో సభలు, ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని నిర్ణయించినట్టు తెలిపారు. నిరసన కార్యక్రమాల్లో ఉపాధి హామీ కార్మికులు, వ్యవసాయ కూలీలు, ప్రజా సంఘాల కార్యకర్తలు పాల్గొని జయప్రదం చేయాలన్నారు. పాత చట్టంలో 90శాతం నిధులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుంటే, కొత్త బిల్లులో రాష్ట్రాలపై 40 శాతం భారం మోపుతున్నారు.

దీంతో ఆర్థిక స్తోమత లేని రాష్ట్రాలు ఈ భారాన్ని భరించలేక పథకాన్ని ఆపేసే కుట్ర ఇందులో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. వ్యవసాయ సీజన్లో 60 రోజుల పని దినాలను తొలగించాలనే నిబంధన కూలీలను తిరిగి యజమానుల వద్ద తక్కువ వేతనానికి బానిసలుగా మార్చే కుట్ర అన్నారు.

ఈ కొత్త చట్టం వల్ల రాజ్యాంగం కల్పించిన 'పని హక్కు'ను కూలీలు కోల్పోతున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు 60 లక్షల మంది కూలీలు ఈ పథకంపై ఆధారపడి ఉన్నారని జాన్‌వెస్లీ తెలిపారు. కొత్త చట్టం వల్ల నిధులు, పనిదినాలు పూర్తిగా తగ్గిపోతాయని..ఈ నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే విబిజి రామ్ జి రద్దు చేయాలని, ఎంజిఎన్‌ఆర్‌జీఏ-2005 చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలని, పని దినాలను 200 రోజులకు పెంచడంతో పాటు, రోజువారీ వేతనం రూ.800లకు పెంచాలని, పట్టణ పేదలకు కూడా ఈ చట్టాన్ని వర్తింపజేయాలని, నిధులు మొత్తం కేంద్రమే భరించాలని, చట్టం అమలు బాధ్యత కేంద్రమే తీసుకోవాలని జాన్ వెస్లీ డిమాండ్ చేశారు.





గాంధీ మెడికల్ కాలేజీలో జరిగిన వార్షిక గ్రో పరిశోధనా సదస్సులో పాల్గొన్న వైద్య ప్రముఖులు

## గాంధీ మెడికల్ కాలేజీలో మొదటి వార్షిక గ్రో పరిశోధనా సదస్సు

**హైదరాబాద్ (సికిందరాబాద్), జనవరి 30, ప్రభాతవార్త:** గాంధీ మెడికర్ కాలేజీ అలుమ్ని మెడికల్ ఎడ్యుకేషనల్ సొసైటీ (జీఎంసీ,ఏఎంఈఎస్) ఆధ్వర్యంలో నిర్వహించిన మొదటి వార్షిక గాంధీ రిసెర్చ్‌ఆర్గనైజేషన్ వర్క్‌షాప్ (జీఆర్‌ఓ డబ్ల్యూ) పరిశోధనా సదస్సు ప్రారంభోత్సవం శుక్రవారం గాంధీ మెడికల్ కాలేజ్‌లోని స్వామి వివేకానంద ఆడిటోరియంలో ఘనంగా జరిగింది. ఈ సదస్సును కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయం (కేఎన్‌ఆర్‌యూ హెచ్ఎస్)) గౌరవ ఉపకులపతి డా. కె. రమేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. తన ప్రారంభ ప్రసంగంలో డా. రమేష్ రెడ్డి, వైద్య విద్యలో పరిశోధనకు ఉన్న ప్రాముఖ్యతను వివరించి, యువ వైద్యులు, విద్యార్థులు నాణ్యమైన పరిశోధనలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి తెలంగాణ ప్రభుత్వ వైద్య విద్యా సంచాలకులు డా. నరేంద్ర కుమార్, గాంధీ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా. కె. ఇందిర, గాంధీ మెడికల్ కాలేజ్ అలుమ్ని అసోసియేషన్ అధ్యక్షులు డా. లింగమూర్తి, జీఎంసీ అలుమ్ని మెడికల్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఖజానాదారు డా. సన్నీ డేవిస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే గాంధీ మెడికల్ కాలేజ్ ఉప ప్రిన్సిపాళ్లు డా. చంద్రశేఖర్, డా. రాజా రామ్, డా. రవి శేఖర్ రావు, సీనియర్ అధ్యాపకులు, అలుమ్ని సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో వేదపఠనం, దీప ప్రజ్వలన, స్వాగత ప్రసంగం నిర్వహించగా, అనంతరం పలువురు వక్తలు వైద్య విద్యలో పరిశోధన సంస్కృతి పెంపొందించాల్సిన అవసరాన్ని, యువ వైద్యులకు జీఆర్‌ఓడబ్ల్యూ వంటి వేదికలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ సదస్సును విజయవంతంగా నిర్వహించినందుకు జీఎంసీ, ఏఎంఎస్ వారు అభినందించారు. ఈ రెండు రోజుల సదస్సు ద్వారా వైద్య విద్యార్థులు, పీజీ విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం, అకాడెమిక్ ఉత్తమత, అంతర్జాతీయ స్థాయి సహకార పరిశోధనలకు ప్రోత్సాహం లభిస్తుందని వక్తలు తెలిపారు. జీఆర్‌ఓడబ్ల్యూ 2026 ప్రారంభోత్సవం గాంధీ మెడికల్ కాలేజ్ పరిశోధన మరియు వైద్య విద్యలో తన అగ్రగామి పాత్రను మరింత బలోపేతం చేసిన ఘట్టంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు.

## టి శాట్ డిజిటల్ కంటెంట్‌ను వినియోగించుకోండి

### పోస్టర్‌ను ఆవిష్కరించిన మంత్రి శ్రీధర్‌బాబు





ఎడ్‌సెట్ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు, చిత్రంలో భోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి, సాధిక్

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జనవరి 30, ప్రభాతవార్త:** టిసాట్ నెట్‌వర్క్ ఛానళ్ల ద్వారా ప్రసారం చేయనున్న ఎడ్‌సెట్ ప్రత్యేక శిక్షణ కార్యక్రమాల షెడ్యూల్ పోస్టర్‌ను రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఆవిష్కరించారు. సచివాలయంలోని తన ఛాంబర్‌లో టిసాట్ సీఈవో బోదనపల్లి వేణు గోపాల్ రెడ్డితో కలిసి ఆయన ఈ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్‌బాబు మాట్లాడుతూ, ఎడ్‌సెట్‌లో ఉన్నత ర్యాంకులు సాధించేందుకు టిసాట్ అందిస్తున్న నాణ్యమైన డిజిటల్ కంటెంట్‌ను బీఈడీ అభ్యర్థులు సద్వినియోగం చేసు కోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంద న్నారు. టిసాట్ కంటెంట్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌ల ద్వారా కూడా అందుబాటులో ఉండడం వల్ల గ్రామీణ ప్రాంతాల యువతకు విశేష ప్రయోజనం చేకూరుతుం దన్నారు.

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించే అన్ని పోటీ పరీక్షలకు టిసాట్ అందించే డిజిటల్ కంటెంట్‌ను ఉపయోగించు కోవాలని సూచించారు. మే నెలలో జరగనున్న ఎడ్‌సెట్ పరీక్షను దృష్టిలో ఉంచుకొని, అభ్యర్థులను సిద్ధం చేసేందుకు ఫిబ్రవరి 2 నుంచి మే 11 వరకు రోజుకు నాలుగు గంటల చొప్పున మొత్తం 392 ఎపిసోడ్‌లను ప్రసారం చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. బయాలజీ, ఫిజికల్ సైన్స్, మాథమెటిక్స్, సోషల్ స్టడీస్, ఇంగ్లిష్, తెలుగు సబ్జెక్టులతో 98 రోజుల పాటు టిసాట్ విద్య, నిపుణ ఛానళ్లతోపాటు టిసాట్ యాప్, యూట్యూబ్ ద్వారా ఈ కార్యక్రమాలు ప్రసారం కానున్నట్లు టీసాట్ సీఈవో బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. పోటీ పరీక్షలకు అవసరమైన డిజిటల్ కంటెంట్ అందించడంలో కృషి చేస్తున్న టిసాట్ సీఈవోని మంత్రి శ్రీధర్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో టిసాట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.డి. సాధిక్ పాల్గొన్నారు.

## డైరెక్టర్ తేజ కుమారుడిపై బెదరింపుల కేసు నమోదు

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జనవరి 30, ప్రభాతవార్త:** ప్రముఖ సినీ దర్శకుడు తేజ అలియాస్ ధర్మ తేజ కుమారుడు అమితోవ్ తేజతోపాటు మరో నలుగురిపై జూబ్లీహిల్స్ ఠాణాలో కేసు నమోదైంది. స్టాక్ ట్రేడింగ్ పేరిట బెదిరింపులు, డబ్బుల వసూళ్లకు పాల్పడ్డారనే ఆరోపణలతో ఈ కేసు నమోదైంది. జూబ్లీహిల్స్ పోలీసుల కథనం ప్రకారం.. మోతీనగర్‌కు చెందిన కె. ప్రణీత్ (35)కు 2025 ఏప్రిల్‌లో వ్యాపారవేత్త అమితోవ్ తేజతో పరిచయం ఏర్పడింది.

తన తల్లి శ్రీవల్లి తేజ డీమ్యాట్ ఖాతాను నిర్వహణ వ్యవహారంలో తేజ వారిని సంప్రదించారు. తేజ తరుపున ట్రేడింగ్ పేరిట జరిగిన లావాదేవీల వల్ల ప్రణీత్‌కు దాదాపు రూ. 11 లక్షల నష్టం వాటిల్లింది. నష్టం వచ్చిన తర్వాత ట్రేడింగ్ కొనసాగించాలని, నష్టాన్ని పూడ్చేందుకు ఓటీపీలను పంచుకోవాలని ప్రణీత్‌పై అమితోవ్ ఒత్తిడి తీసుకొచ్చాడు. మే 24న అమితోవ్ తేజ అనుచరులు మణికుమార్, సి. రామ్‌నాథ్ రెడ్డి, ఎ. లక్ష్మీ ‍ ‍మ్రకాంత్ రెడ్డిలు ప్రణీత్‌ను బలవంతంగా తేజ నివాసానికి తీసుకెళ్లి ఖాళీ చెక్కులు, ప్రామిసరీ నోట్లు, స్టాంప్ పేపర్లపై సంతకాలు చేయించారు. విషయాన్ని బయటకు చెబితే తీవ్ర పరిణామాలు ఉంటాయని బెదిరింపులకు పాల్పడ్డారు. అతనితోపాటు అతని భార్యను సైతం ఫ్లాట్ అమ్మకానికి సంబంధించిన పత్రాలపై బలవంతంగా సంతకం చేయించారు. ఈ వ్యవహారంలో ప్రణీత్ 17వ అదనపు ఛీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టును ఆశ్రయించగా కేసు నమోదు చేయాలని కోర్టు జూబ్లీహిల్స్ పోలీసులను ఆదేశించింది. ఈ మేరకు పోలీసులు అమితోవ్ తేజ, శ్రీవల్లి, మణికుమార్, రామ్‌నాథ్, లక్ష్మీ ‍ ‍మ్రకాంత్‌లపై బీఎన్ఎస్ సెక్షన్లు 113, 125, 127(1), 130, 135, 136, 308, 322, 324(1), 335, 351(1), 175(3) కింద కేసు నమోదు చేశారు.

ఇదిలా ఉండగా, ఇదే కోర్టు ఆదేశాల మేరకు జనవరి 12న జూబ్లీహిల్స్ పోలీసులు అమితోవ్ తేజ ఫిర్యాదుపై ప్రణీత్, ఆయన భార్య అనూషపై మరో కేసు నమోదు చేశారు. ట్రేడింగ్ లాభాల పేరిట మోసం చేసి రూ. 72 లక్షలు కాజేశారని, ఫ్లాట్‌కు సంబంధించిన పరిహార ఒప్పందాన్ని ఉల్లంఘించారని ఆ కేసులో ఆరోపణలు ఉన్నాయి. ఈ రెండు కేసులను పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## దళిత విద్యార్థిని మృతికి బాధ్యులను అరెస్ట్ చేయాలి

### ధర్నాలో దళిత బహుజన విద్యార్థి సంఘాల నాయకుల డిమాండ్





ఇంటర్మీడియట్ బోర్డు వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

**హైదరాబాద్ (నాంపల్లి), జనవరి 30, ప్రభాతవార్త :** వెస్ట్ మారేడ్‌పల్లి ప్రభుత్వ బాలిక కళాశాలలో దళిత విద్యార్థిని జి.వర్షిణి మృతికి బాధ్యులను వెంటనే అరెస్టు చేయాలని దళిత బహుజన విద్యార్థి సంఘాల నాయకులు జస్టిస్ ఫర్ వర్షిణి పేరుతో ఇంటర్మీడియట్ బోర్డు వద్ద పెద్దయెత్తున ధర్నాకు దిగారు.

ముఖ్య బాధ్యులు మధుర, శ్రీలక్ష్మి, ప్రిన్సిపాల్ డి.నాగమణిలను తక్షణమే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వర్షిణి తల్లి జి.మాలితతోపాటు దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ఇ.గణేష్, దళిత హుజన పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ నిమ్మల శ్రీహరి, బిఎస్‌పి సికిందరాబాద్ ముషీరాబాద్ ఇన్‌చార్జీలు విశ్వ మహారాజ్, ఈశ్వర్ తదితర నాయకులు పాల్గొని మృతురాలు ఎస్సీ మాదిగ కావడం వల్లనే బహిరంగంగా తోటి విద్యార్థుల ముందు అవమానించడం వల్లనే చనిపోయిందని ఆరోపించారు.

దళిత విద్యార్థులపై పలు వేధింపులు జరిగినా ప్రిన్సిపాల్ పట్టించు కోకపోవడం వల్లనే వర్షిణి మృతి ఘటన జరిగిందన్నారు. ఈ దుర్ఘటనపై ఇంటర్మీ డియట్ కమిషనర్ కానీ ఆర్‌జెడి, డిఐఈఓలు ఇంతవరకు స్పందించక పోవడం దురదృష్టకరమని వెంటనే న్యాయ విచారణ జరిపించి ఆమె మృతికి కారకులను అరెస్టుచేసి వర్షిణి కుటుంబానికి రూ. 50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం హైకోర్టు అడ్వొకేట్ డా. వి.ఎల్.రాజు, పి.మోహన్‌రావు నేతృత్వంలో బోర్డు కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు.



సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలిని నిమ్స్‌కు తరలిస్తున్న చిన్నారెడ్డి

## ప్రజావాణికి వచ్చి సొమ్మసిల్లి పడిపోయిన వృద్ధురాలు

### దగ్గరుండి అంబులెన్స్‌లో తరలించిన చిన్నారెడ్డి

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 30,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సిఎం ప్రజావాణికి వచ్చిన దాసోజు కమలమ్మ(94) సొమ్మసిల్లి పడిపోయింది. వెంటనే గమనించిన సిబ్బంది అంబులెన్స్‌లో వృద్ధురాలును నిమ్స్‌కు తరలించారు. ఈ సంఘటన పట్ల చలించిన సిఎం ప్రజావాణి ఇంచార్జి డా.జి.చిన్నారెడ్డి వృద్ధురాలికి సపర్యలు చేసి దగ్గరుండి అంబులెన్స్‌లో ఎక్కించి నిమ్స్ డైరెక్టర్ డాక్టర్ బీరప్పకు ఫోన్ చేసి మెరుగైన చికిత్స అందించాలని సూచించారు. వృద్ధురాలు జనగామ జిల్లా లింగాల ఘనపురం మండలం కళ్లెం గ్రామస్థురాలు. నిమ్స్‌కు తరలించిన అనంతరం వృద్ధురాలు కోలుకున్నారు.

## సిఎం ప్రజావాణికి అందిన దరఖాస్తులు 433

**హైదరాబాద్ (బేగంపేట) జనవరి 30,ప్రభాతవార్త:** మహాత్మా జ్యోతిబా పూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన సీఎం ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 433దరఖాస్తులు అందాయి. వీటిలో పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ది శాఖకు సంబంధించి 131దరఖాస్తులు, రెవెన్యూ శాఖకు సంబంధించి 38దరఖాస్తులు, ఇందిరమ్మ ఇళ్ల కోసం 189దరఖాస్తులు,ప్రవాసీ ప్రజావాణీకి 01దరఖాస్తు, ఇతర శాఖలకు సంబంధించి 74దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు.

సీఎం ప్రజావాణీ ఇంచార్జి,రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ ఛైర్మన్ డా.జి.చిన్నారెడ్డి,స్టేట్ నోడల్ అధికారి దివ్యదేవరాజన్ దరఖాస్తులు స్వీకరించి ప్రజల సమస్యలు విని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పలు సమస్యలు పరిష్కరించారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సూర్యప్రకాష్ ,ఏసీపీ ఉమేందర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



శుక్రవారం మేడారం జాతరలో పాల్గొన్న డిజిపి శివధర్‌రెడ్డి, చిత్రంలో మంత్రి సీతక్క తదితరులు

# మేడారం జాతరలో పాల్గొన్న డిజిపి శివధర్‌రెడ్డి

## గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్కలతో కలిసి వనదేవతలకు మొక్కులు చెల్లింపు

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** డిజిపి శివధర్ రెడ్డి శుక్రవారం మేడారం జాతరను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడకు విచ్చేసిన గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మకు ఆయన స్వాగతం పలికారు. అనంతరం గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ, మంత్రి సీతక్కతో కలిసి వన దేవతలకు మొక్కులు చెల్లించారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ మేడారం జాతరలో ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా భారీ బందో బస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో పాటు, పిల్లలు తప్పిపోతే కనుగోనేందుకు క్యూ ఆర్ కోడ్ టిజి క్వెస్ట్, డ్రోన్ వ్యవ స్థలు ఎంతో మేలు చేసిందని ఆయన తెలిపారు. మేడారంలో 30 కిలోమీటర్ల మేరకు ప్రతీ అంగుళాన్ని పోలీసులు అనుక్షణం గమనిస్తూనే వున్నా రని, ఈ క్రమంలోనే అంతా అనుకున్నట్లుగా సవ్యంగా సాగుతోందని డిజిపి తెలిపారు, శాంతి భద్రతల కోసం 13 వేల మంది పోలీసులను మోహ రించామని, వాహనాల పార్కింగ్ కోసం రెండు వేల ఎకరాల లో 37 పార్కింగ్ కేంద్రాలను నెలకొల్పామని ఆయన తెలిపారు. ఈ జాతరలో 450 సిసి కెమెరాలను ఏర్పాటు చేశామని వీటిని హైదరాబాద్ కమాండ్ కంట్రోల్‌కు అనుసంధానం చేసి అక్కడి నుంచి పర్యవేక్షి స్తున్నామని డిజిపి తెలిపారు. డిజిపి వెంట మల్టీ జోన్ 1 ఐజి చంద్రశేఖర్ రెడ్డి, ములుగు ఎస్‌పి సుధీర్ రాంనాథ్ తదితరులు పాల్గొన్నారు.



పరిశీలిస్తున్న జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు

# గుట్టుచప్పుడు కాకుండా గుడి వెనుక గంజాయి!

## 600 మొక్కలు, 15 కిలోల ఎండు గంజాయి స్వాధీనం

### టాస్క్‌ఫోర్స్ మెరుపు దాడి, కేసు నమోదు

**నారాయణఖేడ్, జనవరి 30, ప్రభాతవార్త:** రాజు వేషంలో మాయలు చేస్తున్న ఓ బాబా గుడి వెనకాల గుట్టు చప్పుడు కాకుండా మూడు గుంటల్లో గంజాయి మొక్కలను పెంచుతున్నాడు. రహస్య సమాచారం మేరకు హరికిషన్ మెదక్ డిసి నవీన్ చంద్ర జిల్లా ప్రొవిజన్ అండ్ ఎక్సైజ్, టాస్క్ ఫోర్స్ పోలీసులు శుక్రవారం మెరుపు దాడిచేసి గుట్టుచప్పుడు కాకుండా విటలేశ్వర మందిరం వెనుక భాగంలో 3 గుంటలో బంతి అంతర్ పంటలో సాగు చేస్తు న్న గంజాయి మొక్కలను ఎక్సయిజ్ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ పోలీస్ లు ధ్వంసం చేసిన సంఘటన సంగారెడ్డి జిల్లాలో చోటుచేసుకుంది.సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం పంచగామా గ్రామ శివారులోని విటలేశ్వర టెంపుల్ అధిపతి నాగన్నా మహరాజ్ రహస్యంగా భక్తి ముసుగులో గంజాయి సాగుచేస్తున్నారు. రహస్య సమాచరాం మేరకుఎక్సయిజ్ డిస్టిక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి 600 గంజాయి మొక్కలను ధ్వంసం చేశారు..గుడిలో నిల్వ ఉంచిన 5 బస్తాల్లో సుమారు 15 కేజీ ల ఎండు గంజాయిని సైతం స్వాధీనం చేసుకొని కేస్ నమోదు చేశారు. రూపాయలు లక్షకుపైగా నగదు, గంజాయి విత్తనాలు గూడ స్వాధీనం చేసుకున్నారు. సాగు చేస్తున్న నాగప్పా మహారాజును అదుపులో తీసుకోని అరెస్టుచేశారు. కేస్ నమోదు చేసుకొని పూర్తి సమాచారం సేకరిస్తున్నారు.దీని విలువ మొత్తం 70 లక్షలు ఉన్నట్లు అధికారులు వెల్లడించారు.

# టెట్-2026 ప్రాథమిక కీ విడుదల

## 1 వరకు అభ్యంతరాల స్వీకరణ

### ఫిబ్రవరి రెండో వారంలో ఫలితాలు వెల్లడి

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్)-2026 పరీక్షలు ప్రశాంతంగా ముగియగా.. శుక్రవారం ఇందుకు సంబంధించిన ప్రాథమిక కీని టిజి సెట్ ఛైర్మన్, పాఠశాల విద్య డైరక్టర్ నవీన్ నికోలస్ విడుదల చేశారు. ప్రాథమిక కీపై అభ్యర్థులకు ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఫిబ్రవరి 1 సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నెల 3న ప్రారంభమైన టెట్-2026 పరీక్షలు 20తో ముగిశాయి. పరీక్షలకు సరాసరి 82.09 శాతం మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకి కూడా టెట్ తప్పనిసరి అంటూ సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ఇప్పటికే ఉపాధ్యాయ వృత్తిలో ఉన్న టీచర్లు టెట్ పరీక్షకు హాజరయ్యారు.

# అమెరికా ఫెడ్ రిజర్వు చీఫ్‌గా కెవిన్ వార్ష్

**వాషింగ్టన్, జనవరి 30:** అమెరికా సెంట్రల్ బ్యాంకు ఫెడ్‌రిజర్వు కొత్తచీఫ్‌గా కెవిన్ వార్ష్ నియామకం ఖరారయింది. ప్రస్తుత ఛైర్మన్ జెరోమ్‌పావెల్ నాలుగేళ్ల కాలం మేనెలతో ముగుస్తుంది. మాజీ ఫెడ్ గవర్నర్‌గాపనిచేసిన వార్ష్‌ను ఫెడ్‌చీఫ్ పదవికి ట్రంప్ ఎంచుకున్నారు. ఈమేరకు అధికారికంగా కూడా ప్రకటించారు. జెరోమ్‌పావెల్‌పై ట్రంప్ ఇటీవలికాలంలో అనేకసార్లు విమర్శలుచేయడంతోపాటు వడ్డీరేట్లపై పావెల్‌ను తరచూ ఆరోపిస్తూ వచ్చారు. దీనితోనే ఈసారి ఫెడ్‌చీఫ్ పదవిలో మార్పులు తప్పవని అందరూ భావించారు. అయితే ఇపుడు వార్ష్ నియమాకంతో ఫెడ్‌రిజర్వు స్వయంప్రతిపత్తి ట్రంప్‌చేతుల్లోకి వెళుతుందా అన్న ప్రశ్నలున్నాయి. ఫెడ్‌భవనాలకు చేసిన మరమ్మతులు, ఆధునీకరణ పనులపై దాఖలయిన క్రిమినల్ విచారణలో ఆయన సెనెట్‌సభ్యులముందు వాగ్మూలం కూడా ఇచ్చారు. జస్టిస్ డిపార్టుమెంట్ పావెల్ వైఖరితో విచారణకు ఆదేశించింది. ఫెడ్ గవర్నర్‌గా 2006 నుంచి 2011వరకూ కెవిన్ వార్ష్‌పనిచేసారు. ట్రంప్ తన సోషల్‌మీడియాలో కెవిన్‌రాకతో ఒక గొప్ప ఫెడ్‌ఛైర్మన్ ఉత్తమ ఛైర్మన్ వస్తున్నారని ప్రశంసించారు. అయితే ఆయన నియామకాన్ని సెనెట్ ఆమోదించాల్సి ఉంది. దీనితో సుదీర్ఘజాప్యం జరిగేందుకు కూడా అవకాశం లేకపోలేదు. 55 ఏళ్ల ఆర్థికవేత్త అయిన వార్ష్‌కు ఆర్థికరంగంపై అపార అనుభవం ఉందంటారు. ఫెడ్ టాప్‌జాబ్‌కు ట్రంప్ వచ్చినతర్వాతనే ఆయన పేరు మారుమోగింది. ద్రవ్యోల్బణంపైనా, ఎక్కువ వడ్డీరేట్లను సానుకూలంగాను ఆయన కొనసాగారు. అయితే ఇటీవలికాలంలో సమీపభవిష్యత్తులో తక్కువ వడ్డీరేట్లు అవసరమని కూడా వ్యాఖ్యలుచేసారు. కెవిన్ నియామకాన్ని ప్రకటించిన ట్రంప్ వైఖరిని స్వపక్షీయులే వ్యతిరేకిస్తున్నారు. థామ్ టిల్లిస్ సెనెట్ బ్యాంకింగ్‌కమిటి సభ్యుడుగా ఉన్న ఆయన పావెల్‌పై ఉన్న లీగల్‌కేసు పరిష్కారం అయ్యేంతవరకూ మరొకరిని నియమించడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తామని ప్రకటించారు.

# జాతిపిత బాటలో మరింత ముందుకు

## రాజ్‌ఘాట్‌లో ఘనంగా నివాళులర్పించిన రాష్ట్రపతి ముర్ము, ప్రధాని మోడీ, పలువురు కేంద్రమంత్రులు, ఎంపిలు

**న్యూఢిల్లీ, జనవరి 30:** నేడు జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా పలువురుప్రముఖులు ఘననివాళి అర్పించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్రమోడీ ఇతర కేంద్ర మంత్రులు, విపక్ష నాయకులు పలువురు రాజ్‌ఘాట్‌లో మహాత్మాకు ఘన నివాళులర్పించారు. 1948 జనవరి 30న ఢిల్లీలోని బిర్లా భవన్(ప్రస్తుతం గాంధీ స్మృతి)లోని ప్రార్థనా సమావేశంలో నాథూరాం గాడ్సే కాల్పులు జరపడంతో మహా త్ముడు ప్రాణాలు కోల్పోయారు. ఈ రోజును దేశవ్యాప్తంగా అమరవీరుల సంస్మరణ దినంగా పాటిస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ జాతిపిత మహాత్మా గాంధీకి ఘన నివాళులు అర్పించారు. మోడీ మాట్లాడుతూ జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా ఆయనకు నా హృదయపూర్వక నివాళులు అర్పిస్తున్నాను. పూజ్య బాపు ఎల్లప్పుడూ స్వదేశీని నొక్కిచెప్పారు. ఇది అభివృద్ధి చెందిన, స్వావలంబన భారతదేశం కోసం మన సంకల్పానికి మూలస్తంభం కూడా. ఆయన వ్యక్తిత్వం, విజయాలు ఎల్లప్పుడూ మన దేశస్థులను విధి మార్గాన్ని అనుసరించడానికి ప్రేరేపిస్తాయని సోషల్ మీడియా ఖిఎక్స్ఖి వేదికగా పేర్కొన్నారు. గాంధీ వర్ధంతి వేళ భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ప్రాణాలర్పించిన అమరవీరులందరినీ స్మరించుకుంటారు. ఈ ఏడాది మహాత్ముని 78వ వర్ధంతి సందర్భంగా దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాలు జరుగుతున్నాయి. రాజ్ ఘాట్ వద్ద అధికారిక నివాళులు, ప్రార్థనా కార్యక్రమాలు జరిగాయి. ఆయా రాష్ట్రాల్లో ముఖ్యమంత్రులు, గవర్నర్లు, ప్రజాప్రతినిధులు బాపు సమాధుల వద్ద ఘన నివాళులర్పిస్తున్నారు. మహాత్మా గాంధీ జీవితం అహింస, సత్యాగ్రహం, స్వదేశీ, సర్వోదయం వంటి సూత్రాలతో నిండినది. హే రామ్ అంటూ ప్రాణాలు విడిచిన ఆ మహానుభావుడి ఆదర్శాలు ఇప్పటికీ ప్రపంచానికి శాంతి, సమానత్వం మార్గాన్ని చూపుతున్నాయి. ఆయన మార్గమే దేశ భవిష్యత్తుకు శిరోధార్యంగా నిలుస్తోంది. మహాత్మా గాంధీ ఒక వ్యక్తి కాదు, కానీ ఒక ఆలోచన ఒక సామ్రాజ్యం అని లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ అన్నారు. హింస, భయం కంటే అహింస, ధైర్యం ఎంతో గొప్పవి అనే ప్రాథమిక మంత్రాన్ని మహాత్ముడు మనకు ఇచ్చారని రాహుల్ చెప్పారు.



# క్యూబాకు చమురు విక్రయిస్తే.. టారిఫ్‌లు విధిస్తా : ట్రంప్ హెచ్చరిక

**వాషింగ్టన్, జనవరి 30:** క్యూబా లక్ష్యంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఆ దేశానికి చమురు విక్రయించే ఏ దేశంపైనైనా టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఉత్తర్వులపై ఆయన సంతకం కూడా చేశారు. క్యూబా విషయంలో జాతీయ అత్యవసర పరిస్థితి కింద ట్రంప్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆ దేశ ప్రభుత్వం అమెరికా జాతీయ భద్రతకు, విదేశాంగ విధానానికి తీవ్రమైన ముప్పుగా మారిందని పేర్కొన్నారు. ఈ తాజా ఉత్తర్వులు శుక్రవారం అర్ధరాత్రి నుంచి అమలులోకి రానున్నాయి. ట్రంప్ తాజా చర్య మెక్సికోపై ఒత్తిడి పెంచనుంది. క్యూబా ప్రభుత్వం నుంచి దూరం కావాలని దానిపై ట్రంప్ ఒత్తిడి చే స్తున్నారు. ఇటీవల మెక్సికో దేశాధ్యక్షురాలు క్లాడియా షేన్‌బామ్ మాట్లాడుతూ.. క్యూబాకు చము రు రవాణాను తాత్కాలికంగా నిలిపివేసు_్నట్లు పేర్కొన్నారు. అయితే, అమెరికా ఒత్తిడి కారణంగా ఈ నిర్ణయం తీసుకోలేదని ఆమె స్పష్టం చేశారు.

**కెనడా విమానాలపై 50 శాతం టారిఫ్‌లు**

అమెరికా-కెనడాల మధ్య సంబంధాలు మరింత దెబ్బతిన్నాయి, కెనడాపై ట్రంప్ మరోసారి టారిఫ్‌ల బెదిరింపులకు పాల్పడ్డారు. అమెరికాలోకి దిగుమతయ్యే కెనడాకు చెందిన విమానాలపై 50 శాతం టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. జార్జియా కేంద్రంగా పనిచేస్తున్న అమెరికాకు చెందిన గల్ఫ్‌స్ట్రీమ్ ఏరోస్పేస్ జెట్‌లకు సర్టిపై చేసేందుకు కెనడా నిరాకరించిందని ట్రంప్ ట్రూత్ సోషల్‌లో పేర్కొన్నారు. దీన్ని వెంటనే సరిదిద్దుకోకపోతే.. టారిఫ్‌లు విధిస్తానని హెచ్చరించారు. వీటిపై కెనడా ఇంకా స్పందించలేదు. కాగా.. ఇటీవల చైనాతో ట్రేడ్ డీల్‌పై ముందుకెళ్తే ఆ దేశ దిగుమతులపై 100 శాతం సుంకాలు విధిస్తానని ట్రంప్ హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో మరోసారి హెచ్చరికలు చేయడం గమనార్హం.

# ఆఫీసులోనే కాన్ఫిడెంట్‌గ్రూప్ ఫౌండర్ ఆత్మహత్య

**బెంగళూరు, జనవరి 30:** ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ కాన్ఫిడెంట్ గ్రూప్ వ్యవస్థాపకుడు, చైర్మన్ డాక్టర్ సీజే రాయ్ శుక్రవారంనాడు సెంట్రల్ బెంగళూరులోని తన కార్యాలయంలో ఆత్మహత్య చేసుకున్నారు. ఆదాయపు పన్ను శాఖ ఆయన కార్యాలయంపై దాడులు జరుపుతున్న సమయం లోనే ఆయన ఆత్మ హత్యకు పాల్పడటం తీవ్ర సంచలనం సృష్టించింది. రివాల్వ ర్‌తో కాల్చుకుని ఆయన ఆత్మహత్యకు పాల్పడ్డారు. అత్యవసర వైద్య సహాయం



అందించినప్పటికీ ఆయన ప్రాణాలను కాపాడలేకపోయారు. పోలీస్ కమిషనర్ సీమంత్ కుమార్ ఘటనా స్థలికి చేరుకుని ఘటనపై విచారణ జరుపుతున్నారు. ఘటన సమయంలో ఆయన తన కార్యా లయంలో ఒంటరిగా ఉన్నట్టు తెలుస్తోంది. ఆత్మహత్యకు కారణం ఏమిటనేది కానీ, సూసైడ్ నోట్ విషయం కానీ వెంటనే తెలియలేదు. వివరాల కోసం రాయ్ వ్యక్తిగత సిబ్బంది, కుటుంబ సభ్యులను పోలీసులు ఆరా తీస్తుర్న్ను. ఫోరెన్సిక్ నిపుణులు ఘటనా స్థలికి చేరుకున్నారు. ఆత్మహత్య కేసుగా రిజిస్టర్ చేసుకున్నామని, వాస్తవాలు వెల్లడయ్యేంత వరకూ ఎలాంటి వదంతులు సృష్టించవద్దని ప్రజలకు పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఏభైఏడేళ్ల సీజే రాయ్ 2005లో కాన్ఫిడెంట్ గ్రూప్‌ను ప్రారంభించి కీలకమైన రియల్ ఎస్టేట్ డవలపర్‌గా గుర్తింపు పొందారు. ముఖ్యంగా కర్ణాటక, కేరళలో వందలాది ప్రాజెక్టులు చేపట్టారు. యూఏఈలో కూడా వాణిజ్య కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. రియల్ ఎస్టేట్‌తో పాటు మౌలిక సదుపాయాలు, ఆతిథ్యం, విద్య, విమానయానం, రిటైల్, వినోదం, అంతర్జాతీయ వాణిజ్య విస్తరణలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.

# మహారాష్ట్ర డిప్యూటీ సిఎంగా సునేత్ర పవార్!

## నేటి మధ్యాహ్నం లాంఛనంగా పదవీప్రమాణం

**ముంబయి,జనవరి 30:** మహారాష్ట్ర ఎన్సీ పిలో రాజకీయ పరిణామాలు శరవేగంగా మారిపోతు న్నాయి. ఎన్సీపీ శాసనసభా పక్ష నేతగా దివంగత నేత అజిత్‌పవార్ సతీమణి ప్రస్తుత రాజ్యసభ ఎంపి సునేత్రా పవార్‌ను ఎన్నుకోను న్నారు. అలాగే శనివారమే ఆమె అజిత్‌స్థానంలో డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారంచేస్తారని పార్టీ వర్గాలు వెల్లడించాయి. శనివారం విధాన్‌భవన్‌లో మధ్యాహ్నం రెండు గంటలకు ఆమె పేరును ఖరారుచేస్తారు. తర్వాత వెంటనే సునేత్ర పవార్ డిప్యూటీ సీఎంగా ప్రమాణస్వీకారంచేస్తారని తెలుస్తోంది. ఇందుకు సంబంధించి రాజ్‌భవన్‌లో



ఏర్పాట్లు కూడాచేస్తున్నట్లు పార్టీనేతలే చెపుతున్నారు. మహారాష్ట్రలో మొట్టమొదటి మహిళా డిప్యూటి సీఎంగా సునేత్ర పవార్ ప్రమాణం చేస్తున్నారు. మహారాష్ట్ర మంత్రి చగన్‌భుజ్‌బల్ సునేత్ర తన భర్త పోస్టును చేపట్టే అవకాశం ఉందన్న సంకేతాలిచ్చిన కొద్ది గంటల్లోనే ఈపరిణామాలుచోటుచేసుకున్నాయి. పార్టీనేతలు, అనేకమంది మొత్తం ఆమెకు డిప్యూటి ఇవ్వాలని కోరుతున్నారని, ఈ డిమాండ్ న్యాయబద్ధమైన దేనని బుజ్‌బల్ పేర్కొన్నారు. సునేత్రపవార్ ప్రస్తుతంరాజ్యసభ ఎంపిగా ఉన్నారు. మహారాష్ట్ర అసెంబ్లీ, మండలిలో సభ్యులుకాదు. దీనితో పూణె జిల్లాలోని బారమతి స్థానం అజిత్‌పవార్‌ది కావడంతో ఇపుడు ఖాళీ అయింది. ఈ స్థానం నుంచి సునేత్ర పోటీచేసి గెలుస్తారన్న అంచనా లున్నాయి. మరోవైపు శాసనమండలిలో ఎన్సీపీ సభ్యులు ఒకరినిరాజీనామా చేయించడంద్వారా సునేత్రను ఎమ్మెల్సీ చేసి ఆపై డిప్యూటిగా పదవిలోకి తెస్తారన్న అంచనాలున్నాయి. ఇప్పటికే ప్రఫుల్‌పటేల్, చగన్‌భుజ్‌బల్ ఇతర సీనియర్‌నేతల బృందం మహారాష్ట్ర సీఎంను కలిసి అజిత్‌పవార్‌నిర్వహించినమంత్రిత్వశాఖలన్నీ కూడా ఎన్సీపీ నేతలకే ఉండాలని విజ్ఞప్తిచేసిన సంగతి తెలిసిందే.

# ఎపి జైళ్ల శాఖ డిజి అంజనీకుమార్ నేడు పదవీవిరమణ

## వైజాగ్‌లో ఘనంగా సన్మానించిన జైళ్ల శాఖ

**హైదరాబాద్, జనవరి 30, ప్రభాతవార్త:** ఎపి జైళ్ల శాఖ డిజి అంజనీ కుమార్ ఆయన సతీమణి వసుంధర సిన్హా (ముం బాయి ఐటి కమిషనర్)కు వైజాగ్‌లో శుక్రవారం ఆ రాష్ట్ర జైళ్ల శాఖ ఘనంగా సన్మానించింది. శనివారం నాడు ఆయన పదవీ విరమణ చేయనున్న సందర్భంగా జైళ్ల శాఖ అంజ నీ కుమార్ దంపతులకు ఈ సన్మాన కార్యక్రమాన్ని నిర్వ హించింది. ఈ సన్మాన సభలో జైళ్ల శాఖతో పాటు ఎపి పోలీసు శాఖకు చెందిన పలువురు ఉన్న తాధికారులు పాల్గొన్నారు. ఉమ్మడి ఎపి క్యాడర్‌కు చెందిన అంజనీ కుమార్ 1990 బ్యాచ్ ఐపిఎస్ అధికారి. ఉమ్మడి ఎపిలోని అనేక చోట్ల ఆ యన పనిచేశారు. రాష్ట్ర విభజన తరువాత ఎపి కేడర్‌కు కేటాయించినా కొన్ని కారణాల వల్ల తెలంగాణలో చేరారు. ఈ క్రమంలోనే అంజనీ కుమార్ హైదరాబాద్ పోలీసు కమిషనర్‌గా, ఎసిబి డిజిగా సేవలదించి తెలంగాణకు డిజిపిగా పనిచేశారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఎన్నికల కమిషన్ ఆయనను ఆకస్మికంగా బదిలీ చేసి రోడ్ సేఫ్టీ విభాగం డిజిపిగా నియమించింది. అనంతరం కేంద్ర ప్రభుత్వం ఎపికి కేటాయించగా ఏడాదిన్నర క్రితం ఆ రాష్ట్ర సర్వీసులో చేరి జైళ్ల శాఖ డిజిగా చేరారు. ముక్కుసూటి వ్యక్తిగా పనిచేసే అధికారిగా ఆయనకు పేరుంది. ఎక్కడ పనిచేసినా నిక్కచ్చి గా వ్యవహరించడం ఆయన ప్రత్యేకత. తెలంగాణ డిజిపిగా పనిచేసిన సమయంలో ఎన్నికలు సాఫీగా జరిగేందుకు ఆయన తనదైన శైలిలో వ్యవహా రించారు. 36 ఏళ్ల సుదీర్ఘ సర్వీసులో ఆయనకు అనేక అవార్డులు, కేంద్ర ప్రభుత్వం నుంచి రివార్డులు, పోలీసు పతకాలు అందాయి.




వైజాగ్‌లో ఎపి జైళ్ల శాఖ డిజి అంజనీకుమార్ ఆయన సతీమణి వసుంధర సిన్హాలకు సన్మానం జరిగిన దృశ్యం

# బాలికల రుతుక్రమ ఆరోగ్య హక్కును పరిరక్షించాలి

## ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లకు సుప్రీంకోర్టు ఆదేశం

### శానిటరీ పాడ్స్ ఉచితంగా పంపిణీ చేయాలి

**న్యూఢిల్లీ, జనవరి 30:** విద్యాసంస్థల్లో చదువుతున్న బాలికల రుతుక్రమ ఆరోగ్యాన్ని ప్రాథమిక హక్కుగా సుప్రీంకోర్టు గుర్తించింది. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే బాలికలకు ఉచితంగా బయోడిగ్రేడబుల్ శానిటరీ ప్యాడ్స్ అందుబాటులో ఉంచాలని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. బాలికల ఆరోగ్యం, గౌరవం, విద్యా హక్కుల పరిరక్షణకు ఇది తప్పనిసరి చర్య అని కోర్టు పేర్కొంది. జస్టిస్ జేబీ. పార్దివాలా, జస్టిస్ ఆర్. మహదేవన్‌లతో కూడిన ద్విసభ్య ధర్మాసనం ఈ మేరకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన దిశానిర్దేశాలు ఇచ్చింది. రుతుక్రమ ఆరోగ్య హక్కు అనేది రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 కింద వచ్చే జీవన హక్కులో భాగమని బెంచ్ వ్యాఖ్యానించింది. బాలికలకు సరైన సౌకర్యాలు లేకపోవడం వల్ల వారి చదువు, ఆరోగ్యం, గౌరవం దెబ్బ తింటాయని, ఇది సమానత్వ హక్కుకు కూడా విరుద్ధమని న్యాయస్థానం అభిప్రాయపడింది. పాఠశాలల్లో కేవలం శానిటరీ ప్యాడ్స్ అందించడం మాత్రమే కాకుండా,మౌలిక వసతుల విషయంలో కూడా కోర్టు కఠిన ఆదేశాలు జారీ చేసింది. ప్రతి పాఠశాలలో బాలికలు, బాలురకు విడివిడిగా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని తెలిపింది. దివ్యాంగులకు అనుకూలంగా ప్రత్యేక టాయిలెట్లు తప్పనిసరిగా ఉండాలని సూచించింది. టాయిలెట్లు, ఉచిత శానిటరీ ప్యాడ్స్ అందించ డంలో రాష్ట్రాలు విఫలమైతే వాటిని జవాబు దారులుగా నిలబెడతామని స్పష్టం చేసింది. 6వ తరగతి నుంచి 12వ తరగతి వరకు చదువుతున్న బాలికలకు ఈ విధానాన్ని సమగ్రంగా అమలు చేయాలని పిటిషన్‌లో కోరారు. ఈ కేసులో తుది తీర్పును సుప్రీంకోర్టు రిజర్వ్‌లో ఉంచింది.

# 'భవిష్యవాణి' శోభారాణి గుండెపోటుతో మృతి

**హైదరాబాద్ (కంటోన్మెంట్), జనవరి 30, ప్రభాతవార్త:** సికింద రాబాద్ కంటోన్మెంట్ ఓల్డ్‌మారేడ్ పల్లి డిగ్నిటీ హౌజింగ్ కాలనీలో నివాసం ఉం టున్న సులం శోబారాణి (69), గురువారం అర్ధరాత్రి మేడారంలోని సమ్మక్క సారలమ్మ గద్దె వద్ద గుండెపోటు తో మృతి చెందింది. ఈ నెల 27న కుటుంబసభ్యులతో వన దేవతలను దర్శించుకునేందుకు వెళ్లింది. గురువారం అర్ధరాత్రి 12 గంటలకు సమ్మక్క అమ్మవారిని దర్శించుకున్నాక సారల మ్మలను దర్శించుకునేందుకు గద్దెల వద్ద క్యూలో నిలబడగా తోపు లాట జరిగింది. అదే



సమయంలో ఆమెకు గుండెపోటు వచ్చింది. అక్కడి పోలీసులు, వైద్యులు అప్రమత్తమై వైద్య పరీక్షలు నిర్వహించేందుకు ప్రయత్ని స్తుండగా మృతి చెంది నట్లు డాక్టర్లు ధ్రువీకరించారు. మృతదేహాన్ని సికిందరాబాద్‌కు తరలించారు. ఓల్డ్ మారేడ్‌పల్లిలో రేణుక ఎల్లమ్మ దేవాలయంలో పనిచేస్తూ నిత్యం అమ్మవారికి పూజలు చేసేది. సికిందరాబాద్‌లో జరిగే బోనాల వేడుకల సందర్భంగా పచ్చికుండపై నిలబడి రంగం ఎక్కి భవిష్యవాని చెప్పేది. ఆమెకు ఇద్దరు కుమారులు గోపి, విశాల్, కుమార్తె మయూరి (మానస) ఉన్నారు.

# ఇరిగేషన్ శాఖను బిఆర్‌ఎస్ సర్వనాశనం చేసింది

## మంత్రి ఉత్తమ్ ధ్వజం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్, జనవరి30:** బీఆర్‌ఎస్ నేతలపై మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇరిగేషన్ శాఖను బీఆర్‌ఎస్ సర్వనాశనం చేసిందని ధ్వజమెత్తారు. ఢిల్లీ సీడబ్ల్యూసీ మీటింగ్ గురించి మాజీ మంత్రి హరీశ్‌రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని హితవు పలికారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని సవాల్ విసిరారు. శుక్రవారం ఢిల్లీ సీడబ్ల్యూసీ మీటింగ్‌లో మంత్రి ఉత్తమ్ పాల్గొన్నారు. ఈ సమావేశం ముగిసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. పోలవరం నల్లమల ప్రాజెక్టుపై చర్చ కు తెలంగాణ అధికారులు ఒప్పుకోలేదని మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తేల్చిచెప్పారు.



# విషమంగానే ఎక్సైజ్ కానిస్టేబుల్ సౌమ్య పరిస్థితి

**హైదరాబాద్ (జూబ్లీహిల్స్), జనవరి 30, ప్రభాతవార్త:** గంజాయి బ్యాచ్ జరిపిన దాడిలో నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్(నిమ్స్)లో చికిత్స పొందుతున్న ఎక్సయిజ్ కానిస్టేబుల్ గాజుల సౌమ్య(25) ఆరోగ్య పరిస్థితి ఇంకా విషమంగానే ఉందని నిమ్స్ వైద్యులు వెల్లడించారు. జనవరి 25న నిమ్స్‌లో చేరిన సౌమ్య ప్రస్తుతం రెస్పిరేటరీ ఐసీయూలో చికిత్స పొందుతున్నారని నిమ్స్ శుక్రవారం విడుదల చేసిన హెల్త్ బులిటెన్‌లో పేర్కొంది. ఆమె స్పృహలేని స్థితిలో లైఫ్ సపోర్ట్‌పై ఉన్నట్లు వైద్యులు తెలిపారు. గాయాల కారణంగా కాలేయం తీవ్రంగా దెబ్బతిని, అమోనియా స్థాయిలు అత్యధికంగా పెరిగినట్లు పేర్కొన్నారు. మెదడులో వాపు ఉన్నట్లు స్కానింగ్‌లో తేలిందని, దీనిని నియం త్రించేందుకు ప్రత్యేక చికిత్స అందిస్తున్నామన్నారు. అమ్మోనియా స్థాయిలను తగ్గించేందుకు డయాలసిస్‌తోపాటు ఇతర సహాయక చికిత్సలు కొనసాగు తున్నాయని వెల్లడించారు. రక్తపోటు స్థిరంగా లేకపోవడంతో రక్త ప్రసరణను నిలబెట్టేందుకు మందుల మోతాదును పెంచినట్లు తెలిపారు. మూత్రపిండాల పని తీరుకు డయాలసిస్ సహాయం అందిస్తుండగా, వెంటిలేటర్ కొనసాగు తోందన్నారు. గుండె పనితీరు ప్రస్తుతం సాధారణంగానే ఉందని వైద్యులు స్పష్టం చేశారు. అవసరమైన మేరకు రక్తం, ప్లేట్లెట్లు కూడా అందించినట్లు తెలిపారు. ఇటీవల రక్తపోటులో మార్పుల నేపథ్యంలో ఇన్ఫెక్షన్ అనుమానంతో యాంటీబయోటిక్ చికిత్సను అందిస్తున్నామన్నారు. సౌమ్యకు చికిత్స అందిస్తున్నామని, ఎమర్జెన్సీ మెడిసిన్, నెఫ్రాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, న్యూరాలజీ, న్యూరోసర్జరీ విభాగాల వైద్యుల సమన్వయంతో చికిత్స కొనసాగుతోందన్నారు.

# ముంబయి ఇండియన్స్‌పై గుజరాత్ గెలుపు

## 11 పరుగులతో గెలిచి ఎలిమినేటర్ మ్యాచ్‌కు సిద్ధం

### ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్‌గా జార్జియా వరేహం

**వదోదర, జనవరి 30:** మహిళా ప్రీమియర్‌లో హోరాహోరీగా జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ ఉత్కంఠ విజయంతో కల సాకారం చేసుకుంది. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(82 నాటౌట్) విధ్వంసంతో కంగారెత్తిపోయిన గుజరాత్ సంచలన ప్రదర్శనతో ముంబైకి చెక్ పెట్టింది. బౌండరీల మోతతో గుజరాత్ బౌలర్లను వణికించిన హర్మన్‌ప్రీత్ ఆఖరి ఓవర్లో 26 పరుగులు అసవసరమవ్వగా తొలి బంతికి ఆరు, మూడో బంతిని ఆఫ్‌సైడ్‌లో సిక్సర్‌గా మలిచింది. నాలుగో బంతికి సింగిల్ రావడంతో హర్మన్‌ప్రీత్ నాన్‌స్ట్రయిక్‌కు పరిమితవ్వగా డబ్ల్యూపీఎల్ చరిత్రలో ముంబైపై తొలి విజయం నమోదు చేసింది గుజరాత్. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో గుజరాత్ జెయింట్స్ కొత్త రికార్డును సాధించింది. టగ్ ఆఫ్ వార్ పోరులో ముంబై ఇండియన్స్‌కు షాకిచ్చి ఎలిమినేటర్‌కు దూసుకెళ్లింది. 168 పరుగుల ఛేదనలో ముంబైని అద్భుతంగా కట్టడి చేసిన గుజరాత్ 11 పరుగుల తేడాతో జయభేరి మోగించింది. ఈ లీగ్‌లో ముంబైని తొలిసారి ఓడించడమే కాకుండా నాకౌట్ దశకు అర్హత సాధించింది. భారీ ఛేదనలో ముంబైకి సోఫీ డెవినే ఆరంభంలోనే షాకిస్తూ ఓపెనర్ హీలీ మాథ్యూస్(6) బౌల్డ్ చేసింది. ఆ తర్వాత కష్వీ గౌతమ్ ఓవర్లో పెద్ద షాట్ ఆడాలనుకున్న సంజీవన్ సంజన(26)ను భారతి పెవిలియన్ పంపింది. ఆ తర్వాత నాట్ సీవర్ బ్రంట్(2) సైతం బిగ్ షాట్ ఆడి బౌండరీ లైన్ వద్ద



అనుష్క చేతికి చిక్కింది. 82కే నాలుగు వికెట్లు కోల్పోయిన ముంబైని కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(82 నాటౌట్), అమేలియా కేర్(20) ఆదుకున్నారు. ప్రమాదకరంగా మారిన ఈ ద్వయాన్ని జార్జియా వరేహం విడదీసింది. 45 పరుగుల భాగస్వామ్యాన్ని విడదీసింది. రాజేశ్వరీ ఓవర్లో అమన్‌జోత్ కౌర్(13) స్టంపౌట్ కావడంతో గుజరాత్ ఊపిరిపీల్చుకుంది. క్రీజులో హర్మన్‌ప్రీత్ ఉండడతో ముంబై ధీమాతో ఉంది. 19వ ఓవర్లో రెండు ఫోర్లతో రన్స్ రాబట్టింది కౌర్. చివరి ఓవర్లో విజయానికి 26 పరుగులు అవసరంకాగా తొలి బంతిని స్టాండ్స్‌లోకి పంపింది. రెండో బంతికి పరుగు తీయలేదు. మూడో బంతిని ఆఫ్‌సైడ్‌లో సిక్సర్‌గా మలిచింది. నాలుగో బంతికి సింగిల్ రావడంతో ఖేమ్నర్ ఔటయ్యింది. 11 పరుగుల తేడాతో గెలు పొందిన గుజరాత్ ఎలి మినేటర్‌కు క్వాలిఫై అయింది. తొలుత బ్యా టింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ ప్రత్యర్థి ముం బై ఇండియన్స్‌కు భారీ లక్ష్యాన్ని నిర్దేశం చింది. పవర్ ప్లేలో ముంబై బౌలర్ల జోరుతో తడబడిన గుజరాత్‌ను కెప్టెన్ అష్లీ గార్డ్‌నర్(46), జార్జియా వరేహం(44 నాటౌట్)లు ఆదుకున్నారు. 71కే 3 వికెట్లు పడిన వేళ వీరిద్దరూ తమ విధ్వంసక ఆటతో చెలరేగారు. బౌండరీల మోతతో ముంబై బౌలర్లను బెంబేలెత్తించారు. దాంతో, గుజరాత్ నిర్ణీత ఓవర్లలో నాలుగు వికెట్లే కోల్పోయి 167 పరుగులు చేసింది. కాగా ప్లేయర్ ఆఫ్‌ది మ్యాచ్ గా జార్జియా వరేహం ఎంపికయింది.

# ఆర్థిక అసమానతలు తగ్గించేందుకే పి4



● సమాజానికి కొంత తిరిగి ఇచ్చినప్పుడే నిజమైన సంతృప్తి ● జన్మభూమికి ప్రవాసాంధ్రుల సేవలు స్ఫూర్తిదాయకం ● పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టు ● పదేళ్లలో గుంటూరు సహా అమరావతి రూపురేఖలు మారతాయి ● గుంటూరు జిజిహెచ్‌లో పూర్వ విద్యార్థుల సహకారంతో నిర్మించిన మాతాశిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభించిన సిఎం చంద్రబాబు ● రూ.100 కోట్ల విరాళం సమకూర్చిన గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులకు ముఖ్యమంత్రి అభినందన

గుంటూరు, జనవరి 30 ప్రభాతవార్తప్రతినిధి: ఎంత ఎదిగినా జన్మభూమిని మర్చిపోకుండా ప్రవాసాంధ్రులు చేస్తున్న సేవా కార్యక్రమాలు స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. సంపాదించిన దాంట్లో కొంత సమాజసేవకు వినియోగిస్తే వచ్చే తృప్తి మాటల్లో చెప్పలేనిదని సీఎం అన్నారు. గుంటూరు జీజీహెచ్ లో మాతా శిశు సంరక్షణ కేంద్రాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కాసూరిటింపనా మాతా శిశు సంరక్షణ కేంద్ర నిర్మాణం కోసం గుంటూరు మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులు రూ.100 కోట్ల విరాళాలను సమకూర్చారు... ఎక్విప్మెంట్, ఫర్నిచర్ కోసం రూ. 27 కోట్లు ప్రభుత్వం వెచ్చించింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ... భీమవరంలో ఇంకా మంచి మిగిలే ఉందని ప్రవాసాంధ్రులు నిరూపించారు. సాధారణంగా నలభై, యాభై ఏళ్ల క్రితం విదేశాలకు వెళ్లి స్థిరపడినవాళ్లు జన్మభూమిని మర్చిపోతారు. కానీ మీరంతా చదువుకున్న కాలేజీని గుర్తు పెట్టుకుని 1981లోనే జింఖానా సంస్థ ఏర్పాటు చేసి ఇంత పెద్ద ఎత్తున సాయం చేస్తున్నారు. అందుకు మీ అందర్నీ మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఆరోగ్య కేంద్రం నిర్మాణంతో పాటు భవిష్యత్ లో దాని నిర్వహణకు ఎటువంటి ఆటంకాలు రాకుండా బ్యాంకులో కొంత సొమ్ము డిపాజిట్ చేయడం గొప్ప విషయం. మనతో పాటు సమాజం కూడా బాగుండాలన్నదే మన సంస్కృతి. ఇప్పటి వరకు పాఠశాలలకు, ఆస్పత్రులకు, దేవాలయాలకు, ఆట స్థలాలకు ఎంతోమంది దాతలు పెద్ద ఎత్తున విరాళాలు ఇచ్చారు. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలు మరే దేశంలోనూ కనిపించవు. అమెరికాలోనైతే 18 ఏళ్లకే పిల్లలు బయటకు వెళ్లి స్వతంత్రంగా జీవిస్తారు. కానీ మనదేశంలో పిల్లలు ఎంత పెద్దవారైనా జీవితాంతం వారిని తల్లిదండ్రులు కనిపెట్టుకునే ఉంటారు. 1995లో నేను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మెడిసిన్ చేసిన ఎంతోమంది అమెరికా వెళ్లేవాళ్లు. ఇది చూసి చాలామంది నాతో బ్రెయిన్ డ్రెయిన్ అవుతోందన్నారు. రాబోయే రోజుల్లో బ్రెయిన్ గెయిన్ అవుతుందని వారికి చెప్పాను అని ముఖ్యమంత్రి అన్నారు.

### పేదల అభ్యున్నతి కోసం పి4

నేను జన్మభూమి కార్యక్రమానికి పిలుపునిచ్చినప్పుడు ఎంతోమంది ప్రవాసాంధ్రులు తాము పుట్టి పెరిగిన ఊరికి సాయం చేసేందుకు ముందు కొచ్చారు. మనందరం గ్రామీణ ప్రాంతాల్లో చిన్న కుటుంబాల్లో పుట్టిన వారమే. అవకాశాలు అందిపుచ్చుకుని అంచెలంచెలుగా ఎదిగాం. రహదారులు, ఎయిర్ పోర్టులు, విద్యుత్ రంగంలో వేగవంతమైన అభివృద్ధికి పీ4 మోడల్ సరైందని కేంద్రం భావిస్తోంది. అయితే ధనిక, పేద మధ్య వ్యత్యాసాలు పెరిగిపోతున్నాయి. నేను అందుకే పేదల అభ్యున్నతి కోసం పీ4 తీసుకొచ్చాను. పేదలు సంపాదించే స్థాయికి చేరితేనే సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గుతాయి. చదువు అనేది గేమ్ ఛేంజర్. అంబేద్కర్, అబ్దుల్ కలామ్ ఆర్థిక సాయంతోనే అత్యున్నత స్థాయికి ఎదిగారు. పీ4 కార్యక్రమం లక్ష్య సాధనలో 50 శాతం రీచ్ అయ్యాం. ప్రవాసాంధ్రులు కూడా పేదలకు ఆర్థిక చేయూత అందించేందుకు ముందుకు రావాలని సీఎం పిలుపునిచ్చారు.

### దాతృత్వం గొప్పది:

గుంటూరు మెడికల్ కాలేజీలో చదివిన వారిలో 8 మందికి పద్మశ్రీలు రావడం గొప్ప విషయం. మన రాష్ట్రంలో ఆంధ్రా మెడికల్ కాలేజీ తర్వాత ఏర్పాటైన రెండవది గుంటూరు మెడికల్ కాలేజీనే. జీజీహెచ్ లో మాతా, శిశు ఆరోగ్య కేంద్రాన్ని 2,69,245 చదరపు అడుగుల విస్తీర్ణంలో, 5 అంతస్తుల్లో ఏర్పాటు చేశారు. మొత్తంగా 600 బెడ్లు ఈ బ్లాకులో ఉన్నాయి. ప్రసూతి విభాగం 300 బెడ్లు, పిడీయాట్రిక్స్ విభాగంలో 200 బెడ్లు విభాగాల్లో మిగిలిన బెడ్లు ఉన్నాయి. నిర్మాణం కోసం డాక్టర్ గవిని ఉమాదేవి రూ.22 కోట్లు, నళినివెంకట్ తేళ్ల రూ.8 కోట్లు, వాసిరెడ్డి రమాదేవి కొండ్రగుంట వెంకట్రావు రూ. 4.32 కోట్లు, మొవ్వ వేదవతివెంకటేశ్వరరావు రూ. 4.04 కోట్లు, డాక్టర్ తేలికిచర్ల గుడిమెడ కుటుంబాలు రూ. 3.60 కోట్లు, డాక్టర్ లక్ష్మీచౌదరి గంగ రూ.3.40 కోట్లు, బీనా నూతక్కిగోపాలరావు రూ.3.20 కోట్లు ఇచ్చారు. పూర్వ విద్యార్థులు ఈ బ్లాక్ నిర్మాణంతో పాటు... గతంలో రూ.35 కోట్లను వెచ్చించి ఆడిటోరియం నిర్మించారు తులసీ సీడ్స్ సహా పలువురు దాతలు ముందుకొచ్చారు. గుంటూరు ఎంపీ, కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ రూ.80 కోట్ల వరకూ విరాళాలు సేకరించి పనులు పూర్తి చేస్తున్నారు. నాట్కో కూడా 201718లో రూ. 47 కోట్లు, ఈ ఏడాది రూ.18 కోట్లు, క్యాన్సర్ చికిత్సకు రూ. 18 కోట్లు, ఇతరత్రా అవసరాలకు రూ. 12 కోట్లు ఖర్చు చేశారు. అలాగే గుంటూరులో మిలీనియమ్ బ్లాక్ కోసం రూ. 16 కోట్లు, విశాఖ ఏయూ మెడికల్ కాలేజీ బ్లాక్ నిర్మాణం కోసం రూ. 60 కోట్లు, కాకినాడ ఆస్పత్రికి రూ. 40 కోట్లు, కర్నూలు మెడికల్ కాలేజీకి రూ, 20 కోట్లు ఖర్చు చేయడం అభినందనీయం అని సీఎం చంద్రబాబు అన్నారు.

### మేటి నగరంగా అమరావతి

నూతన గ్రీన్ ఫీల్డ్ నగరంగా అవతరిస్తోందని కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన 202526 ఆర్థిక సర్వేలో స్పష్టం చేసింది. ప్రధాని మోదీ నాయకత్వంలో 2038 నాటికి ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మన దేశం తయారవుతుంది. 2047 నాటికి స్వర్ణాంధ్ర లక్ష్య సాధనతో మనం ముందుకెళ్తున్నాం. రాజధానికి అంత భూమి ఎందుకు, 100 ఎకరాల్లో సచివాలయం కట్టేస్తే చాలని ఎంతోమంది అన్నారు. కానీ జాతికి గుర్తింపు లభించాలన్నా, అన్ని ప్రాంతాలతో సమానంగా మనం ఉండాలన్నా అభివృద్ధి చెందాలి. కర్ణాటక రాష్ట్రానికి బెంగుళూరు, తమిళనాడుకు చెన్నై, తెలంగాణకు హైదరాబాద్ నగరాలున్నాయి. మనం అమరావతిని చిన్న నగరంగా వదిలేస్తే ఆర్థిక వ్యవస్థలో వెనకబడతాం. అందుకే హైదరాబాద్ కంటే మెరుగైన నగరం కట్టాలని నిర్ణయించాం. ఈ 30 ఏళ్లలో ప్రపంచంలో ఎంతో అభివృద్ధి జరిగింది. టెక్నాలజీలో పెను మార్పులు వచ్చాయి. అమెరికాలో సిలికాన్ వ్యాలీ ఉంది... మరి ఇండియాలో ఏముందని అడిగే వారికి అమరావతిలో క్వాంటమ్ వ్యాలీ ఉందన్నదే మన సమాధానం. ఆనాడు సైబరాబాద్ నిర్మించాం. నేడు క్వాంటమ్ వ్యాలీకి శ్రీకారం చుట్టాం. ఒకప్పుడు ఇళ్లలో కరెంటే ఉండేది కాదు ఇప్పుడు ఇంటిపైనే కరెంటు తయారు చేసుకుంటున్నాం. 1999లో నాటి అసెంబ్లీలో కరెంటు గురించే గంటల కొద్దీ చర్చలు జరిగేవి. అప్పుడు విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చాం. విద్యుత్ రంగంలో మన దేశం నెంబర్ వన్ గా ఉండటం గర్వకారణం. అమెరికాలో కూడా నాలుగు గ్రిడ్ లు ఉండగా... ప్రపంచంలో సింగిల్ పవర్ గ్రిడ్ ఉండే ఏకైక దేశం మనదే. సోలార్ విండ్ పంపుడ్ స్టోరేజీకి శ్రీకారం చుడుతున్నాం. ఇంకో పదేళ్లలో గుంటూరు సహా అమరావతి ప్రాంత రూపురేఖలు ఎలా మారతాయో మీరే చూస్తారు. గుంటూరు, మంగళగిరి, విజయవాడ కార్పొరేషన్లు కలిసిపోతాయి. 182 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు వస్తుంది. రెన్యువబుల్ ఎనర్జీ ఉంటుంది. పొల్యూషన్ మాటే వినపడదు. 1995లో ఐటీని, 2000లో బయో టెక్నాలజీని ప్రమోట్ చేశాము. ఆనాడు జినోమ్ వ్యాలీకి భూములిచ్చి ప్రోత్సహించగా ఆ తర్వాత కాలంలో భారత్ బయోటెక్ కొవిడ్ వ్యాక్సిన్ అక్కడి నుంచే తయారు చేసిందని సీఎం అన్నారు.

### రాష్ట్రమంతటా సంజీవని

టెక్నాలజీని అందుబాటులోకి తీసుకొచ్చి నాణ్యమైన వైద్య సేవలను ప్రజలకు అందించే లక్ష్యంతో సంజీవని ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టాం. ప్రజల హెల్త్ రికార్డులను డిజిటలైజ్ చేసేలా ఈ ప్రాజెక్టును రూపొందిస్తున్నాం. కుప్పంలో పైలట్ ప్రాజెక్టు అయింది. త్వరలో రాష్ట్రమంతటా విస్తరించి రోల్ మోడల్ గా మారుస్తాం. నేడు కార్పొరేట్ ఆస్పత్రులు ఫైవ్ స్టార్ హోటళ్లను మించిపోతున్నాయి. రోగి చికిత్స ఖర్చు కంటే రూమ్ ఖర్చే ఎక్కువవుతోంది. త్వరలో ఎయిర్ అంబులెన్స్‌లు వస్తున్నాయి. 2026లో డ్రోన్ అంబులెన్స్ తీసుకురావాలని అనుకుంటున్నాం. ప్రవాసాంధ్రులు అమెరికా నుంచి వర్చువల్ గా లేక ఇక్కడికి వచ్చినప్పుడు కానీ పేషెంట్లకు ట్రీట్ మెంట్ చేసి, మెరుగైన వైద్య సేవలకు తగిన సూచనలు చేయాలని సీఎం సూచించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, మంత్రి సత్యకుమార్ సహా పలువురు ఎమ్మెల్యేలు, అధికారులు పాల్గొన్నారు.

## తిరుమల సమాచారం

### రేపు మాఘమాస పౌర్ణమి గరుడసేవ



తిరుమల, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: పవిత్రమైన మాఘమాసం పౌర్ణమి విశేషమైన రోజున ఆదివారం (రేపు) సాయంత్రం తిరుమలలో గరుడ సేవ జరగనుంది. విశేషాభరణాల అలంకృతుడై మలయప్పస్వామి గరుడ వాహనాన్ని అధిరోహించనున్నారు. ప్రతినెలా పౌర్ణమి రోజు తిరుమల ఆలయ మాఢ వీధుల్లో గరుడవాహనసేవ నిర్వహించడం పరిపాటి. ఆదివారం పౌర్ణమి వేళ గరుడ వాహనసేవ రాత్రి7గంటలకు జరగనుంది.

### భగవంతుని ఆశీస్సులందుకున్నాం




తిరుమల, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: కలియుగ ప్రత్యక్షదైవం శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులు పొందడంతో ఆనందంగా ఉందని పలువురు ప్రముఖులు తెలిపారు. దేవుని కరుణాకటాక్షాలు అందరిపై కలగాలని వేడుకున్నామన్నారు. శుక్రవారం వేకువజామున శ్రీవారి సుప్రభాతసేవ సమయంలో మాజీ క్రికెటర్ కృష్ణమాచారి శ్రీకాంత్, ఎంపి కేశినేని చిన్ని, మంత్రి టిజి భరత్ ఆలయంలోనికి చేరుకున్నారు. టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ లోకనాథం, ఆలయ అధికారులు స్వాగతం పలికి దర్శనం చేయించారు. వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. అనంతరం శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.

### తిరుచానూరు పద్మావతి అమ్మవారికి జత కర్ణపత్రాలు బహూకరణ



తిరుమల, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: సిరులతల్లి... తిరుచానూరు శ్రీపద్మావతి అమ్మవారికి దాత బంగారు,రాళ్ళతో పొదిగిన జత కర్ణపత్రము ఆభరణాలను బహుకరించారు.

తెలంగాణ హైదరాబాద్‌కు చెందిన కె.దీపక్ కుటుంబం 178 గ్రాముల బరువుతో రూ.23లక్షల విలువైన జత కర్ణపత్రములు బంగారు ఆభరణాలను టిటిడి అధికారులకు అందజేశారు. ఆలయ డిప్యూటీ ఇఒ పి.హరీంద్రనాథ్, ఆలయ సూపరింటెండెంట్ సురేశ్, ఏవిఎస్ఒ రాధాకృష్ణ, ఆలయ ఇన్‌స్పెక్టర్లు చలపతి, ప్రసాద్, ఆలయ అర్చకుడు బాబు స్వామి సమక్షంలో విరాళాలను అందజేశారు.



అమ్మ వారికి వీటిని అలంకరించనున్నారు. వేద పండితులు వేదాశీర్వచనం చేశారు.



మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఆయిల్ పామ్ ధరల నిర్ధారణ కమిటీ సమావేశం

## శ్రీవారి ఆలయం వెలుపల మరింత సాఫీగా కదిలేలా ఉక్కురాడ్ల లైను

తిరుమల, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఏడుకొండల వేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేస్తున్న భక్తుల రద్దీకి అనుగుణంగా ఆలయ అధికారులు భక్తులకు సాఫీగా, సౌకర్యవంతంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఇందులో భాగంగా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌ల నుండి ఆలయంలోనికి క్యూలైన్లమీదుగా చేరుకునే భక్తులు సంఖ్య పెరిగితే దక్షిణమాఢవీధిలో వెలుపల క్యూలైన్ తెరచి భక్తులను ఎలిపెంట్ గేట్ సమీపంలోనుండి ఆలయంలోనికి అనుమతినిస్తారు.

ఇక్కడ ఇదివరకు ఎలాంటి నియంత్రణ క్యూలైన్ లేకపోవడంతో భక్తులు గుంపులు గుంపులుగా వచ్చేవారు. అక్కడి భద్రత స్బింది నియంత్రించడం కష్టంగా మారింది.

ఇటీవల రథసప్తమికి ముందు ఈ ప్రాంతంలో భక్తుల క్యూలైన్ రద్దీని అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి గమనించారు. అక్కడ భక్తులకు ఇబ్బందులు, అసౌకర్యం లేకుండా అదనంగా ఉక్కురాడ్లతో క్యూలైన్‌ను ఆధునీకరించి ఏర్పాటుచేశారు. దీనివల్ల వైకుంఠమ్ క్యూలైన్ నుండి వచ్చే భక్తులు ఎలిఫెంట్ గేట్‌మీదుగా ఈ వెలుపల క్యూలైన్‌లో సాఫీగా చేరుకునే వీలుకలుగుతుంది.

## ఆయిల్ పామ్ రైతుల సంక్షేమమే లక్ష్యం

### ధరల నిర్ధారణ కమిటీ సమావేశంలో మంత్రి అచ్చెన్నాయుడు

విజయవాడ, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన 2025-26 నూనె సంవత్సరముకు గాను పామ్ ఆయిల్ గెలలు ధరను లెక్కించే సూత్రాన్ని నిర్ణయించేందుకు, ఆయిల్ పామ్ ధరల నిర్ధారణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ఆయిల్ పామ్ విస్తీర్ణం, ఉత్పత్తి, ఉత్పాదకతలో దేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 1.97 లక్షల మంది రైతులు 2.49 లక్షల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగు చేస్తుండగా, ఇది 24 జిల్లాలు, 371 మండలాలకు విస్తరించిందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జాతీయ నూనె గింజల మిషన్ ద్వారా ఉచిత మొక్కలు, సాగు ప్రోత్సాహకాలు, అంతర పంటలకు సహాయం, బిందు సేద్యం పరికరాలపై రాయితీలు అందిస్తున్నామని, కూటమి ప్రభుత్వ లక్ష్యసాధక నిర్ణయాలతో ఆయిల్ పామ్ రాష్ట్ర రైతులకు స్థిరమైన, లాభదాయక ఆదాయ పంటగా మారుతోందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్, ఉద్యానవన శాఖ సంచాలకులు శ్రీనివాసులు, ఉద్యాన అదనపు సంచాలకులు, ఆయిల్ పామ్, ఆయిల్ ఫెడ్, ఆయిల్ పామ్ రైతులు, ఆయిల్ పామ్ కంపెనీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఇంధన శాఖలో 27 మందికి కారుణ్య నియామకాలు

### ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్




విజయవాడ, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: విద్యుత్ శాఖలో చనిపోయిన ఉద్యోగుల కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాల కింద 27 మంది అర్హులైన అభ్యర్థులకు ఉద్యోగాలు మంజూరు చేశారు. ట్రాన్స్‌కో, జెన్‌కో సహా విద్యుత్ శాఖలోని పలు సంస్థల్లో పనిచేస్తూ మరణించిన ఉద్యోగుల కుటుంబాలకు ఈ నియామకాలు జరిగాయి. ఈ సందర్భంగా ఉద్యోగాలు పొందిన అభ్యర్థులకు విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ నియామక పత్రాలను అందజేశారు. మంత్రి మాట్లాడుతూ ట్రాన్స్‌కో, జెన్‌కోలో ఎప్పటికప్పుడు కారుణ్య నియామకాలు చేపడుతున్నామని తెలిపారు. గత ప్రభుత్వంలో అర్హత మేరకు ఇంజినీరింగ్ ఉద్యోగాలు ఒక్కరికీ ఇవ్వలేదని విమర్శించారు. ఉన్నత విద్యార్హత ఉన్నవారికి కూడా ఆఫీసు సబార్డినేట్, జూనియర్ అసిస్టెంట్ పోస్టులు మాత్రమే ఇచ్చారన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అభ్యర్థి అర్హతకు తగిన ఉద్యోగాలు ఇస్తున్నామని తెలిపారు. అర్హులైనవారికి జూనియర్ ఇంజినీర్ ఉద్యోగాలు కూడా కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు చనిపోయిన ఉద్యోగుల కుటుంబాల్లోని పిల్లలకు 600 మందికి పైగా ఉద్యోగాలు ఇచ్చామని.. కారుణ్య నియామకాల్లో జాప్యం లేకుండా ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేస్తున్నామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ వెల్లడించారు. సీఎం చంద్రబాబు నాయుడు అభ్యర్థుల ఏజ్ రిలాక్సేషన్ విషయంలోనూ సానుకూలంగా స్పందించి కారుణ్య నియామకాలకు పచ్చజెండా ఊపారని మంత్రి గొట్టిపాటి వెల్లడించారు. తద్వారా బాధిత కుటుంబాలకు చెందిన ఓవర్ ఏజ్, అండర్ ఏజ్ వారికి ప్రత్యేక అనుమతులతో ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. భవిష్యత్తులోనూ ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపట్టినట్లు వివరించారు. కూటమి ప్రభుత్వం బాధ్యత తీసుకుని, ప్రతి మూడు నెలలకు ఒకసారి కారుణ్య నియామకాలు చేపడుతుందని చెప్పారు. దీనితో బాధితుల కుటుంబాలకు త్వరితగతిన ఊరట లభిస్తుందని మంత్రి పేర్కొన్నారు. ప్రస్తుత విద్యుత్ శాఖ ఇన్ సర్వీస్ ఉద్యోగులతో పాటు, కొత్తగా విధుల్లో చేరిన వారికి అవసరమైన శిక్షణను విశాఖపట్నంలోని సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రంగా అందిస్తున్నట్లు చెప్పారు. ఉద్యోగులందరూ విధుల్లో రెట్టింపు ఉత్సాహంగా పని చేసి విద్యుత్ సంస్థలకు మంచి పేరు తీసుకు రావాలని మంత్రి సూచించారు. సీఎస్ కె. విజయానంద్ మాట్లాడుతూ.. విద్యుత్ సంస్థల్లో పనిచేస్తూ ఉద్యోగులు ఎవరైనా చనిపోతే కారుణ్య నియామకాలు చేపడుతున్నామని అన్నారు. ఏడాది లోపు దరఖాస్తు చేసుకోలేకపోయినవారికి కూడా సడలింపులు ఇచ్చి ఉద్యోగాలు కల్పించామని అన్నారు. ఉద్యోగుల భద్రత, యోగక్షేమాలు కల్పించడం తమ బాధ్యత అని స్పష్టం చేశారు. ప్రమాదాల బారిన పడిన ఉద్యోగుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. ఉద్యోగంలో చేరిన అభ్యర్థులంతా తమ స్కిల్ పెంచుకుంటూ వృత్తిపరమైన అభివృద్ధి సాధించాలని సీఎస్ విజయానంద్ ఆకాంక్షించారు.

## బాలల సంరక్షణ కేంద్రాల రిజిస్ట్రేషన్ దరఖాస్తులు స్వీకరణ

విజయవాడ (గన్నవరం), జనవరి 30 ప్రభాతవార్త: బాలల సంరక్షణ కేంద్రాలకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని జిల్లాఅదనపు పర్యవేక్షణాధికారి టి.జ్యోతి ఓప్రకటనలో తెలిపారు. సంరక్షణ కేంద్రాలకు ఏదైని చట్టం కింద లైసెన్స్ తీసుకున్నప్పటికీ జువనైల్ జస్టిస్ చట్టం 2015లోని సెక్షన్ 41 కింద రిజిస్ట్రేషన్ తప్పదన్నారు. రక్షణ సంరక్షణ అవసరమైన పిల్లల కోసం పూర్తిగా కాని పాక్షికంగా నడపబడుతున్న బాలసంరక్షణ కేంద్రాలకు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని వివరించారు. దరఖాస్తుతోపాటు అన్ని రకాల పత్రాలు జిరాక్స్ కాపీలతో 13తేదీ లోపు జిల్లా బాలల పరిరక్షణ విభాగం, ప్రభుత్వ అబ్జర్వేషన్ హోమ్ ఫర్ బాయ్స్ ప్రాంగణం, కబేళా సెంటర్, విద్యాధరపురం, విజయవాడ కార్యాలయంలో స్వయంగా సమర్పించాలని టి.జ్యోతి సూచించారు.

## మార్చి 3న శ్రీవారి ఆలయం మూత

### ఉ.9గంటల నుండి సా. 7.30గంటల వరకు దర్శనాలుండవు



తిరుమల, జనవరి 30 ప్రభాతవార్త ప్రతినిధి: సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా మార్చి 3వ తేదీ మంగళవారం 10.30గంటలు పాటు తిరుమలేశుని ఆలయాన్ని మూసివేస్తున్నారు. ఆరోజు సాయంత్రం 3.20గంటల గంటలకు గ్రహణం ప్రారంభమై సాయంత్రం 6.47గంటలకు పూర్తవుతుంది. సాధారణంగా గ్రహణసమయానికి ఆరుగంటలు ముందుగా ఆలయం తలుపులు మూసివేయడం ఆనవాయితీ. మార్చి 3వ తేదీ ఉదయం చంద్రగ్రహణం ప్రభావంతో ఉదయం 9గంటల నుండి సాయంత్రం 7.30గంటల వరకు శ్రీవారి ఆలయ తలుపులు మూసివేసి అన్ని దర్శనాలను రద్దుచేశారు. సాయంత్రం 7.30గంటలకు ఆలయం తలుపులు తెరచి శుద్ధి, పుణ్యాహవచనం నిర్వహిస్తారు. అనంతరం రాత్రి 8.30గంటలకు శ్రీవారి భక్తులకు స్వామివారి దర్శనం పునఃప్రారంభమవుతుంది. ఆరోజు ఆలయంలో జరగాల్సిన అష్టదళపాద పద్మారాధనసేవ, కల్యాణోత్సవం, ఊంజల్‌సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్రదీపాలంకార సేవలను టిటిడి రద్దుచేసింది. దేశవిదేశాల్లో ఉన్న శ్రీవారి భక్తులు ఈ విషయాన్ని గమనించి తిరుమల యాత్ర ప్రణాళికలు రూపొందించుకోవాలని టిటిడి కోరింది.

## త్వరలో తిరుమలకు ఆ వాహనాలు బ్యాన్!

### ఘాట్‌లో కాలుష్య నియంత్రణ దిశగా టిటిడి కార్యాచరణ



తిరుమల, జనవరి 30 ప్రభాతవార్తప్రతినిధి: ఆధ్యాత్మికనగరం... యాత్రాస్థలం తిరుపతిలో రోజురోజుకూ పెరిగిన కాలుష్య శాతాన్ని నియంత్రించడంలో భాగంగా పుణ్యక్షేత్రం తిరుమలకు పాత డీజిల్, పెట్రోల్‌తో నడిచే వాహనాలకు త్వరలోనే చరమగీతం పాడాలనే కార్యాచరణ టిటిడి రూపొందిస్తోంది. ఇందుకోసం యాత్రికులు కూడా వీలైనంత వరకు విద్యుత్ వాహనాలను వినియోగించుకునే దిశగా టిటిడి అవగాహన కల్పించనుంది. తిరుపతినుండి తిరుమలకు ఘాట్‌లో నడిచే వాహనాల వల్ల కాలుష్యం పెరిగిపోతోంది. పర్యావరణం కూడా కలుషితమవుతోందని పర్యావరణ శాస్త్రవేత్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తిరుమలకొండపై వాయు, వాతావరణ కాలుష్యాన్ని నియంత్రించేందుకు పర్యావరణ పరిరక్షణలో భాగంగా విద్యుత్ వాహనాల వినియోగంపై టిటిడి అధికారులు ఇప్పటికే దృష్టిపెట్టారు. దశాబ్ధకాలం క్రిందటి వాహనాలను, కాలంచెల్లిన వాహనాలను తిరుమలకు దాదాపు అనుమతించడం లేదు. అలిపిరి వద్ద రవాణాశాఖ, పోలీసులు తనిఖీ చేసి ఆ తరువాత అనుమతినిస్తున్నారు. ఘాట్‌లో సామర్థ్యం లేనివాహనాలను అలిపిరిలోనే నిలిపివేసి ఆర్టీసి బస్సుల్లో, ప్రత్యామ్నాయాలు చూపిస్తున్నారు. ఈ నేపథ్యంలో తిరుమలను పూర్తిస్థాయిలో కాలుష్య రహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలనే సిఎం చంద్రబాబునాయుడు సూచనలు టిటిడికి స్పష్టంగా తెలిపారు. ఈ నేపథ్యంలో టిటిడి అధికారులు కూడా తిరుమల ఘాట్‌లో విద్యుత్ వాహనాలు వినియోగం పై అవగాహన, చర్యలకు సిద్ధమవుతున్నారు. టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడు, ఇఒ అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి సిఎం సూచనలు అమలు చేసే దిశగా కార్యాచరణ సిద్ధం చేసుకుంటున్నారు. ఇప్పటికే తిరుమలకు 50వరకు విద్యుత్‌తో నడిచే ఆర్టీసి బస్సులు తిరుగుతున్నాయి. ఇవేగాక మరో వందవరకు టిటిడి అధికారుల కార్లు, రెండువందలపైగా ద్విచక్ర వాహనాలు కూడా విద్యుత్‌తో నడిచేవి వినియోగిస్తున్నారు. గతంలోనే తిరుమలకు విద్యుత్ వాహనాలు నడపాలని ప్రభుత్వం సంకల్పించింది. టిటిడి ఉద్యోగులకు గత బోర్డు సులభ విధానంలో విద్యుత్ వాహనాలు కొనుగోలుకు మార్గం సుగమం చేశారు. ఇప్పుడు తిరుమల పర్యావరణ పరిరక్షణ దృష్ట్యా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపింది. సంపూర్ణ ప్లాస్టిక్ నిషేధం అమలవుతోంది. ఇక పూర్తిగా పాత డీజెల్, పెట్రోల్‌తో నడిచే వాహనాలను కూడా మెల్లగా తిరుమలకు అనుమతించకూడదని నిర్ణయించారు. ప్రస్తుతం ఆరువేలవరకు రోజువారీగా యాత్రికుల వాహనాలు, ట్యాక్సీలు దేశంలోని అనేక రాష్ట్రాల నుండి పెట్రోల్, డీజెల్‌తో నడిచేవి తీసుకువస్తున్నారు. 450వరకు ఆర్టీసి బస్సులు డీజిల్‌తో నడిచేవి తిరుగుతున్నాయి. స్థానికంగా తిరుపతి- తిరుమల మధ్య నాలుగు వేల వరకు ట్యాక్సీలు, వాహనాలు డీజెల్, పెట్రోల్‌వి నడుపుతున్నారు. దీనివల్ల ఘాట్‌లో, తిరుమల కొండపై కాలుష్యం శాతం పెరిగిపోతోందనేది పర్యావరణ శాస్త్రవేత్తల అంచనా. దీన్ని తగ్గించేందుకు, పచ్చదనం పెంపొందించడంతోబాటు పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలను వినియోగంలోకి తీసుకురావాలని టిటిడి అధికారులు తీవ్రంగా ఆలోచన చేస్తున్నారు. 2026 జూన్‌నాటికి పాత డీజెల్, పెట్రోల్ వాహనాలను ఘాట్‌లో అనుమతించరాదనేది ఒక అంశంగా చర్చించారు. తిరుమలను కాలుష్యరహిత పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దాలనే ఆశయం దిశగా అడుగులు పడుతుండటం శుభపరిణామంగానే భావిస్తున్నారు.

## మల్లవరం- కనిగిరి కొత్త రైల్వే లైన్

### రైల్వే సేఫ్టీ కమీషనర్ తనిఖీ, స్పీడ్ ట్రయల్ పూర్తి



సచివాలయం, జనవరి 30 ప్రభాతవార్త: సికింద్రాబాద్ - నడికుడి - శ్రీకాళహస్తి కొత్త రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా మల్లవరం- కనిగిరి స్టేషన్ల మధ్య (కిమీ 118.310 నుంచి 154.239వరకు) నూతనంగా నిర్మించిన బ్రాడ్ గేజ్ లైన్‌ను దక్షిణ సర్కిల్ రైల్వే సేఫ్టీ కమీషనర్ తనిఖీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు మెరుగైన రవాణా సౌకర్యాలను కల్పించే ఈ ప్రాజెక్టులో ఇది ఒక కీలకమైన ఘట్టం. ఉదయం 9.30గంటలకు మల్లవరం స్టేషన్ నుండి ఈ తనిఖీ ప్రారంభమైంది. 35.929కిమీ మేర సాగిన ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ విభాగం, గుంటూరు డివిజన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కిమీ 142.075 వద్ద ఉన్న 2డిగ్రీల మలుపు లోతైన కట్టింగ్‌లు, ఎత్తైన గట్టుల వద్ద రైలు ప్రయాణ భద్రతను పరీక్షించారు.

**విజయవంతమైన స్పీడ్ ట్రయల్:** మధ్యాహ్నం మోటార్ ట్రాలీ తనిఖీ అనంతరం, కనిగిరి- మల్లవరం స్టేషన్ల మధ్య అత్యంత వేగంతో రైలును నడిపి స్పీడ్ ట్రయల్ నిర్వహించారు. ఈ పరీక్షలో ట్రాక్ స్థిరత్వం మరియు వేగ పరిమితుల వద్ద రైలు ప్రయాణం సాఫీగా సాగినట్లు అధికారులు ధ్రువీకరించారు. **ప్రాజెక్టు ప్రయోజనాలు:** 308కిమీ నడికుడి - శ్రీకాళహస్తి ప్రాజెక్టులో మల్లవరం - కనిగిరి విభాగం అత్యంత కీలకం. ఈ లైన్ అందుబాటులోనికి రావడం వల్ల రద్దీగా ఉండే చెన్నై -హౌరా తీరప్రాంత రైలు మార్గానికి ఇది ప్రత్యామ్నాయంగా మారుతుంది. ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లోని వెనుకబడిన ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి తోడ్పడుతుంది. ఈ ప్రాంతం నుండి వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తుల రవాణా మరింత సులభతరం అవుతుంది. సిఆర్ఎస్ తుది నివేదిక సమర్పించిన తర్వాత, ఈ మార్గంలో ప్రయాణీకుల, సరుకు రవాణా రైళ్ళ రాకపోకలకు అనుమతి లభిస్తుంది.

# శారీనే స్టయిల్‌గా..

ఫ్యాషన్ ఫ్యాషన్



ఇదీ శారీనే కొంచెం స్టయిల్ మారిందంతే . సౌకర్యంగా ఉండే ఫ్యాషనబుల్ డ్రెస్సుల కోసం నవతరం ఎప్పుడూ వెతుకుతుంటుంది. అలాగని సంప్రదాయాన్ని వదిలిపెట్టదు. ఈ విషయాలపై స్పష్టత ఉన్న డిజైనర్లు చీరను ఎన్ని హంగులుగా తీర్చిదిద్దుతున్నారో చూడాల్సిందే! డ్రెస్‌ను పోలి ఉండేలా.. శారీ అనిపించేలా ఇండోవెస్ట్రన్ లుక్‌తో ఆకట్టుకునేలా యంగ్‌స్టర్స్ ఆలోచనలకు తగినట్టుగా డిజైన్ చేస్తున్నారు. అన్ని రకాల ఫ్యాబ్రిక్.. కాటన్, సిల్క్, చందేరీ.. ఏ ఫ్యాషన్ శారీ అయినా ఈ డిజైన్‌కు వాడచ్చు. పల్లూను కుర్తా స్టైల్ ధరించి, నడుము భాగంలో బెల్ట్‌సెట్ చేస్తే మరో శారీ స్టైల్ మీ సొంతం అవుతుంది.

# ఆమె కళకి జాతీయ పురస్కారం..



ఒకప్పుడు ఆ ఊళ్లో మహిళల దిన చర్యంతా వ్యవసాయం చుట్టూనే సాగేది. కానీ విజయలక్ష్మి పరిస్థితిని మార్చారు. కలంకారీ కళను అక్కడివారికి పరిచయం చేశారు. రామాయణ ఘట్టాలను వస్త్రాలపై ఆవిష్కరిస్తూ తన ప్రత్యేకతను చాటుకున్నారు. ఆ చిత్రకళా ప్రయాణం ఆమెకు తాజాగా జాతీయ పురస్కారాన్నీ తెచ్చి పెట్టింది మాది శ్రీకాళహస్తి, కళాకారుల కుటుంబం. రంగుల పరిమళం, చేతిలో కలం... ఇవే మా లోకం. కలంకారీ కళను చూస్తూ... నాన్న దగ్గర ఓనమాలు నేర్చుకుంటూ పెరిగా. నా తొలి గురువు ఆయనే. పదో తరగతి పూర్తయ్యాక మా చిన్నాన్న ముని కృష్ణారెడ్డి నా కళకి మరిన్ని మెరుగులు దిద్దారు. అయితే నాకు స్ఫూర్తి మాత్రం అక్క మునిరత్నమ్మే. కలంకారీతో జాతీయ అవార్డు సాధించిన మహిళగా ఆమె పేరు మారుమోగుతోంటే... దేశంలోనే అడుగుజాడల్లో నడవాలని నిర్ణయించుకున్నా. పెళ్లయ్యాక వెంకటగిరి వ్యక్తి కుప్పంపల్లికి వచ్చా.. మారుమూల గ్రామం...



విజయలక్ష్మి

నా కళకు ఆదరణ ఉంటుందా? ఇంతటితో ప్రయాణం ఆగి పోతుందేమో అని నాలో ఎన్ని ప్రశ్నల్లో కానీ, నాన్న ఎప్పుడూ ఆడపిల్లలు తమ కాళ్ల మీద తాము నిలబడాలమ్మా. అంతేకాదు. నువ్వు నేర్చుకున్న కళ అంతరించిపోకుండా చూసుకోవాలి. దాంతో తోటివారికి ఉపాధి కల్పించగలగాలిఖి అనేవారు. ఆ మాటలే నన్ను ముందుకు నడిపాయి. మావారు, తమ్ముడు కూడా అండగా నిలవడంతో చిన్న కుటీర పరిశ్రమను మొదలు పెట్టాను. నాకంటూ ప్రత్యేకత చాటాలనుకుని వస్త్రంపై కలంకారీతో రామాయణ ఇతివృత్తాల్ని చిత్రించడం. పొట్టి సీతమ్మ అరణ్యవాస కష్టాలు, హనుమంతుని భక్తి, రామ పట్టాబిషేకం ఇలా ప్రధాన ఘట్టాలన్నీ ఆవిష్కరిస్తూ వచ్చా. కానీ.. ఇదంతా ఒకరోజులోనో, నెలలోనో సాధ్యమా? ప్రతి రేఖలో జీవం ఉండాలి. చూసేవారికి త్రేతాయుగం కళ్ల ముందు కదలాలి అనుకున్నా. రోజూ కొంత సమయం కేటాయిస్తూ చేశా ఒక ఘట్టం పూర్తయ్యాక దాన్ని సహజ రంగులతో ఉడకబెట్టడం, ఆపై ఆరబెట్టడం. వాతావరణం తేమగా ఉంటే రోజుల తరబడి ఎదురుచూడాల్సి వచ్చేది. కొన్నిసార్లు అనుకున్న రంగు రాకపోతే మళ్లీ మొదటి నుంచి మొదలు పెట్టాలి. ఒకవైపు అత్తారింట్లో బాధ్యతలు, తిరిగి కళ... రెండూ సమన్వయం చేసుకుంటూ వచ్చా. అలా పూర్తి చేయడానికి మూడేళ్లు ఓపికగా శ్రమించా. ఆ కష్టానికి ఫలితంగా రాష్ట్రపతి ప్రశంసలతోపాటు ఆమె చేతులమీదుగా ఇటీవల జాతీయ అవార్డు అందుకోవడం చాలా ఆనందంగా ఉంది. నిజం చెప్పాలంటే.. అవార్డుల కన్నా నా దగ్గర పనిచేసే మహిళల కళ్లలో కనిపించేమే నాకు ఎక్కువ సంతోషాన్నిస్తుంది. ఊళ్లో మహిళలు ఒకప్పుడు కలుపు తీయడానికి, ఇతర వ్యవసాయ పనులకు వెళ్లేవాళ్లు. పని ఉంటే సరే లేదా ఖాళీ. అది చూసి బాదేసింది. వాళ్లందరినీ పిలిచి కలంకారీ కళను నేర్పించా. 40 మందికి పైగా నేర్చుకున్నారు. □

## దయాస్వరూపిణి



కోల్‌కత్తా సమీపంలోని ఆ ఊరు కరవుకాటకాలతో విలవిల్లాడుతోంది. గ్రామస్థుల ఆకలి బాధలు చూసి పల్లెలోని రామచంద్రముఖర్జీ, శ్యామసుందరీదేవి దంపతులు చలించి పోయారు. రామభక్తులైన వాళ్లిద్దరూ తమకు పండిన ధాన్యంతో అన్నార్తులకు భోజన ఏర్పాట్లు చేశారు. వేడివేడిగా పులగం వండి కుటుంబసభ్యులతో కలిసి వడ్డించసాగారు. గ్రామస్థులు ఆవురావురుమంటూ విస్తళ్ల వద్దకు వచ్చారు. ఆకలితో నకనకలాడుతూ ఉండటంతో పులగం వడ్డించిన వెంటనే గబగబా తిన బోయారు. కానీ అది చాలా వేడిగా ఉండటంతో తినటం ఇబ్బందిగా ఉంది. వాళ్ల పరిస్థితిని రామచంద్ర పదేళ్ల కూతురు దూరం నుంచి గమనించింది. పరుగున లోనికెళ్లి విసనకర్ర తెచ్చి, పదార్థాలు చల్లబడేందుకు విసం సాగింది. అది చూసి అంతా ఉద్రిగ్నతకులోనయ్యారు. చిన్ననాటి నుంచే ఇలా తన మాతృ హృదయాన్ని, కరుణాంతరంగాన్ని ఆవిష్కరించిన ఆ దయామయి మరెవరో కాదు. రామకృష్ణపరమహంస ధర్మపత్ని, రామకృష్ణ సంఘజనని అయిన శారదాదేవి. పరుల కష్టాన్ని తన కష్టంగా భావించి పరితపించే సానుభూతి ఆధ్యాత్మిక జీవనానికి ప్రథమ అర్హత అని పసివయసులోనే నిరూపించారామె. తదనంతర కాలంలో ఆమె అన్నపూర్ణాదేవి అయ్యారు. పరమహంస శిష్యుల క్షుద్బాధనే కాదు. ఆధ్యాత్మిక పిపాసను కూడా తీర్చారు. స్థాయీ భేదం లేకుండా అందరూ శారదాదేవి మాతృప్రేమను ఆస్వాదించినవారే! ఎందరో విదేశీయులు కూడా ఆ ప్రేమమూర్తికి ప్రియశిష్యులయ్యారు. ఎవరు తనను ఆశ్రయించినా నీకొక అమ్మ ఉందని గుర్తుంచుకో! అమ్మను నేనుండగా.. ఇక భయమెందుకు? మంచివాళ్లే కాదు, తెలిసీ తెలియక చెడు నడత నడిచినవాళ్లు కూడా నా బిడ్డలే. పిల్లవాడు బట్టల్ని మురికి చేసుకుంటే. తల్లి దూరం పెడుతుందా? అంటూ అమిత ఆదరణతో అందరికీ సాంత్వననిచ్చేవారు. అందుకే రామకృష్ణ పరమహంస ప్రత్యక్ష శిష్యుడు స్వామి అభేదానంద శారదాదేవిని. శరణన్న ఆర్తుల దుఃఖాలను ఉపశమింపజేసే తల్లి, యోగీంద్రుడైన రామకృష్ణుల తో పూజలందుకున్న జగజ్జనని, యుగధర్మాన్ని ఆవిష్కరించిన తల్లి, భక్తి విజ్ఞానాలను ప్రసాదించే దయాస్వరూపిణి అయిన శారదాదేవికి నిత్యం నమస్కరిస్తున్నాను అంటూ కీర్తించారు. □

## బనానా బన్



**కావలసిన పదార్థాలు:** అరటిపండు: ఒకటి, చక్కెర: రెండు టేబుల్ స్పూన్లు, పెరుగు: పావు కప్పు, మైదా: ఒక కప్పు, నెయ్యి: ఒక టేబుల్ స్పూన్, జీలకర్ర: పావు టీస్పూన్, బేకింగ్ సోడా: పావు టీస్పూన్, ఉప్పు: చిటికెడు, నూనె: వేయించడానికి సరిపడా.

తయారీ విధానంఒక గిన్నెలో తొక్కతీసిన అరటిపండు, చక్కెర వేసి మెత్తగా మెదపాలి. పెరుగు, నెయ్యి, ఉప్పు, బేకింగ్ సోడా జోడించాలి. మైదాపిండి, జీలకర్ర కూడా వేసి నీళ్లు పోయకుండా ముద్దలా చేసి నాలుగు గంటలపాటు మూతపెట్టి పక్కన పెట్టాలి. స్టవ్‌మీద కడాయి పెట్టి వేయించడానికి సరిపడా నూనెపోసి వేడి చెయ్యాలి. పిండి మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుని కాస్త మందంగా చిన్నచిన్న పూరీల్లా ఒత్తుకోవాలి. వీటిని కాగిన నూనెలో వేసి రెండు వైపులా కాల్చుకుంటే బనానా బన్‌లు సిద్ధం.కారంకారంగా చట్నీతో, తీయతీయగా తేనెతో తినవచ్చు. □

## ఆరోగ్య భాగ్యం

## తీపి రుచి

నాలుక కొన భాగంలో తీపి రుచిని తెలిపే రుచి మొగ్గలుంటాయి. తీపి తిన్నప్పుడు నోరు తియ్యగా అవుతుంది. స్వీట్‌నెస్ అనేది కాంప్లెక్స్ ఫిజయోలాజికల్ ప్రాసెస్ అని చెప్పవచ్చు. ఇవి రెండు రకాలు అని చెప్పవచ్చు. **1. నేచురల్ షుగర్స్:** గ్లూకోజ్, సూక్రోజ్, ఫ్రక్టోజ్, మాల్టోజ్, లాక్టోజ్ అనే 5 ఎనర్జీని, విటమిన్స్‌ని కల్గి ఉంటాయి. ఉదా: ఆపిల్ అరటి, చెర్రీస్, కివి. మాంగో, తేనె, మెలన్స్ బొప్పాయి, పియర్, పీచెస్, ఆఫ్రికాట్ వంటి పండ్లు. చిలగడదుంపలు, బీట్‌రూట్, క్యారట్, దోస, ఆలివ్, పొటాటో వంటి కూరగాయలు. జీడి, కోకోనట్స్, పిస్తావంటి నట్స్

**2. అన్‌నేచురల్ షుగర్స్ :** వీటిలో కెమికల్ కాంపౌడ్స్ అయిన ఆల్డహైడ్ కీటోన్స్, షుగర్ ఆల్కహాల్ ముఖ్యమైనవి. ఆమినో ఆసిడ్స్ గల పదార్థాలు అల్‌నైట్, గ్లైసిన్, సెరీన్. ఉదా: కాండీ, ఫ్రూట్ జ్యూస్, కేక్, కుక్కీస్ ఆర్టిఫిషియల్ స్వీటెనర్స్ :దీన్నే షుగర్ సబ్‌స్టిట్యూట్స్ లేదా ఫుడ్ అడిటివ్స్ అంటారు. వీటినే కృత్రిమ చెక్కెర పదార్థాలు అంటారు. ఉదా: ఆస్పార్టమ్, ఎసిసల్ఫేమ్ శాక్రిన్, సూక్రలోస్, మిరాక్యులిన్‌చ స్టీవియమా. దీనిలో ఎటువంటి కెలరీలుండవు. పెగటివ్ ఎఫెక్ట్స్ కల్గి ఉంటాయి. మామూలు షుగర్ కన్నా 600 రెట్లు ఎక్కువ తీపిగా ఉండడం వల్ల ఆరోగ్యంపై విపరీతమైన ప్రభావాన్ని చూపుతుంది. దీనివల్ల కేన్సర్స్ ఎక్కువగా వచ్చే అవకాశముంది.

**కారణాలు :** చక్కెర శరీరానికి శీఘ్రశక్తిని అందించే ఒక సాధారణ కార్బోహైడ్రేట్. ఇది వాత పిత్తాన్ని తగ్గించి కఫాన్ని ఎక్కువ చేస్తుంది. కీటోజెనిక్ డైట్‌ని తీసుకున్న, శ్వాసనాళాల్ని ప్రభావితం చేసే అంటువ్యాధులు వచ్చిన తక్కువ కార్బోహైడ్రేట్‌నవస తీసుకోవడం వల్ల జలుబు, ఫ్లూ, సైనస్ ఇన్ఫెక్షన్స్, డయాబెటిస్. థైరాయిడిజమ్. వచ్చినపుడు లాలాజలంలో అధిక గ్లూకోజ్ ఉంటుంది, న్యూరాలాజికల్ కండీషన్స్, నర్వ్‌డామేజ్, మూర్చలు, స్ట్రోక్ ఆసిడ్ రిఫ్లెక్స్ ఉన్న గర్భధారణలో హార్మోనల్ ఇంబాలెన్స్, విటమిన్ల లోపం కల్గి కీమోథిరపీ వల్ల మందుల వాడకం వల్ల లంగ్, కోలన్ కేన్సర్, చెవి ఇన్ఫెఇక్షనర్, బి12 జింక్ లోపాలు, చిగుళ్ళ వాపు ఉన్న కొన్ని మందుల సైడ్ ఎఫెక్ట్స్ వల్ల, సెగార్స్, ముక్కు, గొంతు ఇన్ఫెక్షన్స్, దంత సమస్యలున్న, రసాయనాల వాడకం వల్ల సుడోమోనాస్ బాక్టీరియా ఇన్ఫెక్షన్ వల్ల నోటిలో తీపి రుచి వస్తుంది. స్ట్రెస్‌లో గ్లూకోకిర్టికాయిడ్స్ వల్ల డైరక్ట్‌గా టెస్ట్ రిసెప్టర్స్ పై పని చేయడం వల్ల, కిడ్నీ, లివర్ డిస్‌ఫంక్షన్స్ వల్ల, కీటో అసిడోసిస్ వల్ల రుచిలో తేడా వస్తుంది. కొన్ని రకాల పురుగుల మందులు స్మోకింగ్ చేయడం వల్ల 30% జెనిటిక్‌గా టిఎఎస్1ఆర్-టిఎఎస్1 ఆర్2, టిఎఎస్1 ఆర్3జీన్స్ వల్ల, ఎన్విరాన మెంటల్ ఫ్యాక్టర్స్ వల్ల తీపి రుచిలో తేడాలుంటాయి. రుచిని తెలిపే రుచి మొగ్గలు నోటిలోనే కాకుండా జీర్ణకోశం పొరల్లో, పాంక్రియాటిక్ కణాల్లో, ముక్కులోని నాసల్ ఎపిథిలియంలో, వృషణాల్లో,వీర్యకణాల్లో కూడా ఉంటాయి. ఇది ఆకలి, సంతృప్తి, రంగు, వాసనని బట్టి మారుతుంటుంది. తీపి లక్షణాలు: ఇది చల్లగా, ఆయిలీగా, మెత్తగా, బరువుగా ఉండి జీర్ణం కాదు ఇవి ఎక్కువ శక్తిని, సంతోషాన్ని శరీరానికి తేమని అందిస్తుంది. ప్రభావం : దీని ప్రభావం థైరాయిడ్, ఊపిరి తిత్తుల పైభాగం, నోరు, జీర్ణకోశం, యూరిన్, జననేంద్రియాలపై ప్రభావం చూపుతుంది. □



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

## 'సీతా పయనం' నుంచి 'పయనమే' సాంగ్



శ్రీ రామ్ ఫిలిమ్స్ ఇంటర్నేషనల్ బ్యానర్‌పై మల్టీ టాలెంటెడ్ నటుడు, దర్శకుడు యాక్షన్ కింగ్ అర్జున్ దర్శకత్వంలో రాబోతోన్న కొత్త చిత్రం 'సీతా పయనం'. ఈ మూవీలో యాక్షన్ కింగ్ అర్జున్ కుమార్తె ఐశ్వర్య అర్జున్ హీరోయిన్‌గా తెరకు పరిచయం కాబోతోన్నారు. ఈ సినిమాలో నిరంజన్, సత్యరాజ్, ప్రకాష్ రాజ్, కోవై సరళ ఇతర ముఖ్య పాత్రల్ని పోషించారు. యాక్షన్ కింగ్ అర్జున్ కూడా ఓ ప్రత్యేకమైన పాత్రలో నటించారు. అతని మేనల్లుడు యాక్షన్ ప్రిన్స్ ధ్రువ సర్జా మరో స్పెషల్ కామియో రోల్ పోషించారు. ఈ మూవీని ఫిబ్రవరి 14న రిలీజ్ చేయబోతో న్నారు. ఇక ప్రమోషన్స్‌లో భాగంగా ఇప్పటి వరకు వదిలిన కంటెంట్, పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఇక ఈ క్రమంలో "పయనమ్మే పాటను చిత్రయూనిట్ రిలీజ్ చేసింది. ఈ పాటను కాసర్ల శ్యాం రచించారు. అనూప్ రూబెన్స్ అందించిన బాణీ ఎంతో క్యాచీగా ఉంది. ఈ మెలోడియస్, రొమాంటిక్ పాటను అనూప్ రూబెన్స్, సత్య ప్రకాష్ కలిసి ఆలపించారు. ఇక ఈ పాటలో అర్జున్, అనూప్ రూబెన్స్ కనిపించి అందరినీ సర్ ప్రైజ్ చేశారు. హీరో, హీరోయిన్ల కెమిస్ట్రీని కూడా ఈ లిరికల్ వీడియోలో చక్కగా చూపించారు. ప్రస్తుతం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల్ని పూర్తి చేశారు

## 'అసురగణ రుద్ర' మెలోడీ సాంగ్

యంగ్ ట్యాలెంటెడ్ నరేష్ అగస్త్య హీరోగా నటిస్తున్న థ్రిల్లర్"అసురగణ రుద్ర. సంగీర్తన విపిన్, ఆర్యన్ రాజేష్ కీలక పాత్రలు పోషిస్తున్నారు. మురళీ కాట్రాగడ్డ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. కమ్ముల ప్రొడక్షన్స్ పతాకంపై మురళి కమ్ముల, వంశీ కాంజుల నిర్మిస్తున్నారు.తాజాగా మేకర్స్ "నీ మాయలో పడేట్టుగ్గా అనే సాంగ్‌ను రిలీజ్ చేశారు. శేఖర్ చంద్ర ఈ పాటను ఎంతో సున్నితంగా హృద యాన్ని తాకే బ్యుటీఫుల్ మెలోడీగా కంపోజ్ చేయగా, చైతు సత్సంగి అందించిన లిరిక్స్ పాటకు మరింత ప్రాణం పోశాయి. రమ్య బెహరా, సిద్ధార్థ్ మీనన్ వోకల్స్ మెలోడీని మరో స్థాయికి తీసు`కెళ్లాయి. కొత్తగా పెళ్లయిన జంట ప్రేమను సెలబ్రేట్ చేసే ఈ సాంగ్‌లో లీడ్ పెయిర్ మధ్య కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిల్తూోంది. మొత్తం మీద ఈ పాట మ్యూజిక్ లవర్స్ మనసుల్లో ప్రత్యేక స్థానం సంపా దించుకుంటోంది. ఈ చిత్రానికి అమర్‌నాథ్ బొమ్మిరెడ్డి డీవోపీ, శ్రీకాంత్ పట్నాయక్ ఆర్ ఎడిటర్, ప్రొడక్షన్ డిజైనర్ రఘు కులకర్ణి. నటీనటులు : నరేష్ అగస్త్య, సంగీర్తన విపిన్, మురళీ శర్మ, శత్రు, రవివర్మ, శుభలేఖ సుధాకర్, ప్రియాంక శర్మ, ఆర్యన్ రాజేష్, అమిత్ శర్మ, దేవి ప్రసాద్, ఆమని, నిఖిల్ దేవదూల, బేబీ శ్రీదేవి



## 'భగవంతుడు' మూవీ టీజర్ రిలీజ్



హీరోలు సందీప్ కిషన్, విశ్వక్ సేన్ చేతుల మీదుగా హీరో తిరువీర్ "భగవంతుడు" మూవీ టీజర్ రిలీజ్..ప్రొడ్యూసర్ సెవెన్ హిల్స్ సతీష్ మాట్లాడుతూ రవి పనస నాకు మంచి మిత్రుడు. ఒకప్పుడు నన్ను ప్రొడక్షన్ వద్దు అనేవాడు. ఇప్పుడు తనే సినిమా చేస్తున్నాడు. నటుడు క్రిష్ మాట్లాడుతూ 'భగవంతుడు' సినిమాలో నేనొక ఇంపార్టెంట్ రోల్ చేశాను. నటుడు జబర్దస్త్ అభి మాట్లాడుతూ 'భగవంతుడు' మూవీ టీజర్ చూస్తుంటే గూస్ బంప్స్ వచ్చాయి.నటుడు రవీందర్ విజయ్ మాట్లాడుతూ వేణు ఊడుగుల అన్న నన్ను ప్రోత్సహిస్తుంటారు. నటుడు మైమ్ మధు మాట్లాడుతూ 'భగవంతుడు' నా కెరీర్ లో గుర్తుండిపోయే సినిమా అవుతుంది.దర్శకనిర్మాత మధుర శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ రవి పనస నాకు 2005 నుంచి తెలుసు. మేమిద్దరం ఒకేసారి ఇండస్ట్రీలో జర్నీ స్టార్ట్ చేశాం. మాతో పాటు ఎన్నో మూవీస్ కు వర్క్ చేశారు రవి పనస. ఆయన సినిమాలు ప్రొడ్యూస్ చేస్తానంటే నేనే ప్రొడక్షన్ రిస్క్ వద్దు అని చెప్పేవాడిని. 20 ఏళ్ల తర్వాత ఆయన కల నెరవేరుతుండటం సంతోషంగా ఉంది."ల మాట్లాడుతూ డైరెక్టర్ గోపి నాకు మంచి మిత్రులు. ఆయన నా విరాటపర్వం మూవీకి రైటర్ గా వర్క్ చేశారు. మీడియాలో పనిచేస్తున్న గోపిని ధైర్యంగా ఇండస్ట్రీకి రమ్మని నేనే ప్రోత్సహించాను. డైరెక్టర్ జి.జి. విహారి మాట్లాడుతూ నేను సినిమా పాత్రికేయుడిగా కెరీర్ స్టార్ట్ చేశా. "భగవంతుడు" మూవీ టీజర్ మీ అందరికీ నచ్చిందని నమ్ముతున్నాను. నాతో ట్రావెల్ చేసిన నాకు సపోర్ట్ చేసిన మా టీమ్ అందరికీ థ్యాంక్స్. నటుడు రిషి మాట్లాడుతూ సైతాన్ వెబ్ సిరీస్ తర్వాతనేను తెలుగు చేస్తున్న చిత్రమిది.

# తెర

## కోమలి ప్రసాద్ 'మండవెట్టి'

కోమలి ప్రసాద్ ప్రధాన పాత్రలో శరణ్ రాజ్ సెంథిల్ కుమార్ దర్శకత్వంలో మండవెట్టి.. హీరోయిన్ కోమలి ప్రసాద్ తన 'మండవెట్టి' చిత్రంతో తమిళంలో ఎంట్రీ ఇస్తున్నట్లు ప్రకటించారు. ఇది పవర్‌ఫుల్ ఫిమేల్ ఓరియెంటెడ్ సూపర్ నేచురల్ క్రైమ్ థ్రిల్లర్‌గా రూపొందుతోంది. ఆమె సినీ కెరీర్‌లో ఇదొక ముఖ్యమైన, కొత్త చాప్టర్. ఈ సందర్భంగా తనకు ప్రేక్షకుల ప్రేమ, ఆశీస్సులు కావాలని కోరుతూ కోమలి మనస్ఫూర్తిగా కోరుకున్నారు. 'మండవెట్టి' సినిమాను ప్రారంభించటం తమకెంతో గర్వంగా ఉందని చెప్పిన చిత్ర యూనిట్ సినిమాకు సంబంధించిన విషయాలను బయటకు చెప్పలేదు.



## 'ఓం శాంతి శాంతి శాంతిః' ఆడియన్స్ సర్‌ప్రైజ్ అవుతారు: నిర్మాత సృజన్ యరబోలు



మల్టీ ట్యాలెంటెడ్ తరుణ్ భాస్కర్ లీడ్ రోల్ లో నటిస్తున్న హిలేరియస్ విలేజ్ కామెడీ ఎంటర్ టైనర్ 'ఓం శాంతి శాంతి శాంతిః.' ఈషా రెబ్బా హీరోయిన్‌గా నటిస్తున్నారు. సజీవ్ దర్శకుడిగా పరిచయం అవుతున్నారు.. ఇప్పటికే విడుదలై ప్రమోషనల్ కంటెంట్ కి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఓం శాంతి శాంతి శాంతిః జనవరి 30న వరల్డ్ వైడ్ గ్రాండ్ గా రిలీజ్ కానుంది. ఈ సందర్భంగా నిర్మాత సృజన్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**ఈ కథతో మీ జర్నీ ఎప్పుడు మొదలైంది?**

నాకు యూఎస్ లో ఫస్ట్ డే మార్నింగ్ షో సినిమా చూడటం అలవాటు. దాదాపు అన్ని భాషల సినిమాలు చూస్తుంటాను. ఈ సినిమా చూసిన మరుక్షణమే ఇది తెలుగులో బాగా వర్క్ అవుట్ అవుతుందని పించింది.

**మిమ్మల్ని అంతలా ఆకట్టుకున్న ఎలిమెంట్స్ ఏమిటి?**

చిన్నప్పుడు నుంచి ఊర్లో కనిపించిన పాత్రలు అనిపించాయి. అమ్మాయిలపై చేయి చేసుకోవడం చూస్తుంటాం. కానీ వాళ్లు రివర్స్ అయితే పరిస్థితి ఏమిటి అనే పాయింట్ నాకు చాలా నచ్చింది.

**ఈషా ఎంతవరకు తన పాత్రకు జస్టిఫికేషన్ చేశారు?**

దర్శనతో తనకి పోలికే ఉండదు. చాలా అద్భుతంగా పెర్ఫార్మ్ చేసింది. తనదైన నటన కనబరిచింది. తన కెరీర్‌లో గుర్తిండిపోతుంది.


**తరుణ్ భాస్కర్ గారిని కేవలం నటుడుగానే అడిగారా?**

నిజానికి తరుణ్‌ని డైరెక్షన్ కూడా అడిగాను. అయితే తను రీమేక్స్ చేయనని చెప్పారు. కేవలం నటుడుగానే కొనసాగు తానని మొదటి నుంచి చాలా క్లియర్‌గా చెప్పారు.

**షూటింగ్ ఎక్స్పీరియన్స్?**

షూటింగ్ అంతా గోదావరి ప్రాంతంలో చేశాం. దర్శకుడు కి పూర్తి స్వేచ్ఛ ఇచ్చాము. జై క్రిష్ మ్యూజిక్ గురించి చాలా ప్రత్యేకంగా మాట్లాడుకుంటారు.

## శ్రీరామ్ 'ది మేజ్' ఫస్ట్‌లుక్ అండ్ గ్లింప్స్



ఆడవారి మాటలకు అర్థాలే వేరులే, ఒకరికి ఒకరు వంటి సూపర్‌హిట్ చిత్రాలతో తెలుగులో అందరికి సుపరిచితుడైన కథానాయకుడు శ్రీరామ్. ఈయన తమిళంలో పలు విజయవంతమైన చిత్రాల్లో హీరోగా నటించిన సంగతి తెలిసిందే. తాజాగా శ్రీరామ్ హీరోగా తెలుగులో తెరకెక్కుతున్న చిత్రం 'ది మేజ్'. ప్రియాంక శర్మ , హృతిక శ్రీనివాసన్ నాయికగా నటిస్తున్న ఈ చిత్రానికి డాక్టర్ రవికిరణ్ గడలే దర్శకుడు. కేఎస్ఆర్ సమర్పణలో ఉదయ్ రెడ్డి క్రియేషన్స్ పతాకంపై ఉదయ్ కె. రెడ్డి పల్వాయి, కె. శ్రీధర్ రెడ్డి సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. గురువారం ఈ చిత్రం ఫస్ట్‌లుక్‌తో పాటు టైటిల్ గ్లింప్స్‌ను విడుదల చేశారు మేకర్స్. దర్శకుడు డాక్టర్ రవికిరణ్ గడలే చిత్ర విశేషాలను తెలియజేస్తూ ఈ సినిమా ఒక మానసిక వ్యాధితో బాధపడుతున్న వ్యక్తి జీవితాన్ని కేంద్రంగా తీసుకొని సాగుతుంది. అతని వాస్తవిక జీవితం మరియు మానసిక స్థితి అంతగా కలిసిపోయి ఉంటాయి కాబట్టి, అతను ఒక కలల ప్రపంచంలో జీవిస్తున్నట్టే అనిపిస్తుంది. ఈ సినిమా జ్ఞాపకాలు, గ్రహణశక్తి వంటి అంశాలను లోతుగా పరిశీలిస్తూ, "నిజం అంటే ఏమిటి?" అనే ప్రశ్నను ప్రేక్షకుల ముందుంచుతుంది. మర్మమైన ఆ వ్యక్తి ఉనికి చివరి వరకు ఒక ప్రశ్నగానే మిగులుతుంది. అతను కథానాయకుడి అవచేతన మనస్సుకు ప్రతీకనా? భయం, అపరాధభావం లేదా గతంలోని గాయాల రూపమా? లేక నిజంగానే అతని జీవితంతో ముడిపడి ఉన్న ఎవరైనా వ్యక్తినా? ఆ ప్రశ్నకు సమాధానం అతని మానసిక స్థితిని అర్థం చేసుకునేందుకు కీలకంగా మారుతుంది. మొత్తంగా, ఈ సినిమా వాస్తవం మరియు భ్రమల మధ్య సరిహద్దులను చెరిపేస్తూ, ప్రేక్షకులను చివరి వరకూ ఉత్కంఠలో ఉంచుతుంది.



## ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో గాడెక్కి, పీర్స్‌కు మిక్స్‌డ్ డబుల్స్ కిరీటం

### ఫైనల్స్‌కు అల్కరాజ్

**న్యూఢిల్లీ:** ఆస్ట్రేలియన్ ఓపెన్‌లో మిక్స్‌డ్ డబుల్స్ కిరీటాన్ని గాడెక్కి-పీర్స్ జోడీ దక్కించుకుంది. ఇదే సమయంలో స్పెయిన్ సంచలనం, వరల్డ్ నంబర్ 1 కార్లోస్ అల్కరాజ్ ఫైనల్లోకి అడుగుపెట్టాడు. శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఆస్ట్రేలియన్లు ఒలివియా గాడెక్కి-జాన్ పీర్స్ 4-6, 6-3, 10-8 తేడాతో ఫ్రెంచ్ జంట క్రిస్టినా మ్లాడెనోవిక్-మాన్యుయెల్ గినార్డ్‌ను ఓడించి, 37 సంవత్సరాల తర్వాత ఆస్ట్రేలియన్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను నిలబెట్టుకున్న తొలి జంటగా నిలిచారు. తొలి గేమ్‌లో మ్లాడెనోవిక్-గినార్డ్ పీర్స్‌ను బ్రేక్ చేసి ఆధిక్యాన్ని పదిలం చేసుకున్నారు. కానీ ఆస్ట్రేలియన్లు 2-2తో సమం చేయడానికి తీవ్ర ప్రయత్నంలో తిరిగి పోరాడారు. సెట్ కోసం సర్వ్ చేస్తున్నప్పుడు మ్లాడెనోవిక్ బ్రేక్ అయ్యాడు. కానీ ఫ్రెంచ్ జంట గినార్డ్ సర్వ్‌లో 6-4తో దాన్ని ముగించింది. ఈ ఆస్ట్రేలియన్ ద్వయం రెండవ సెట్‌లో స్థిరపడి, ప్రారంభంలోనే బ్రేక్ వేసి 3-1 ఆధిక్యంలోకి వెళ్ళి సర్వ్‌ని నిలబెట్టుకోగలిగింది. పీర్స్ రెండవ సెట్‌ను ఏస్‌తో 10 పాయింట్ల టైబ్రేక్‌కు బలవంతం చేశాడు. మ్లాడెనోవిక్ తొలి డబుల్ ఫాల్ట్ రెండవ సర్వ్‌లో ఫ్రెంచ్ ద్వయం 7-5తో ఆధిక్యంలోకి వెళ్లే ముందు, సర్వింగ్ జట్టు వరుసగా ఐదు పాయింట్లు కోల్పోవడంతో ముగింపుకు దారితీసింది. అలాగే సెమీఫైనల్‌లో అలెగ్జాండర్ జ్వెరెవ్‌ను ఓడించి ఫైనల్‌లోకి అల్కరాజ్ చేరుకున్నాడు. హోరాహోరీ సాగిన ఈ పోరులో 6-4, 7-6(5), 6-7 (3), 6-7 (4), 75 తేడాతో అల్కరాజ్ విజయం సాధించాడు.



# స్వదేశంలో టీమిండియాకు షాక్

## టీ20ల్లో 210 + లక్ష్య ఛేదన అంటేనే టెర్రర్

### అతిపెద్ద పరాజయాల లిస్ట్‌లో విశాఖ అగ్రస్థానం

**న్యూఢిల్లీ:** భారత క్రికెట్ జట్టు సాధారణంగా స్వదేశంలో అద్భుతమైన ప్రదర్శనలతో ప్రత్యర్థులను మట్టికరిపిస్తుంది. అయితే కొన్ని సందర్భాల్లో మాత్రం నిరాశపరిచే రీతిలో పరాజయాలు కూడా ఎదురయ్యాయి. ప్రధానంగా పొట్టి ఫార్మాట్‌లో టీమిండియా దూసుకుపోతున్నప్పటికీ, త్వరలో ప్రారంభం కాబోతోన్న టీ20 వరల్డ్ కప్ ముంగిట ఓ అంశం కలవరపెడుతోంది. టీ20ల్లో ఇప్పటికే భారత్ వరుసగా 11 సిరీస్‌ల్లో విజయం సాధించి జోష్‌లో ఉంది. అయితే 210+ పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో మాత్రం తడబాటుకు గురవుతోంది. జట్టులో స్టార్ ప్లేయర్లు ఉన్నప్పటికీ టీ20 చరిత్రలో టీమిండియా ఇప్పటిదాకా 210 పరుగులకు పైగా లక్ష్యాన్ని ఒక్కసారి కూడా ఛేదించలేదు. దీంతో ఇది వరల్డ్ కప్ ముంగిట భారత్‌కు పెద్ద బలహీనత అయినా ఈ సారి అటువంటి అవకాశం ఇవ్వకుండా దూకుడుగా ముందుకు వెళ్లాలనే పట్టుదలతో ఉంది. భారత్ టీ20ల్లో ఇప్పటిదాకా 118 సార్లు ఛేజ్ చేసింది. అందులో 80 మ్యాచ్‌ల్లో విజయం సాధించింది. ఇందులో ఒక్క మ్యాచ్‌లో కూడా 210+ టార్గెట్ లేకపోవడం గమనార్హం. మరో 34 టీ20ల్లో ఓటమి పాలైంది. మిగిలిన నాలుగు మ్యాచ్‌ల ఫలితాలు తేలలేదు. ముఖ్యంగా భారీ పరుగుల తేడాతో ఓడిన మ్యాచ్‌లు భారత క్రికెట్ చరిత్రలో ప్రత్యేకంగా నిలిచిపోయాయి. సొంతగడ్డపై భారీ పరాజయాల జాబితా ఓసారి చూస్తే 2025లో ముల్లాన్పూర్ వేదికగా దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత జట్టుకు స్వదేశంలో పరుగుల పరంగా ఎదురైన అతిపెద్ద పరాజయంగా నిలిచింది. ఈ మ్యాచ్‌లో భారత్ 51 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ ఫలితం భారత అభిమానులకు పెద్ద షాక్ అనే చెప్పాలి. ఇక టీమిండియా అతి పెద్ద ఓటముల్లో ఐదు టీ20 సిరీస్ భాగంగా ఈ నెల 28న




విశాఖలో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్ రెండో స్థానంలో ఉంది. ఈ మ్యాచ్‌లో భారత్ 50 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. ఈ ఓటమి టీమిండియా ప్రదర్శనపై ప్రశ్నలు లేవనెత్తింది. 2022లో ఇండోర్లో దక్షిణాఫ్రికాతో జరిగిన మ్యాచ్‌లో భారత్ 49 పరుగుల తేడాతో ఓడింది. అప్పట్లో బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ జట్టు విఫల మైంది. 2016లో నాగ్పూర్ వేదికగా న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో టీమిండియా 47 పరుగుల తేడాతో ఓటమి చవిచూసింది. న్యూజిలాండ్‌మంచి ప్రదర్శనతో భారత్‌పై ఆధిపత్యం చెలాయించింది. అలాగే 2017లో రాజ్‌కోట్‌లో న్యూజిలాండ్‌తో జరిగిన మ్యాచ్‌లో భారత్ 40 పరుగుల తేడాతో పరాజయం పాలైంది. స్వదేశంలో వరుసగా న్యూజిలాండ్ చేతిలో ఎదురైన ఈ ఓటములు అప్పట్లో పెద్ద చర్చకు దారి తీశాయి. మొత్తంగా చూస్తే భారత్ స్వదేశంలో బలమైన జట్టే అయినప్పటికీ కొన్ని మ్యాచ్‌లో మాత్రం చేతులెత్తేసింది.




## సెమీస్‌కు ఢిల్లీ వారియర్స్: పంజాబ్ రాయల్స్‌పై 5-4తో విక్టరీ

**న్యూఢిల్లీ:** ప్రో రెజ్లింగ్ లీగ్-2026 చివరి లీగ్ మ్యాచ్‌లో ఢిల్లీ దంగల్ వారియర్స్ పంజాబ్ రాయల్స్‌పై 5-4 తేడాతో అద్భుత విజయం సాధించి సెమీఫైనల్‌కు చేరుకుంది. ఢిల్లీ జట్టు నిర్ణయాత్మక క్షణం మ్యాచ్‌లోని ఎనిమిదో టైలో వచ్చింది. దీనిలో తురాన్ బేరామోవ్ అండర్23 ఆసియా ఛాంపియన్ చంద్రమోహన్‌ను ఆధిపత్య ప్రదర్శనతో ఓడించి టైను 4-4తో సమం చేశాడు. తద్వారా ఢిల్లీ చివరి నాలుగు స్థానాలను కైవసం చేసుకుంది. అంతకుముందు, మహిళల 62 కిలోల పోటీలో ఫైటర్ ఆఫ్ ది మ్యాచ్ అనా గొడినెజ్ విజయంతో పంజాబ్‌ను పోటీలో నిలిపింది. 6 పాయింట్లతో ఇప్పటికే సెమీఫైనల్ బెర్త్‌ను నిర్ధారించుకున్న పంజాబ్ రాయల్స్ (76 కిలోల) మహిళల విభాగంలో ప్రియా మాలిక్ వ్యూహాత్మక పోటీలో అనస్తాసియా అల్పీవాను 2-0 తేడాతో ఓడించి టైను బలంగా ప్రారంభించింది. పురుషుల విభాగంలో (86) ఢిల్లీ వాఫైపూర్ హది భక్తియార్ ధీటుగా స్పందించి నిరంతర దాడితో సందీప్ మాన్‌ను 20-7 తేడాతో ఓడించి టైను సమం చేశాడు. ఆ తర్వాతపురుషుల విభాగంలో (65) అనుజ్ కుమార్‌పై కెప్టెన్ సుజీత్ కల్కల్ 10-1 తేడాతో గెలుపొందగా, చిరాగ్ చికారాపై శుభమ్ కౌశిక్ 9-0 తేడాతో ఆధిక్యాన్ని 3-1కి పెంచడంతో ఢిల్లీ దూసుకెళ్లింది. మహిళల విభాగంలో (57) రజనితా జాంగ్రా పంజాబ్ ను వెనక్కి నెట్టి, కార్లా గొడినెజ్ గొంజాలెజ్ పై 5-1 తో విజయం సాధించింది. మహిళల బౌట్‌లో (62) మళ్లీ జోరు పెంచిన అనా గొడినెజ్ మొదటి పీరియడ్‌లో 5 పాయింట్ల భారీ త్రోతో ఆధిక్యాన్ని సాధించగా, రెండవ పీరియడ్‌లో అంజ్లీ ప్రతిఘటనను ఎదుర్కొన్నప్పటికీ, 11-7 విజయాన్ని సాధించింది.

## స్క్వాష్ ఆన్ ఫైర్ ఓపెన్‌లో చోత్రాణి, అనాహత్ విజయం

**న్యూఢిల్లీ:** స్క్వాష్ ఆన్ ఫైర్ ఓపెన్‌లో భారత్ షట్లర్లు వీర్ చోత్రాని, అనహాత్ సింగ్ ప్రత్యర్థులను మట్టికరింపించగా, వేలవన్ సింథిల్ కుమార్ ఓటమిపాలయ్యాడు. వాషింగ్టన్‌లో శుక్రవారం జరిగిన 16వ రౌండ్‌లో ఐదు గేమ్‌ల థ్రిల్లర్‌లో చోత్రాని ఫ్రెంచ్ ప్రపంచ 19వ నంబర్ బాప్టిస్ట్ మసోట్టిని ఓడించింది. ప్రపంచ 49వ ర్యాంకర్ చోత్రాని వరుసగా రెండోసారి పునరాగమనం చేసి 4వ ర్యాంకర్ మసోట్టిని 11-6, 7ı11, 8-11, 11-1, 11-9తో ఓడించాడు. మొదటి రౌండ్‌లో బాలాజ్ ఫర్కాస్‌ను చోత్రాని 2-1, 8-2 తేడాతో ఓడించాడు. తదుపరి 24 గంటల తర్వాత ఫ్రాన్స్‌కు చెందిన మసోట్టిని ఓడించడానికి మరోసారి ఐదు గేమ్‌లు అవసరమయ్యాయి, ఉత్కంఠత నిండిన ఐదవ గేమ్‌లో అతను ఐదు మ్యాచ్ బంతులతో 10-4,ఆపై 10-9 వద్ద స్మార్ట్ బ్యాక్ హ్యాండ్ డ్రాప్‌తో ఆరవదాన్ని తీసుకున్నాడు. ఐదు మ్యాచ్‌లలో ముహమ్మద్ అసిమ్ ఖాన్‌పై గెలవడానికి డెక్లాన్ జేమ్స్ 2-0 తేడాతో వెనుకబడి





ఉన్నప్పటికీ, చోత్రాని ఈ మ్యాచ్‌లో 72 నిమిషాల పాటు జరిగిన పోరును 11-7 తేడాతో ముగించాడు. అలాగే నంబర్ 2 సీడ్ కార్డెనాస్ సెంథిల్‌కుమార్‌పై మరో అద్భుత ప్రదర్శన చేసి గెలుపొందాడు. మహిళల విభాగంలో ఏడో సీడ్ అనహత్ సింగ్ రెండో రౌండ్‌లో హేలీవార్డ్ (రిపబ్లిక్ ఆఫ్ సౌతాఫ్రికా)ను 11-5, 11-8, 12-14, 11-5 తేడాతో ఓడిం చింది. ఆమె క్వార్టర్ ఫైనల్స్‌లో ఈజిప్టుకు చెందిన రెండో సీడ్ సనా ఇబ్రహీంతో తలపడనుంది.

**కిరణ్ జార్జ్ నిష్క్రమణ**



## థాయిలాండ్ మాస్టర్స్‌లో ఇషా చేతిలో రెండో సీడ్ ఓటమి

**న్యూఢిల్లీ:** థాయిలాండ్ మాస్టర్స్- 2026, సూపర్ 300 టోర్నమెంట్‌లో భారత్ షట్లర్ ఇషారాణి బారువా రెండవ సీడ్‌ను ఓడించగా, కిరణ్ జార్జ్ నిష్క్రమించాడు. చైనీస్ తైపీకి చెందిన రెండవ సీడ్ సంగ్ షో యున్‌పై విజయం సాధించి భారత్‌కు చెందిన ఇషారాణి బారువా క్వార్టర్ ఫైనల్‌కు చేరుకుంది. మహిళల సింగిల్స్‌లో ప్రపంచ 48వ ర్యాంక్‌లో ఉన్న ఇషా, 1 గంటా 2 నిమిషాల పాటు జరిగిన పోరులో 21-13, 14-21, 21-14 తేడాతో విజయం సాధించింది. 16వ రౌండ్‌లో మెరిసిన ఏకైక భారత మహిళల సింగిల్స్ షట్లర్ బారువాతో పాటు, దేవిక సిహాగ్ కూడా సీడెడ్ ప్రత్యర్థిని ఓడించింది. చైనీస్ తైపీకి చెందిన ఎనిమిదో సీడ్ తుంగ్ సియోటాంగ్‌పై జరిగిన మ్యాచ్‌లో సిహాగ్ కేవలం 32నిమిషాల్లోనే 21-14, 21-14 తేడాతో సునాయాసంగా విజయం సాధించాడు. అలాగే మన్నెపల్లి తరుణ్ కూడా పురుషుల సింగిల్స్‌లో చైనీస్ తైపీకి చెందిన టింగ్‌యెన్ చెన్‌పై 21-17, 14-21, 24-22 తేడాతో గట్టి పోరా టంతో గెలిచి క్వార్టర్ ఫైనల్‌కు దూసుకెళ్లాడు. గంటా 18 నిమిషాల తర్వాత విజయం సాధించాలని భారత ఆటగాడు తీవ్రంగా ప్రయత్నించడంతో ఇది ఉత్కంఠభరితంగా సాగింది. ఇక పురుషుల సింగిల్స్‌లో ఏడో సీడ్ కిరణ్ జార్జ్ ఇండోనేషియాకు చెందిన ప్రహ్దిస్కా బాగాస్ షుజివో చేతిలో కేవలం 36 నిమిషాల్లోనే 16-21, 11-21 తేడాతో ఓడిపోయాడు. వలిశెట్టి శ్రియాన్షి, అన్మోల్ ఖర్బ్ కూడా మూడు ఆటల నిర్ణయాత్మక మ్యాచ్‌లలో వారివార మహిళల సింగిల్స్ మ్యాచ్‌లలో ఓడిపోవడం ద్వారా థాయ్‌లాండ్ మాస్టర్స్‌లో వారి ప్రచారాలకు తెరపడింది.

## నెస్లే ఇండియా నికరలాభం రూ.1018 కోట్లు




**ముంబయి,జనవరి 30:** నెస్లే ఇండియా నికరలాభాల్లో 46శాతం వృద్ధిని నమోదుచేసింది. ప్యాకేజ్డ్ ఫుడ్ ఐటమ్స్‌లో భారీ వృద్ధి కనిపించింది. మ్యాగీ నూడిల్స్,కిట్‌క్యాట్ చాకొలేట్స్ వంటివాటిలో భారీ మార్కెట్ జరిగింది. పన్ను రాయితీలు కూడా కొంతమేర వ్యయాన్ని పెంచాయి. స్విస్ ఫుడ్ మేజర్ భారత యూనిట్ నికరలాభం మూడో త్రైమాసికంలో రూ.1018 కోట్లుగా వెల్లడించింది. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ.696 కోట్లు ఆర్జించింది. కంపెనీ షేర్లు నాలుగుశాతం పెరిగినట్లు కంపెనీ ప్రకటించింది. ద్రవ్యోల్బణం దిగిరావడం కూడా ప్రభుత్వ ఆదాయవనరులు, వినియోగరంగంలో పన్ను రాయితీలు అంటే జిఎస్టీ హేతుబద్ధీకరణ వంటివి కంపెనీ లాభాలకు కలిసొచ్చాయి. మూడోత్రైమాసికంలో నెస్లే రాబడులు 19శాతం పెరిగి 5667 కోట్లుగా ఉన్నాయి. కిట్‌క్యాట్, మంచ్ చాకొలేట్‌బ్రాండ్‌లు రెండంకెల వృద్ధిని నమోదుచేసాయి. గ్రామీణప్రాంతాల్లోకూడా డిమాండ్ పెరిగి ఆన్‌లైన్ డెలివరీ ప్లాట్‌ఫామ్‌ల్లో ఎక్కువ ఆర్డర్లు వచ్చాయి. సిఎండి మనీష్ తివారి మాట్లాడుతూ జిఎస్టీ హేతుబద్ధీకరణ, మా పెట్టుబడులు ఉత్పత్తిసామర్థ్యం పెంపు వంటివి కలిసొచ్చాయని చెప్పారు. తోటి సంస్థలయిన గోద్రెజ్ కన్స్యూమర్ ఉత్పత్తులు,ఐటిసిలు కూడా తక్కువ నికరలాభాలు ప్రకటించాయి. భారత్‌లోని కొత్త లేబర్‌కోడ్‌లు ఒకపర్యాయం అదనపు భారాన్ని వేసినట్లు కంపెనీలు చెప్పుకొచ్చాయి. అయితే నెస్లె ఇండియాకు కూడా లేబర్‌కోడ్‌లు భారం పడినా తక్కువస్థాయిలోనే ఉంది.

# వారాంతంలో సెన్సెక్స్, నిఫ్టీలు రివర్స్‌గేర్

**ముంబయి, జనవరి 30:** బెంచ్‌మార్క్ ఈక్విటీ సూచీలు వారాంతంలో స్వల్పంగా తగ్గాయి. మూడురోజుల ర్యాలీనుంచి తిరోగమించాయి. గ్లోబల్‌మార్కెట్ల ధోరణులు క్షీణించడం, కేంద్ర బడ్జెట్ రానుండటంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ట్రేడింగ్ చేసారు. విదేశీ నిధులు కూడా కొంతమేర విత్‌డ్రాలు పెరిగాయి. మూడోత్రైమాసిక ఫలి తాలు, భౌగోళిక ఉద్రిక్తతలు, కేంద్ర బడ్జెట్ అంశాలపైనే ట్రేడర్లు ఫోకస్ పెంచడంతో సూచీలు కొంతమేర క్షీణించాయి. బిఎస్‌ఇ సెన్సెక్స్ 296.59 పాయింట్లు క్షీణించి 82,269.78 పాయింట్లవద్ద ట్రేడింగ్‌ముగిస్తే నిఫ్టీ 50 సూచీ కూడా 98.25 పాయింట్లు క్షీణించి 25,320.65 పాయింట్లు వద్ద ట్రేడింగ్ నిలిపి వేసింది. గడచిన మూడు సెషన్లలో సెన్సెక్స్ 1.26శాతం, నిఫ్టీ 1.48 శాతం క్షీణించాయి. హిందాల్కో 5.98శాతం, టాటాస్టీల్ 4.81 శాతం, ఐసిఐసిఐబ్యాంకు 1.92శాతం క్షీణించాయి. బిఎస్‌ఇలో మిడ్‌క్యాప్ సూచీ 0.09శాతం తగ్గితే స్మాల్‌క్యాప్ సూచీ 1.25శాతంపెరిగింది. డాలరుతో రూపాయి మారకం విలువలు 91.97గా చెలామణి అయితే ఎంసిఎక్స్‌లో పసిడి ఫిబ్రవరిఫ్యూచర్స్ 4.29శాతం క్షీణించి రూ.1,62,352గా కొనసాగాయి. కమోడిటీ మార్కెట్‌లో బ్రెంట్‌ముడిచమురు 63 సెంట్లు పెరిగి బ్యారెల్‌కు 70.08 డాలర్లుగా కొనసాగాయి. నిఫ్టీలోమెటల్‌సూచీ 5.21శాతం పెరిగింది. హిందూస్థాన్‌జింక్ 12.4 శాతం వేదాంత 11.27శాతం, హిందూస్థాన కాపర్‌లు 11.07శాతం క్షీణించాయి. ఇక ఎన్ఎంసి 10.69 శాతం, హిందాల్కో 5.98శాతం, టాటాస్టీల్ 4.81శాతం, ఎన్ఎండిసి 4.26 శాతం, సెయిల్ 3.94శాతం, జిందాల్ స్టీల్ 2.97శాతం, ల్లాయిడ్స్ మెటల్స్ 2.77శాతం చొప్పున క్షీణించాయి. ఇక ఆటోమొబైల్ పరంగా టాటా మోటార్స్ 2.54శాతం క్షీణించింది. డాబర్ ఇం డియా 0.57శాతం పడిపోయింది. ఐటిసి మాత్రం 1.11శాతం, కాల్గేట్ పామోలివ్ 0.39శాతం, ఎంటార్ టెక్నాలజీస్ 7శాతం, అల్లీడ్ బ్లెండర్స్ డిస్టిలరీస్ 6.58శాతం, నిప్పన్‌లైఫ్ ఇండియా అసెట్‌మేనేజ్‌మెంట్ 1.30 శాతం చొప్పున పెరిగాయి. వన్97 కమ్యూనికేషన్స్ 2.71శాతం క్షీణించింది. స్విగ్గీ కూడా




4.98శాతం షేర్లుపతనం అయ్యాయి. జిల్లెట్ ఇండియా 5.83శాతంపెరిగింది .కంపెనీ నికర లాభాలు పెరగడమే ఈ షేర్లు పెరగడానికి కారణం.

అలాగే ప్రభుత్వరంగంలోని హిందూస్తాన్ ఏరోనాటిక్స్ కూడా 0.34శాతం పెరిగింది. పవన్ హ్యాన్స్‌నుంచి 10 ధృవ్ ఎన్‌జి హెలికాప్టర్ల తయారీకి ఆర్డరును సాధించడంతో షేర్లుపెరిగాయి. పదేళ్ల బెంచ్‌మార్క్ యుఎస్ బాండ్లు కూడా 0.13శాతం క్షీణించి 6.690శాతంగా కొనసాగాయి. విదేశీ కరెన్సీ మార్కెట్‌లో రూపాయి డాలరుకు చెలామణి కొంత క్షీణించడం కూడా ఇందుకు దోహదంచేసింది. అయితే ముందురోజు 91.99కంటే కొంతమెరుగుపడింది.


## బజాజ్ ఆటో నికరలాభం రూ.2759 కోట్లు




**ముంబయి,జనవరి 30:** ఆటోమొబైల్ మేజర్ బజాజ్ ఆటో శుక్రవారం ప్రకటించిన త్రైమాసిక ఫలితాల్లో 25శాతం నికరలాభాల్లో వృద్ధిని నమోదుచేసింది. డిసెంబరుతో ముగిసిన త్రైమాసికంలో నికరలాభం రూ.2759 కోట్లుగా ఉందని ప్రకటించింది. గత ఏడాది ఇదే కాలంలో లాభాలు రూ.2195.65 కోట్లుగా ఉన్నాయి. కంపెనీ రాబడులు త్రైమాసికంలో 21.2 శాత ం పెరిగి రూ.15,378.24 కోట్లకు చేరాయి. అంతకుముందు ఏడాది ఇదే కాలంలో రూ. 12,688.96 కోట్లు మాత్రమే ఉండగా ఈసారి భారీ వృద్ధిని నమోదుచేసింది. ఎగుమతులు రెండంకెల వృద్ధిని సాధించడమే ఇందుకు మూలకారణం టూవీలర్లు, వాణిజ్యవాహనాల సెగ్మెంట్‌లోనే ఎక్కువ అమ్మకాలుజరిగాయి. మొత్తంగా బజాజ్ ఆటో అమ్మకాలు ఈత్రైమాసికంలో ఏడు శాతం పెరిగి 1.13 మిలియన్‌యూనిట్లుగా ఉన్నట్లు కంపెనీ వెల్లడించింది. వాణిజ్య వాహనాలు తొమ్మిది శాతంపెరిగి 1,29,829గా ఉంటే ఎగుమతులు టూవీలర్లు 5,31,175 వరకూ ఉన్నాయి. 14శాంపెరిగినట్లుకంపెనీ వెల్లడించింది. అలాగే వాణిజ్య వాహనాలు కూడా 56శాతం వృద్ధిని నమోదుచేసి 1,29,829 యూనిట్లుగా ఉన్నాయి.

## ఆర్థికలోటు తొమ్మిదినెలలకు రూ.8.56 లక్షలకోట్లు: వార్షిక లక్ష్యంలో 54.5% చేరిక


**న్యూఢిల్లీ,జనవరి 30:**భారత్ ఆర్థికవ్యవస్థలో లోటు అనేది కీలకంగా పరిగణిస్తారు. భారత్ ఆర్థికలోటు ఏప్రిల్‌డిసెంబరునెలలమధ్యకాలంలో మరింతగాపెరిగి రూ.8.56 లక్షలకోట్లుగా ఉంది. వార్షికటార్గెట్‌లో 54.5శాతం వరకూ ఉన్నట్లు కాగ్ శుక్రవారం ప్రకటించింది. తొలి తొమ్మిది నెలల్లో గత ఏడాది లోటు రూ.9.1 లక్షలకోట్లుగా ఉంది. అంటే వార్షిక టార్గెట్‌లో 56.7శాంగా ఉంది. పన్ను వసూళ్లు గణనీయంగా పెరగడం, రూ.19.39 లక్షలకోట్లు పన్నువసూళ్లు జరగడం ఇందుకు కీలంగా భావిస్తున్నారు. వార్షిక టార్గెట్‌లో వసూళ్లు 19.39 లక్షలుగా ఉన్నాయి.



మూలధన వ్యయం కూడా పెరిగింది. 2026 ఆర్థికసంవత్సర టార్గెట్‌లో 70.3వాతం చేరుకుని రూ.7.87 లక్షలకు చేరింది. అంతకుముందునెలలోనే మూలధనవ్యయం రూ.6.58 లక్షలకు చేరింది. 58.7శాతంగా ఉందని కాగ్ ప్రక టించింది. అంతకుముందు ఏడాది అధిక పన్నుల వసూళ్లు అధిక ఆదాయపు పన్నురేట్లు పరోక్షపనుల రేట్లు కూడా కొంతమేర పెరగడంతో జిఎస్టీ శ్లాబ్‌లు కొంతమేర రాబడికి గండికొట్టాయి. కేంద్రం రెవెన్యూ లోటు ఏప్రిల్ డిసెంబరు మధ్యకాలంలో రూ.1.13 లక్షలకోట్లుగా ఉంది. వార్షిక టార్గెట్ 21.8శాతం సాధిస్తుందన్న అంచనా ఉంది. ఏడాదిక్రితం ఈ లోటు 44.1 శాతంగా ఉంది. తొలితొమినమదినెలల్లో మొత్తం వ్యయం రూ.33.8 లక్షలకోట్లుగా ఉంది. అఈంచనా బడ్జెట్‌లో 66.7శాతంగా ఉంది. మొత్తం రాబడులు తొమ్మిదినెలల కాలానికిగాను రూ.25.25 లక్షలకోట్లుగా ఉన్నాయి. వార్షిక లక్ష్యంతో 72.2శాతంగా ఉంది. పన్నువసూళ్లే 72.5శాతంగా ఉన్నాయి. తొమ్మిది నెలల్లో రూ.24.8 లక్షలకోట్లు రాబట్టింది. పన్నేతర ఆదాయం విభాగంలో ప్రభుత్వం వార్షిక టార్గెట్‌లో 92.6శాతం సాధించింది. డివిడెండ్లు, లాభాలు డిసెంబరు చివరినాటికి రూ.3.5 లక్షల కోట్లుగా ఉన్నాయి. వసూళ్లు వార్షిక లక్ష్యంలో 98శాతానికి చేరుకున్నట్లు కాగ్ అంచనావేసింది.

## సౌత్‌ఇండియన్ బ్యాంకు ఎండిసిఇఒగా వైదొలగుతున్న పిఆర్ శేషాద్రి

**త్రిచూర్, జనవరి 30:** ప్రైవేటురంగంలోని సౌత్ ఇండియన్ బ్యాంకు ఎండి సిఇఒ పిఆర్ శేషాద్రి తన పదవినుంచి వైదొలుగాలని నిర్ణయించుకున్నారు. మరోసారి ఆ పదవిలో కొనసాగేందుకు ఆయన సుముఖంగా లేరు. దీన్నిబట్టి ఇకపై ఆయన బ్యాంకులో తన పదవీకాలం 2026 సెప్టెంబరువరకూమాత్రమే కొనసాగాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. తన వ్యక్తిగత కారణాలపైపైనే శేషాద్రి రాజీనామాచేయాలని నిర్ణయించుకున్నారు. ఎస్‌ఐబి శేషాద్రి స్థానం భర్తీకోసం ఇప్పటినుంచే అన్వేషణ ప్రారంభించింది. అయితే కొత్త అపాయింట్‌మెంట్ రిజర్వుబ్యాంకు ఆమోదం పొందాల్సి ఉంటుంది.




శేషాద్రి నిర్ణయం ప్రకటించినవెంటనే బ్యాంకు షేర్లు 18శాతం పడిపోయాయి. ఇంట్రాడేలో రూ.36.05 రూపాయలకు చేరాయి. మూడు నెలల కనిష్టంగా చెపుతున్నారు ఐఐఎం బెంగళూరు పూర్వ విద్యార్థి అయిన శేషాద్రి ఎండ సిఇఒగా 2023 అక్టోబరులో బాధ్యతలు స్వీకరించారు. అంతకుముందు కరూర్ వైశ్య బ్యాంకులో ఎండి సిఇఒగా పనిచేసారు. బిఎఫ్‌సి బ్యాంకు సిఇఒగాను ఎండిగాను పనిచేసిన ఆయన సిటీబ్యాంకు ఆసియా పసిఫిక్ విభాగం ఎండిగా కూడా పనిచేసారు. బ్యాంకు తన మూడోత్రైమాసికంలో నికరలాభాలు రూ.374 కోట్లు ఆర్జించింది. అంతకుముందు ఏడాది 442కోట్లతో పోలిస్తే 9శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇపుడు శేషాద్రి వైదొలుగుతుండటంతో బ్యాంకు ఆర్థికపరిపుష్టివైపుయాజమాన్యం మళ్లీ ఫోకస్ పెంచింది.

## గిఫ్ట్‌సిటీ వైపు గ్లోబల్ రీఇన్సూరెన్స్ కంపెనీలు



**అమ్మదాబాద్,జనవరి 30:** ప్రపంచంలోని అతిపెద్ద రీఇన్సూరెన్స్ కంపెనీలన్నీ ఇపుడు గుజరాత్‌లోని గిఫ్ట్‌సిటీవైపు చూస్తున్నాయి. ఇతర అంతర్జాతీయ ఆర్థిక హబ్‌లకంటే భారత్‌లోని గిఫ్ట్‌సిటీ పై వీరి దృష్టిపడింది. ఇందుకోసం అనుమతుల సాధించేందుకు ఇప్పటికే దరఖాస్తులుచేసుకున్నారు. వీటిలో లండన్‌కు చెందిన ల్లాయిడ్‌సంస్థ కూడా ఉంది. గ్లోబల్‌కంపెనీల్లో దక్షిణ కొరియా శాంసగ్‌రే, కన్యారే, స్పెయిన్ మాప్‌ఫ్రీరే వంటి కంపెనీలతోపాటు సుమారు డజనుకు పైగా గ్లోబల్ రీఇన్సూరర్లు యూరోప్; మధ్యప్రాచ్యం, ఆసియా దేశాలనునంచి కొత్త గిఫ్ట్‌సిటీవైపు దృష్టిసారించారు. భారత్‌లోని రూ.129.78 బిలియన్ డాలర్ల బీమా మార్కెట్‌పై వీరి కన్ను పడింది. భారత్ బీమా రంగం ప్రపంచంలోనే పదో అతిపెద్ద రంగంగా ఈ సంస్థలు పేర్కొంటున్నాయి. ఈ ఏడాదిలోనే ఈకంపెనీలకు ఆమోదం లభిస్తుందని అంచనా వేస్తున్నారు. గిఫ్ట్‌సిటీలో శాఖలుప్రారంభిస్తే సానుకూల పన్నుల వ్యవస్థ ఇబ్బందికరంగా లేని వాతావరణం ఉంటుందని, పదేళ్లపాటు ట్యాక్స్ హాలిటీ కూడా ఉంటుందని, మూలధన లబ్దిపై పన్నుకు కూడా మినహాయింపులు ఉంటాయని తెలుస్తోంది. అయితే భారత్‌తోపాటు సింగపూర్, దుబాయిల్లో కూడా అం తర్జాతీయ ఆర్థికకేంద్రాలున్నాయి. ప్రస్తుతం రీఇన్సూరెన్స్ మార్కెట్ స్విస్‌రే, మ్యునిచ్‌రేలు ఆధిపత్యంతో ఉన్నాయి. ప్రభుత్వపరిధిలోని జ ఇఐసిరే కూడా ఇపుడిపుడే వృద్ధిలోకి వస్తుంది. ఇప్పటికే గిఫ్ట్‌సిటీలో సౌదీరే, కొరియన్‌రే, పీక్‌రే, కువైట్‌రే, అబూదాబి నేషనల్ ఇన్సూరెన్స్, కజక్‌కేంద్రంగా ఉన్న యూరేసియా బీమా కంపెనీ, జెఎస్‌సి సంస్థలు కూడా అనుమతులు పొందినట్లు తెలుస్తోంది. గ్లోబల్ రీఇన్సూరెన్స్‌కంపెనీలు 14 వరకూ గిఫ్ట్‌సిటీలో పనిచేస్తున్నాయి. సాలీనా 700 నుంచి 800 మిలియన్ డాలర్లు ప్రీమియంల రూపంలో వస్తున్నట్లు సమాచారం.మార్చినాటికి 20 సంస్థలకు పెరిగే అవకాశాలు న్నాయి. డాలరుకు రూపాయి విలువలు కూడా 91.90గా కొనసాగుతుం డటంతో డాలర్ల పరిధిలోనే ఇక్కడి టర్నోవర్‌ను కూడా లెక్కిస్తున్నారు. అందుకే గ్లోబల్ సం స్థలన్నీ ఇపుడు గుజరాత్ గిఫ్ట్‌సిటీవైపు చూస్తున్నాయి.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps. Reproduction in whole or in part without written permission of the publisher is prohibited.